ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 87 పేజీలు : 10+4 వెల : 6.50

నిజామాబాద్‌లో రోడ్డు ప్రమాదం నలుగురు దుర్మరణం 3లో
అమెరికాలో ప్రమాదం: ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి 5లో

# తోకలు కత్తిరిస్తా



## అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలకు సిఎం కెసిఆర్ తీవ్ర హెచ్చరిక

### 'దళిత బంధు'ను మేసేవారిని సహించను.. ఆ ఎమ్మెల్యేల లిస్ట్ ఉంది జాగ్రత్త..

### వచ్చే ఎన్నికల్లో 100పైగా సీట్లు గెలుస్తాం.. అక్టోబర్‌లోనే ఎన్నికలు జరగొచ్చు

### బిఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్27:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో 63, రెండో అసెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లు గెలిచామని... వచ్చే ఎన్నికల్లో 100కు పైగా సీట్లు గెలుస్తామని బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రావడమనేది పెద్ద టాస్క్ కాదని.. మునుపటి కన్నా ఎక్కువ సీట్లు రావాలనేది ప్రాధాన్యతాంశమని కెసిఆర్ పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చుకున్న తర్వాత బిఆర్‌ఎస్ తొలిసారిగా పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని గురువారం తెలంగాణ భవన్‌లో జరుపుకుంది. సిఎంకెసిఆర్ అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జెడ్పి చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మొత్తం 279 మంది ప్రతినిధులు హాజరయ్యారు. పార్టీ ఆవిర్భావోత్సవం సందర్భంగా ప్రతినిధుల సర్వసభ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో దళితబంధు పథకం అమలు అంశంపై ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు ఎమ్మెల్యేలు దళితబంధు పేరుతో రూ.2 నుంచి రూ.3లక్షల వరకు వసూలు చేశారని, ఆ చిట్టా మొత్తం తన వద్దఉందని సిఎం కెసిఆర్ తెలిపారు. డబ్బులు వసూలు చేసే ఎమ్మెల్యేలకు ఇదే చివరి హెచ్చరిక అని చెప్పిన ముఖ్యమంత్రి.. ఇదే రిపీట్ అయితే (ఇంకోసారి తప్పు చేస్తే) పార్టీ టిక్కెట్ కాదు, పార్టీ నుంచి వెళ్లిపోవడమేనని(పార్టీ నుంచి తప్పిస్తానని) గట్టిగా హెచ్చరించారు. అనుచరులు డబ్బులు తీసుకున్నా ఆ బాధ్యత ఎమ్మెల్యేలదేనని కెసిఆర్ చెప్పారు. రెండు పడకల గదుల ఇళ్ల

≫2

## జూ. కాలేజీల్లో ఇంటర్ క్లాసులే

# బోధించాలి

### క్రీడలు, మానసికోల్లాస కార్యక్రమాలు ఉండాలి

### విద్యాసంత్సరం మధ్యలో అధ్యాపకులను తొలగించొద్దు

### ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు ఇంటర్ బోర్డు ఆదేశాలు

### ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు మార్గదర్శకాలు




**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల ఆత్మహత్యల నివారణ కోసం ఇంటర్ బోర్డు మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్రంలో ఇంటర్‌బోర్డు గుర్తింపు పొందిన ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీ కూడా మార్గదర్శకాలను అమలు చేయాలని పేర్కొంటూ ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్ బోర్డు నుంచి గుర్తింపు పొందిన జూనియర్ కాలేజీలు ఇంటర్మీడియట్ క్లాసులు మాత్రమే బోధించాలి. ప్రతి రోజూ క్రీడలు, మానసిక ఉల్లాసపరిచే కార్యక్రమాలను కాలేజీలు నిర్వహించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అకడమిక్ క్యాలెండర్‌ను తప్పకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు. కాలేజీలో అర్హత ఉన్నఅధ్యాపకులు విద్యార్థులకు సరిపడినంత మందిఉండాలి.ప్రతి అధ్యాపకుడి

≫2

# ప్రశ్నిస్తే అణచివేస్తారా?

### రాహుల్ గాంధీని బిజెపి వేధిస్తోంది.. గాంధీభవన్‌లో భారత్ సత్యగ్రహ దీక్ష

### స్వాతంత్ర్యం కోసం ఆస్తులు త్యాగం చేసిన కుటుంబానికి ఇదేనా గౌరవం?

### పార్లమెంటులో అధికశాతం నేరచరితులైన ఎంపీలే

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్




గురువారం గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ నేతలు దీక్ష జరిపిన దృశ్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం కోసం గాంధీ కుటుంబం తన ఆస్తులను త్యాగం చేసిందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ అన్నారు. గురువారం ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని రాజకీయ కుట్ర పూరితంగా పరువు నష్టం దావా కేసును అడ్డంగా పెట్టుకుని ఎంపిగా అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఏఐసిసి పిలుపు మేరకు రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో భారత్ సత్యాగ్రహ దీక్ష గాంధీభవన్ ఆవరణలో నిర్వహించారు. రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్మన్ సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిల భారత్ చైర్మన్, మాజీ ఎంపి మీనాక్షి నటరాజన్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసిసి కార్యదర్శి చిన్నారెడ్డి, మాజీ ఎంపి వి.హెచ్, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ సీనియర్ నేతలు కోదండరెడ్డి, రోహిన్‌రెడ్డి, నూతి శ్రీకాంత్‌గౌడ్, సంగిశెట్టి జగదీష్, సునీతరావు, చవలోకర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ తన అధికార నివాసాన్ని ఖాళీ చేస్తున్న సమయంలో దేశంలోని ప్రజలు కంట తడిపెట్టారన్నారు. స్వాతంత్ర్యం కోసం గాంధీ కుటుంబం తన ఆస్తులను త్యాగం చేసిందన్నారు. దేశమంతా బిజెపి వ్యవహార శైలిని గమనిస్తున్నారు. రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని బిజెపి అనేక విధాలుగా వేధిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ప్రజలను కలుస్తుంటే బిజెపికి భయం పట్టుకుందన్నాని, అందుకే రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. పార్లమెంటు అధికశాతం నేర చరిత్ర కలిగిన ఎంపిలు ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. టిపిసిసి ఓబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీకి తాము అంతా అండగా ఉంటామన్నారు. గాంధీ కుటుంబం అంటేనే త్యాగాల కుటుంబం అన్నారు. మోడి, అమిత్ షాలు గాంధీకుటుంబాన్ని ఏం చేయలేరు అన్నారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ నరేంద్రమోడి వచ్చిన తరువాత దేశంలో ప్రజాస్వామ్యం ఉందా లేదా అనిపిస్తుందన్నారు. నల్లధనం తీసుకుని వచ్చి ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు ఇస్తామన్నారు. ఎన్నో చెప్పారు, కానీ ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడి ఇవ్వలేదన్నారు. రైతలను సైతం మోడి మోసం చేశారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. రాహుల్‌గాంధీకి మనమంతా అండగా ఉండి పోరాటం

≫2



# ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు

### తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

### అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్27:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దయింది. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సిబిఐ దాఖలు చేసిన పిటీషన్‌పై బుధవారం విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. నేడు తీర్పువెలువరించింది. మే 5లోపు సిబిఐకి లొంగిపోవాలని ఎర్ర గంగిరెడ్డిని కోర్టు ఆదేశించింది. లొంగని పక్షంలో ఆయన్ను అదపులోకి తీసుకోవాలని సిబిఐకి సూచించింది. వివేకా హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఎర్ర గంగిరెడ్డి బయట ఉండటం వల్ల దర్యాప్తులో సహకరించడానికి ప్రజలు ఎవరూ ముందుకు రావడం లేదని సిబిఐ బుధవారం హైకోర్టుకు నివేదించింది. ఆయన వెనుక రాజకీయ ప్రముఖులు ఉండటంతో ప్రజల్లో భయం ఉందని తెలిపింది. నిర్దిష్ట గడువులోగా చార్జిషీట్ దాఖలు చేయకపోవడంతో ఎర్ర గంగిరెడ్డికి మంజూరైన చట్టపరమైన బెయిలును రద్దు చేయాలంటూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం జస్టిస్ చిల్లకూరు సుమలత విచారణ చేపట్టారు. సిబిఐ తరఫు న్యాయవాది ఎం.నాగేందర్ వాదనలు వినిపిస్తూ బెయిలును సమర్థిస్తూ

≫2



మృతి చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ దేవేందర్ (ఫైల్)

### హైదరాబాద్‌లో సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్

# ఆత్మహత్య

### సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని మృతి

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 27, ప్రభాత వార్త:** నగరం నడిబొడ్డున ఉన్న బేగంపేటలో గురువారం ఉదయం ఒక్కసారిగా తుపాకీ పేలినశబ్ధం రావడంతో సమీప నివాస గృహాల వారు ఒక్క సారిగా ఆందోళణకు గురయ్యారు. ఈ సంఘటన గురువారం ఉదయం సమయంలో బేగంపేట చికోటి గార్డెన్‌లోని చోటు చేసుకుంది. సీ ఆర్పీఎఫ్ ఐ జీ మహేష్ చంద్ర లడ్డా ఇంట్లో బద్రతా విధులు నిర్వర్తిస్తున్న సీ ఆర్పీ ఎఫ్ జవాన్ దేవేందర్‌కుమార్ (25) సర్వీస్ రివాల్వర్‌తో పాయింట్ బ్లాంక్

≫2

### రెండోసారి నష్టపోతే

# పదివేలు రానట్లే!



### అకాల వర్షాల నేపథ్యంలో పంట నష్టంపై మారిన ప్రభుత్వ నిబంధనలు

### 33శాతం మించి నష్టం జరిగితేనే పరిగణన

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న అకాలవర్షాలు, వడగండ్లవానలు, ఈదురు గాలుల నేపథ్యంలో రెండోసారి పంటలు నష్టపోయిన రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వకూడదని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గత నెలలో 16వ తేదీ నుండి 21వ తేదీ వరకూ రాష్ట్రంలో కురిసిన వడగండ్ల వానలు, ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10వేల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈజాబితాలో ఎంపికైన రైతులకు సంబంధించి ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల్లో ఇతర పంటలు ఏవైనా దెబ్బతిన్నట్లయితే వాటికి పరిహారం ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ విషయమై ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ సాయం అందక ముందే మళ్లీ రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తుండటంతో మళ్లీ లక్షలాది ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారంపై స్పష్టత నిస్తూ అధికారులకు ఆదేశాలిచ్చింది. కాగా గత నెలలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా నష్టపోయిన పంటల పరిహారం విషయంలో సర్వే పేరుతో రైతులకు అధికారులు షాక్ ఇచ్చారు. అకాల వర్షాలకు భారీగా పంట నష్టపోయినా అధికారులు జరుపుతున్న సర్వేలో విస్తీర్ణాన్ని తగ్గించి లెక్కలు కట్టినట్లు విమర్శలు ఉన్నాయి. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం అందిస్తామని సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట నష్టాలపై అధికారులు సర్వే చేశారు. అయితే పంట నష్టం అంచనాకు, బాధిత రైతులను పరిహార జాబితాలో చేర్చడానికి 33 శాతం పంట నష్టాన్నే అధికారులు ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. అంటే వేసిన పంటలో

≫2



## పదివేలు రానట్లే!

33 శాతానికి మించి నష్టం జరిగితేనే ఆ పంటను, సంబంధిత రైతుల పేర్లను మాత్రమే పరిహారం జాబితాలో చేర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు అంచనా కాగా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రాష్ట్రం మొత్తం మీద 2 లక్షల 22 వేల 250 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాధమిక అంచనా వేశారు. ఇందులో 1 లక్షా 29 వేల 446 ఎకరాల్లో మొక్కజొన్న, 72 వేల 709 ఎకరాల్లో వరి, 8 వేల 865 ఎకరాల్లో మామిడి, మరో 17 వేల 238 ఎకరాల్లో ఇతర పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ లెక్కలు తేల్చి దెబ్బతిన్న విస్తీర్ణంలో దాదాపు సగానికి కోత పెట్టింది. వీటికి సంబంధించి ఇంత వరకూ రైతులకు ఎటువంటి పరిహారం అందలేదు. ఇప్పుడుమళ్లీ ఆ జాబితాలో పేర్లున్నరైతులకు సంబంధించిన ఇతర పంటలు ప్రస్తుత వర్షాలకు దెబ్బతిన్నా వాటికి పరిహారం ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చడంతో పలువురు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## రెజ్లర్ల నిరసన తీరు దేశ ప్రతిష్ఠకు భంగం: -పిటి ఉష

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బిజెపి ఎంపిబ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై వచ్చిన లైంగిక వేధింపులు, బెదిరింపుల ఆరోపణలతో రెజ్లర్లు నిరసన చేపట్టడాన్ని భారత ఒలింపిక్ సంఘం(ఐఒఎ) అధ్యక్షురాలు పిటి ఉష తప్పు పట్టారు. ఈ నెల 23 నుంచి ఢిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. రెజ్లర్లను బ్రిజ్‌భూషణ్ లైంగికంగా వేధించాడన్న ఆరోపణలపై విచారణ జరిపిన పర్యవేక్షక కమిటీ నివేదికను బహిర్గతం చేయాలని స్టార్ రెజ్లర్లు డిమాండ్ చేస్తున్నారు. బ్రిజ్‌భూషణ్ అరెస్ట్‌కు ఆదేశాలివ్వాలంటూ వారు ఇప్పటికే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. రెజ్లర్ల నిరసనపై పిటి ఉష మాట్లాడుతూ..ఎలైంగిక వేధింపుల ఫిర్యాదుల కోసం ఒలింపిక్ అసోసియేషన్‌లో కమిటీతోపాటు క్రీడాకారుల కమిషన్ కూడా ఉంది. ఇలా వీధుల్లోకి వెళ్లే బదులు మా దగ్గరకు రావాల్సింది. కానీ, అలా రాలేద్ను అన్నారు. రెజ్లర్ల పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టనున్నది.




గురువారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్. సమావేశానికి హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు

# తోకలు కత్తిరిస్తా

విషయంలో ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలందరికీ ఇదే చివరివార్నింగ్ అంటూ సిఎం సంచలనవ్యాఖ్యలు చేశారు.

**అబ్ కీ బార్ కిసాన్ సర్కార్**

కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములు నిరుపయోగంగా ఉన్నాయని, ఇళ్ల నిర్మాణానికి యోగ్యంగా ఉంటే వెంటనే పంచేద్దామని ముఖ్యమంత్రి తెలిపారు. పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట జెడ్పీ చైర్మన్లను,ఎంపీలు, జిల్లా ఇన్‌చార్జీలను ఉపయోగించుకుని మూడు,నాలుగు నెలల్లో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంగా వారిగా ప్రభుత్వం నుంచి కూడా ఇద్దరు నాయకులు బాధ్యతలు తీసుకోవాలని...'పల్లె నిద్ర' వంటి కార్యక్రమాలతో జనంతో మమేకం కావాలన్నారు. కార్యకర్తల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించే చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంతో పాటు నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణను చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పంథాలోనే దేశాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు బిఆర్ఎస్ ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. తెలంగాణ సాధించిన పంథాలోనే అబ్ కీ మార్ కిసాన్ సర్కార్' నినాదంతో దేశాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు బిఆర్ఎస్ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. తలసరి విద్యుత్ వినియోగంలో మహారాష్ట్ర,తమిళనాడును దాటేసి తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానానికి చేరుకుందని కెసిఆర్ చెప్పారు. కరెంటు,రోడ్లు, ధాన్యం కొనుగోళ్లు,వ్యవసాయం, పశు,మత్స్య సంపద ఇలా ప్రతీ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశమే ఆశ్చర్యపోయే ప్రగతిని నమోదు చేసిందన్నారు. మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువని... అక్కడి ప్రభుత్వానికి విజన్ లేదన్నారు. ఏపీ తలసరి ఆదాయం తెలంగాణ కన్నా లక్ష రూపాయలు తక్కువగా ఉన్నాయని... తెలివి ఉంటే బండ మీద నూకలు పుట్టించుకోవచ్చన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక అనేక రాష్ట్రాల మోడల్స్‌ను తెప్పించానని, రాష్ట్రంలో ఎటువంటి కార్యక్రమాలు అమలు చేయాలని ఆలోచించామని తెలిపారు. పోరాటాలతో ఏదైనా సాధించవచ్చని స్వరాష్ట్ర సాధనతో నిరూపించామని కెసిఆర్ చెప్పారు. పంటలసాగుపై అధికారులు రైతులను చైతన్యవంతం చేయాలని చెప్పారు. మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉన్నాయని అక్కడి సర్కార్‌కు విజన్ లేదని విమర్శించారు. అలాగే మార్చిలోనే పంటలు చేతికొచ్చే విధంగా ముందుగా రైతులు నాట్లు వేసేలా ప్రజాప్రతినిధులు వ్యవసాయ అధికారులతో కలసి రైతులను చైతన్య పరచాలని కోరారు.

**తాటికొండ రాజయ్య,కడియం శ్రీహరికి హెచ్చరిక**

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య,ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి సిఎం కెసిఆర్ హెచ్చరికలు జారీ చేశారు. వ్యక్తిగత ప్రతిష్టకు పోకుండా పార్టీ కోసం కలిసి పని చేయాలని చెప్పారు. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని కెసిఆర్ స్పష్టం చేశారు. మిగతా నియోజకవర్గాల్లోనూ ఇలాంటి సమస్యే ఉంటే లీడర్లు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దన్న ఆయన చెప్పారు. నాయకులందరూ ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా హైకమాండ్ దృష్టికి తేవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం, నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణను చేపట్టాలని చెప్పారు. అక్టోబర్‌లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ప్రజాప్రతినిధులు ఇంట్లో ఉండొద్దని,ప్రజల్లో ఉండాలని కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల గడువే ఉందన్న ఆయన... టిక్కెట్ల పంచాయతీపైనా నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. 100 సీట్లు లక్ష్యంగా నేతలంతా పని చేయాలని, టిక్కెట్లు ఎవరికి ఇవ్వాలో తనకు తెలుసునని చెప్పారు.

**కొత్త సచివాలయం ప్రారంభ ముహూర్తం తెలిపిన సిఎం**

కొత్త సచివాలయం ప్రారంభం సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు 12 గంటల 45 నిమిషాల వరకు అక్కడికి చేరుకోవాలని... ఒంటి గంటా 58 నిమిషాల నుంచి 2 గంటల 4 నిమిషాల వరకు మంత్రులు తమ చాంబర్స్‌కు వెళ్లిపోవాలని సూచించారు. సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో బ్రీఫ్ మీటింగ్, లంచ్ తర్వాత డిస్పోస్ ఉంటుందని చెప్పారు. మెయిన్ గేట్ సిఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఉద్దేశించిందని 3 గేట్లు, నార్త్ ఈస్ట్ గేట్ అధికారుల రాకపోకల కోసమని జనరల్ విసిటర్స్‌కు సౌత్ ఈస్ట్ కేటాయించినట్లు తెలిపారు.

## ప్రశ్నిస్తే అణచివేస్తారా?

చేయాలన్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీపైన అప్రజాస్వామికంగా దుర్మార్గంగా బిజెపి చేస్తున్న కక్షసాధింపు చర్యలకు నిరసనగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తున్నామన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంటులో బిజెపి, నరేంద్రమోడి దేశ, జాతీయ సంపదను పోర్టులూ, విద్యుత్ లైన్లు అనేక సంపదను ఆదానీకి దోచిపెట్టారన్నారు. ఈ అంశాలపై రాహుల్‌గాంధీ పార్లమెంటలో అద్భుతంగా మాట్లాడారన్నారు. దీన్ని తట్టుకోలేక నరేంద్రమోడి రాహుల్‌గాంధీపై పెద్ద ఎత్తున కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. ఒక్కో రోజుల్లోనే ఆయన అధికారిక నివాసం ఖాళీ చేయించారన్నారు. ఏఐసిసి కార్యదర్శి నదీమ్‌జావిద్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ విషయంలో మోడి, అమిత్ షాలు చేస్తున్న రాజకీయ కుట్రల విషయంలో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శాంతియుత పోరాటం చేసిందన్నారు. దేశంలో జరుగుతున్న ప్రజాస్వామ్య హత్యలపై తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కుఅ ండగా ఉండాలన్నారు. రాహుల్‌గాంధీకి సంపూర్ణ మద్దతు ఇస్తూ పోస్టుకార్డులను పోస్టు చేశారు.



గురువారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన కజకిస్థాన్ రక్షణ మంత్రి కల్నల్ జనరల్ రుస్లాన్ జాక్సిలికోవ్

## ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు

ఏపి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసిందన్నారు. దాని ఆధారంగా వాదనలు చెప్పడం సరికాదన్నారు. ఏ కారణాల మీద ఎర్ర గంగిరెడ్డి బెయిలు రద్దు కోరుతున్నారని న్యాయమూర్తి ప్రశ్నించారు. వివేకా హత్య పెద్ద కుట్ర అని, పథక రచన.అమలు అంతా ఎర్ర గంగిరెడ్డే చేశారని సిబిఐ తరఫున న్యాయవాది చెప్పారు. ఆయన బయట ఉంటే ఇతరులు ఎవరూ దర్యాప్తునకు సహకరించన్నారు. సాధారణ బెయిలు,మెరిట్ ఆధారంగా బెయిలు మంజూరు చేయడం కాకుండా చట్టపరమైన బెయిలును పొందినప్పుడు కేసు పూర్వాపరాలు,తీవ్రత, నిందితుడి పాత్రను పరిగణలోకి తీసుకుని దాన్ని రద్దు చేయవచ్చని సుప్రీంకోర్టు కొత్తగా తీర్పిచ్చిందని సిబిఐ న్యాయవాది చెప్పారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ అవినాశ్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. అవినాశ్‌ను సిబిఐ అరెస్ట్ చేసే అవకాశం ఉందని,ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన తరఫు సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు.అవినాష్‌ను లక్ష్యంగా చేసుకుని సిబిఐ దర్యాప్తు చేస్తోందన్నారు. కేవలం దస్తగిరి వాంగ్మూలం,గూగుల్ టేకౌట్ పైనే సిబిఐ ఆధారపడుతోందని కోర్టు దృష్టికి తెచ్చారు. వివేకాను హత్య చేసిన దస్తగిరి అప్రూవర్‌గా మార్చడం సిబిఐకి తగదన్నారు. వివేకా హత్య గురించి ఆయన అల్లుడు సోదరుడు... అవినాష్‌కు ఫోన్ చేసి చెప్పారని, ఆ సమయంలో ఆవినాష్ జమ్మలమడుగు వెళ్తున్నారని తెలిపారు. వివేకాది గుండెపోటు అని చెప్పడంలో ఎలాంటి కుట్ర లేదని, అక్కడున్న వారు చెబితే అదే విషయాన్ని ఆయన చెప్పారు. గూగుల్ టేకౌట్.... ఫోన్ ఎక్కడుందో చెబుతుంది కానీ, వ్యక్తి లొకేషన్ చెప్పదని ఎంపీ అవినాష్‌రెడ్డి తరఫు హైకోర్టులో వాదనలు వినిపించారు. లోకేషన్ 20 మీటర్ల తేడా ఉంటుందని గూగుల్ చెబుతోందని, ఇంటి లోపల ఉంటే లోకేషన్‌లో కచ్చితత్వం ఉండదని గూగుల్ చెబుతోందన్నారు. గూగుల్ టేకౌట్ డేటాను ఏ కోర్టూ సాక్ష్యంగా తీసుకోలేదని తెలిపారు. రాజకీయాల్లో ప్రోత్సహించిన బాబాయ్‌ను అవినాష్ ఎందుకు చంపుతారు? అని నిరంజన్ వాదించారు. సునీత తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూత్రా వాదనలు వినిపిస్తూ రక్తపు మడుగులో మృతదేహం కనిపిస్తుంటే గుండెపోటు అనడం ఆశ్చర్యకరమన్నారు. వివేకా,అవినాష్ ఇళ్లకు 500 మీటర్ల దూరం ఉందని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. అనంతరం... అవినాష్ ముందస్తు బెయిల్ పిటీషన్‌పై విచారణను హైకోర్టు ధర్మాసనం శుక్రవారం నాటికి వాయిదా వేసింది. మధ్యాహ్నం 3.30కి వాదనలు కొనసాగనున్నాయి.

## ఇంటర్ క్లాసులే బోధించాలి

ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి. లెక్చరర్లను విదాయసంవత్సరం మధ్యలో తొలగించరాదు. ఒకవేళ తొలగించాల్సి వస్తే నిబంధనలు పాటించాలని.. ఒకరిని తొలగిస్తే వారి స్థానంలో మరొకరిని వెంటనే నియమించాలని పేర్కొన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ నంబర్ తప్పకుండా ప్రకటించాలన్నారు. ప్రిన్సిపాల్ మారితే ఆ విషయాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి తెలియజేయాలి. ఇతరులను కాలేలోకి అనుమతించరాదు. తల్లిదండ్రులను సమయం ఇచ్చి అనుమతించాలి. సీనియర్ ఫ్యాకల్టీ సభ్యున్ని స్టూడెంట్ కౌన్సిలర్‌గా నియమించాలని పేర్కొన్నారు. ఎక్స్‌ట్రా క్లాసులను 3 గంటల కంటే అదనంగా తీసుకోవడానికి వీల్లేదు. విద్యార్థులు రెసిడెన్షియల్ విధానంలో ఉంటే విద్యార్థులకు కనీసం 8 గంటల నిద్ర ఉండేలా చూడాలి. ప్రతి రోజు ఉదయం అల్పాహారం తీసుకోవడంతోపాటు రెడీ కావడానికి గంటన్నర సమయం కేటాయించాలి. సాయంత్రం సమయంలో గంట సేపు విశ్రాంతి సమయం కేటాయించాలి. మధ్యాహ్నం, రాత్రి భోజనం కోసం 45 నిమిషాలు కేటాయించాలి. విద్యార్థి ఏవరైనా వ్యక్తిగత కారణాలతో కాలేజీ వదిలి వెళితే వారికి ఫీజును తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. 3 నెలల లోపు వెళితే.. 75 శాతం ఫీజును.. 4 నుంచి 6 నెలల మధ్యలో వెళితే 50 శాతం ఫీజును, 6 నెలల తరువాత వెళితే 25 శాతం ఫీజును వారం రోజుల్లోగా తిరిగి చెల్లించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఏడాదిలో విద్యార్థికి రెండుసార్లు తప్పకుండా మెడికల్ చెకప్ నిర్వహించాలి. టీచింగ్ డైరీని అమలు పరచాలి. విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరి. యాంటీ ర్యాగింగ్ కమిటీలను ప్రతి కాలేజీలో ఏర్పాటు చేయాలని ఇంటర్ బోర్డు మార్గదర్శకాల్లో పేర్కొంది.

**ఉల్లంఘనపై ఎలాంటి చర్యలో పేర్కొన లేదు**

అయితే రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు ఎటువంటి మార్గదర్శకాలను పాటించాలో చెప్పిన ఇంటర్ బోర్డు.. మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే ఎటువంటి చర్యలు తీసుకుంటారో మాత్రం పేర్కొనలేదు. ఇంటర్మీడియట్ క్లాసులనే బోధించాలని పేర్కొన్న బోర్డు.. ఎటువంటి వాటిని నిర్వహించకూడదో కూడా మార్గరదర్శకాల్లో పేర్కొనలేదు. నీట్, జేఈఈ, ఎంసెట్, ఐఐటీ తదితర పేర్లతో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు నిరంతరం విద్యార్థులను రుద్దుతూనే ఉంటాయి. వాటి మూలంగానే విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వెద్యరంగ నిపుణులు పేర్కొంటున్నారు. పైగా ఇంటర్ బోర్డు ద్వారా అనుబంధ గుర్తింపు పొందిన కాలేజీలు రెసిడెన్షియల్ విధానంలో కూడా కొనసాగవచ్చని ఇన్‌డైరెక్ట్‌గా పేర్కొంటూ.. రెసిడెన్షియల్ విధానంలో ఉంటే ఎలా ఉండాలో కూడా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వాస్తవానికి రెసిడెన్షియల్ విధానంలో కొనసాగించడానికి ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు అనుమతి ఉండదు. అటువంటి అనుమతులపై కోర్టులో కేసు కొనసాగుతోంది. ఇంటర్ బోర్డు జారీ చేసిన మార్గదర్శకాలు కొత్త సీసాలో పాత సారా లాగ ఉందని ఇంటర్ విద్య జేఏసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. విద్యార్థుల ఆత్మహత్యలకు సంబంధించి, ఫీజులకు సంబంధించి, అలాగే ఎటువంటి క్వాలిటీ ఫుడ్ ఇవ్వాలనే వాటిపై మార్గదర్శకాల్లో పేర్కొనలేదన్నారు. మార్గదర్శకాలు కేవలం కంటితుడుపు చర్యగా మాత్రమే ఉన్నాయి.

## వారం - వర్జ్యం

**28-4-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
అష్టమి మ.02-45; పుష్యమి ఉ.09-00
వర్జ్యం రా.11-11 ల 12-57
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ఉద్యోగులకు శుభ యోగం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** స్త్రీలకు సమస్యలుంటాయి. కంటి సమస్యలు ఇబ్బంది కలిగిస్తాయి.

**సింహం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కన్య:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే సూచనలు అధికం. భోజన సౌఖ్యం.

**ధనుస్సు:** సామాన్యంగా బాగుంటుంది. శారీరక శ్రమ అధికం.

**మకరం:** మానసిక అలసటకు లోనవుతారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. చర్చలు వాయిదా.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. రుణాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

రేంజ్‌లో కాలు చ్చకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఛత్తీస్ ఘర్ రాష్ట్రానికి చెందిన ఇతను 2021లో సీ ఆర్పీ ఎఫ్ జవాన్‌గా ఎంపికయ్యాడు.45 రోజుల క్రితం అతను విధులలో చేరాడు.సురేందర్‌కుమార్ బలవన్మరణానికి పాల్పడటానికి ప్రేమ విఫలమే కారణమని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.సమాచారం అందుకున్న బేగంపేట పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అతని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.మృతుని జేబులో ఓ లేఖ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.అయితే దేవేంద్రకుమార్ ఓ యువతితో ప్రేమలో విఫలమైనట్లు పోలీసులు గుర్తించారు.కేసు నమోదు చేసుకున్న బేగంపేట ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నారు.

## క్రిష్ణారెడ్డి కోసం సిబిఐ అధికారులు పులివెందుల రాక

**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు రోజురోజుకు దూకుడు పెంచుతున్నారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి క్రిష్ణారెడ్డిని ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు పులివెందులకు సుమారు గురువారం ఉదయం 10.00గంటల సమయంలో క్రిష్ణారెడ్డి ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పటికే క్రిష్ణారెడ్డి విషయం తెలుసుకుని ఇంటిలో లేకుండా, తాను పనిచేసే కళాశాలలో కూడా లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంటిలో ఉంచి, తాను ఉపయోగించే వాహనాలకు కూడా ఇంటివద్దనే పెట్టి బయటకు పనిమీద వెళ్లినట్లు కుటుంబ సభ్యులు విచారణకు వచ్చిన సీబీఐ అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. మార్చి 15న హత్య జరిగిన సమయంలో ఏ సమయానికి ఇంటిలో నుండి వెళ్లాడు, ఆ తరువాత ఇంటిలో ఏమైనా హత్య గురించి చెప్పాడా అంటూ కుటుంబ సభ్యులను ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. పది గంటల నుండి మధ్యాహ్నం 3.00గంటల వరకు క్రిష్ణారెడ్డి ఇంటిలోనే సీబీఐ అధికారులు మకాం వేశారు. సీబీఐ అధికారులు ఇంటిలో ఉన్న క్రిష్ణారెడ్డి సతీమణి సుజాత, కుమారుడు రాజేష్‌రెడ్డిలను ప్రశ్నించారు. క్రిష్ణారెడ్డి విచారణకు సహకరించాలని, వెంటనే మా ముందుకు రావాలని చెప్పండి అంటూ కుటుంబ సభ్యులకు సీపీఐ అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. అయితే క్రిష్ణారెడ్డి సీబీఐ అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలిసి ఇంటి నుండి, కళాశాలనుండి కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లారని తెలుస్తోంది. క్రిష్ణారెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేయడానికి వచ్చారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 264681
2nd Prize Rs.7000/- 12130
3rd Prize Rs.3500/-
01656 01780 26871 28233 38278
47126 50215 50261 59773 86443
4th Prize Rs.200/-
0176 0352 3505 6729 7192 7656 7761
7972 8034 8290
5th Prize Rs.100/-
1413 2966 3521 3803 6572 6625 6642
6872 9378 9851
6th Prize Rs.50/-
0006 1476 3082 4354 6282 7921 9077
0315 1488 3133 4372 6372 8007 9167
0326 1507 3456 4390 6377 8029 9440
0447 1521 3533 4533 6464 8209 9460
0583 1567 3675 4563 6568 8255 9480
0649 1591 3767 5152 6643 8337 9586
0788 1613 3895 5445 6722 8683 9648
0790 1688 3979 5672 6839 8735 9715
0812 2046 3996 5726 6907 8752 9813
0828 2073 4040 5739 6996 8785 9929
0845 2174 4079 5870 7047 8844
0871 2416 4122 5877 7167 8901
1030 2688 4136 5958 7351 8905
1235 2706 4148 6047 7497 8909
1417 3067 4323 6099 7868 9043

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 128624
2nd Prize Rs.7000/- 94457
3rd Prize Rs.3500/-
01870 08700 20451 26451 32582
34410 50672 55230 58610 93929
4th Prize Rs.200/-
1201 2080 3666 4858 5160 5832 6002
7525 8047 8656
5th Prize Rs.100/-
0931 1548 2500 2833 3228 3942 6333
7011 7465 7855
6th Prize Rs.50/-
0140 0981 2246 4195 5982 7364 9194
0192 1065 2441 4274 6088 7466 9249
0206 1069 2630 4376 6130 7535 9362
0240 1073 2777 4693 6357 7559 9407
0377 1158 3205 4697 6429 7628 9494
0397 1207 3218 4712 6531 7697 9634
0411 1457 3283 4733 6787 7702 9648
0472 1552 3304 4757 7151 7775 9719
0493 1840 3370 4912 7187 7794 9727
0525 1901 3591 5207 7208 7864 9865
0807 1956 3623 5293 7224 8104
0819 1974 3625 5457 7252 8524
0884 2140 3851 5467 7275 8577
0903 2179 3856 5666 7288 8951
0979 2207 3863 5889 7332 8957

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 842859
2nd Prize Rs.7000/- 11814
3rd Prize Rs.3500/-
09374 09564 24590 41602 58568
70317 71525 80950 90405 93555
4th Prize Rs.200/-
0021 0501 1315 2645 3841 3976 5888
6692 8637 9764
5th Prize Rs.100/-
1349 2295 2913 4648 5410 7092 7188
7820 8564 8733
6th Prize Rs.50/-
0111 1400 3120 4158 6007 7120 8950
0133 1490 3187 4168 6086 7181 8954
0307 1501 3329 4192 6097 7206 9016
0364 1639 3359 4267 6098 7306 9168
0422 1819 3468 4700 6153 7343 9192
0544 1908 3486 4968 6193 7566 9334
0556 1936 3731 5342 6216 7602 9394
0580 1985 3741 5365 6530 7891 9525
0728 2320 3784 5604 6658 7929 9579
0813 2469 3913 5633 6668 7931 9956
0889 2577 3947 5659 6765 8080
1100 2753 3959 5692 6831 8105
1149 2847 4073 5732 6950 8377
1210 2938 4123 5891 7108 8805
1306 2997 4136 5919 7113 8841

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 157198
2nd Prize Rs.7000/- 86503
3rd Prize Rs.3500/-
15482 27590 34582 58775 59888
61069 73805 79785 80348 86355
4th Prize Rs.200/-
1053 1083 2179 2570 3427 4089 4192
6575 6861 6946
5th Prize Rs.100/-
0581 1386 4306 4368 5155 7176 7656
7993 8809 8810
6th Prize Rs.50/-
0224 1572 3436 4720 6704 8108 9240
0230 1574 3543 4942 6785 8340 9261
0244 1605 3777 5083 6859 8561 9388
0275 1623 3797 5196 7213 8571 9445
0284 1671 3926 5248 7271 8622 9565
0511 1878 3981 5265 7292 8688 9616
0515 1965 4202 5310 7319 8741 9657
0544 2193 4203 5517 7347 8771 9716
0797 2204 4251 5609 7524 8772 9721
1256 2404 4257 5712 7539 8777 9846
1285 2408 4324 5871 7631 8847
1288 2473 4386 5992 7649 8938
1336 3177 4552 6028 7676 9004
1400 3197 4644 6635 7717 9212
1416 3369 4697 6679 7867 9215

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 318245
2nd Prize Rs.7000/- 97187
3rd Prize Rs.3500/-
19106 34347 40154 61126 62970
65884 67998 83359 89533 94431
4th Prize Rs.200/-
0066 1489 3387 4384 4613 5935 6559
7090 8000 8500
5th Prize Rs.100/-
0578 0602 0821 0881 1685 1805 2243
2717 6001 9869
6th Prize Rs.50/-
0144 1361 2659 4048 5532 7025 8701
0245 1491 2663 4316 5621 7080 8924
0276 1496 2788 4356 5922 7120 8939
0304 1607 2795 4469 5936 7408 9094
0361 1621 2999 4495 5951 7726 9097
0362 1787 3059 4586 6187 7918 9188
0366 1854 3190 4696 6313 8020 9414
0457 1858 3245 4765 6322 8044 9434
0565 1864 3333 5007 6438 8082 9696
0611 1950 3380 5024 6587 8477 9749
0804 2067 3557 5111 6637 8538
0951 2185 3573 5136 6644 8614
1088 2425 3586 5263 6685 8631
1222 2463 3726 5316 6879 8667
1263 2590 3926 5444 6977 8677

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 622573
2nd Prize Rs.7000/- 19265
3rd Prize Rs.3500/-
03516 12975 14974 15557 35506
37278 56356 69884 89584 97269
4th Prize Rs.200/-
1695 1713 2292 2531 3503 5049 5936
6050 7107 7386
5th Prize Rs.100/-
1405 2450 2574 3144 3725 4854 6439
6902 9220 9908
6th Prize Rs.50/-
0046 1398 3377 4392 5455 6655 8736
0051 1454 3425 4417 5493 6735 8796
0224 1559 3443 4475 5538 6916 8806
0403 1589 3468 4645 5597 6929 8902
0614 1678 3571 4659 5657 7084 9157
0672 1958 3593 4667 5777 7143 9448
0734 2266 3823 4673 5778 7229 9499
0814 2334 3873 4701 5791 7469 9870
0835 2463 3935 4871 5828 7557 9968
0944 2525 4025 4977 5919 7924 9971
1031 2662 4101 5010 5932 7991
1137 2804 4116 5186 6097 8141
1188 2809 4132 5232 6239 8541
1278 2961 4238 5296 6542 8682
1313 3306 4257 5328 6543 8686

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 521543
2nd Prize Rs.7000/- 20487
3rd Prize Rs.3500/-
02144 26001 36108 36303 44774
58295 76233 93603 93651 98046
4th Prize Rs.200/-
0059 0664 1283 1559 2156 4801 7024
7118 7457 9722
5th Prize Rs.100/-
1519 1653 1668 3158 3424 3847 4007
4793 5161 6202
6th Prize Rs.50/-
0388 1901 3189 4331 5760 7257 8309
0444 2002 3204 4493 6181 7262 8713
0516 2056 3223 4497 6213 7537 9064
0740 2201 3240 4521 6236 7585 9254
1006 2526 3401 4624 6394 7610 9398
1016 2752 3489 4696 6439 7613 9696
1055 2770 3551 4732 6467 7709 9719
1230 2883 3555 4799 6502 7743 9877
1509 2970 3615 4918 6544 7872 9966
1646 3011 3846 4950 6640 7995 9969
1650 3035 4080 4991 6668 8018
1811 3059 4137 5099 6741 8036
1820 3079 4145 5295 6777 8045
1827 3109 4247 5543 6824 8178
1835 3113 4293 5620 6979 8247

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 844278
2nd Prize Rs.7000/- 41593
3rd Prize Rs.3500/-
06301 09333 27209 31551 38650
45273 45977 56079 57837 88142
4th Prize Rs.200/-
0254 0795 1539 2016 3219 3538 4407
5579 7371 7735
5th Prize Rs.100/-
0812 1577 3225 4574 5110 5213 5377
5790 6481 9112
6th Prize Rs.50/-
0041 1681 3684 5204 6416 7525 8995
0100 1903 3702 5216 6515 7577 9017
0620 1908 3710 5293 6564 7698 9107
0628 1960 3876 5353 6588 7886 9413
0699 2566 3997 5360 6624 7891 9605
0899 2603 4135 5539 6704 7922 9667
0967 2722 4163 5612 6785 7946 9683
1063 2742 4487 5686 6892 7952 9945
1127 2851 4592 5821 7069 8053 9989
1234 3186 4877 5951 7156 8305 9991
1283 3223 4967 5982 7252 8507
1328 3243 5049 5993 7393 8787
1341 3374 5156 6037 7420 8859
1470 3453 5167 6308 7462 8873
1597 3621 5179 6343 7521 8881

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 228326
2nd Prize Rs.7000/- 48702
3rd Prize Rs.3500/-
27735 31922 32381 35543 45028
53272 55359 78962 83104 86308
4th Prize Rs.200/-
0844 1805 2231 3496 4574 6820 7165
8804 9165 9967
5th Prize Rs.100/-
2337 3226 3252 4969 5299 6388 9074
9140 9327 9519
6th Prize Rs.50/-
0091 2069 3587 4622 6428 7836 9190
0187 2454 3592 4712 6525 7854 9214
0208 2779 3835 4755 7002 7912 9273
0382 3034 3860 4797 7208 8162 9583
0655 3078 3869 4856 7213 8226 9629
0681 3103 4041 5343 7219 8231 9765
0838 3125 4097 5409 7243 8263 9805
0943 3130 4128 5613 7383 8540 9923
0980 3145 4165 5693 7475 8626 9925
1010 3147 4200 5744 7480 8790 9987
1064 3286 4201 5752 7503 8996
1105 3341 4218 5792 7579 9089
1423 3419 4277 6191 7604 9120
1519 3436 4399 6201 7707 9169
1679 3542 4433 6368 7784 9187

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 146187
2nd Prize Rs.7000/- 56743
3rd Prize Rs.3500/-
13048 14265 26881 37498 53660
80512 80818 86413 90244 93119
4th Prize Rs.200/-
0057 3120 3965 4141 7680 8856 9132
9230 9641 9897
5th Prize Rs.100/-
0004 1397 4267 4697 5113 6021 6171
7478 8445 8742
6th Prize Rs.50/-
0151 1840 2913 4699 5945 7407 8817
0211 1909 3036 4701 5960 7503 8845
0212 2027 3293 4725 5993 7629 8891
0272 2199 3367 4889 6087 7707 8939
0368 2240 3467 4996 6116 7740 8940
0445 2406 3500 5034 6259 7765 9168
0501 2446 3658 5044 6326 7804 9586
0554 2653 3729 5175 6370 7842 9610
0687 2714 3816 5365 6845 7869 9617
0935 2727 3938 5515 6847 8003 9760
0969 2759 4027 5554 6849 8187
1241 2806 4182 5658 6984 8462
1410 2821 4386 5724 7061 8498
1439 2883 4412 5730 7182 8565
1760 2897 4637 5788 7225 8683

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 913343
2nd Prize Rs.7000/- 92120
3rd Prize Rs.3500/-
13968 24149 24834 35648 46512
57345 57875 79154 81247 92412
4th Prize Rs.200/-
0065 1173 1269 3705 4392 6124 7644
7861 7992 8233
5th Prize Rs.100/-
2815 3154 3656 4009 4440 6322 7758
8096 8419 8712
6th Prize Rs.50/-
0142 1348 2556 4048 5196 7017 8685
0177 1587 2598 4416 5335 7227 8924
0294 1683 2768 4423 5375 7272 9159
0295 1696 2827 4579 5412 7350 9305
0648 1720 2881 4584 5701 7483 9368
0722 1828 2910 4646 5774 7597 9610
0728 1944 2932 4672 5855 7627 9627
0812 2042 3301 4685 6072 7940 9643
0888 2279 3467 4813 6110 8052 9688
0893 2361 3514 4874 6164 8291 9920
0968 2401 3597 5033 6256 8381
1138 2415 3623 5050 6388 8527
1208 2427 3748 5079 6603 8534
1330 2435 3808 5134 6606 8585
1347 2526 3862 5148 6812 8637

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 434956
2nd Prize Rs.7000/- 34849
3rd Prize Rs.3500/-
12156 23756 34444 45889 56444
67420 78217 78631 89834 91819
4th Prize Rs.200/-
0058 2334 5173 5510 5696 6321 6349
7538 8866 9738
5th Prize Rs.100/-
0439 2568 2891 3260 4205 4218 4567
6799 7382 9414
6th Prize Rs.50/-
0193 1125 2262 3321 4685 5862 7717
0205 1154 2283 3327 4812 6017 7929
0468 1238 2307 3346 4970 6311 7967
0469 1488 2387 3408 5016 6331 8071
0496 1557 2421 3432 5055 6373 8106
0538 1585 2437 3566 5117 6388 8484
0605 1645 2537 3834 5252 6470 8518
0721 1665 2562 3946 5284 6661 8809
0785 1752 2578 4010 5383 6733 9386
0811 1765 2615 4071 5394 7097 9747
0874 1842 2743 4198 5522 7274
0931 1872 2884 4471 5576 7377
0941 1919 3093 4587 5666 7448
1074 1955 3176 4645 5845 7542
1101 2148 3194 4649 5856 7672

## నిందితుడు చిరంజీవి మృతి కేసు..
# సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** తుకారాంగేట్ పోలీసుల అదుపులోని నిందితుడు చిరంజీవి మృతి చెందడంపై హైకోర్టు స్పందించింది. పత్రికల్లో కథనాల ఆధారంగా అనుమానస్పద కస్టోడియల్ మృతి కేసును సుమో టోగా స్వీకరించిన న్యాయస్థానం... హోం శాఖ ముఖ్యకార్యదర్శి డిజిపి, సీపీ, నార్త్‌జోన్ డీసీపీ, గోపాలపురం ఏసీపీ,తుకారంగేట్ ఎస్‌హెచ్‌వోను ప్రతివాదులుగా చేర్చింది. ఇటీవల ఓ చోరీ కేసులో నగరంలోని సైదాబాద్ సింగరేణి కాలనీకి చెందిన చిరంజీవిని పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్ట్ చేసి తుకారంగేట్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కేసుపై విచారిస్తుండగా నిందితుడు కుప్పకూలాడు. ఆసుపత్రి తరలిస్తుండగా చనిపోయాడు. అయితే పోలీసులే కొట్టి చంపారంటూ చిరంజీవి కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రి ఎదుట బుధవారం ఆందోళనకు దిగారు. నిందితుడికి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని... పోలీసులు కొట్టడంతోనే మరణించారని ఆరోపిస్తున్నారు. దీనిపై వార్తా పత్రికల్లోనూ కథనాలు ప్రచురితమవ్వడంతో వాటి ఆధారంగా హైకోర్టు సుమోటోగా కేసును స్వీకరించింది.

## ఆదాయంలో 96 శాతం వృద్ధితో
# దక్షిణాది చిత్ర పరిశ్రమ
### రూ.2,950 కోట్లతో కోలీవుడ్ టాప్
### రెండోస్థానం రూ.2,500 కోట్లతో తెలుగు చిత్రపరిశ్రమ

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఇండియన్ సినీ ఇండస్ట్రీలో దక్షిణాది చిత్ర పరిశ్రమ హవా కొనసాగుతోంది. 96 శాతంతో ఆదాయ వృద్ధిలో దూసుకుపోతోంది. దక్షిణాది చిత్ర పరిశ్రమలో కూడా కోలీవుడ్ (తమిళ చిత్ర పరిశ్రమ) అగ్రస్థానంలో నిలిచింది. దక్షిణాది చిత్ర పరిశ్రమ వృద్ధి గురించి 2022-23 సంవత్సరానికిగాను కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తాజా ఒక నివేదికను విడుదల చేసింది. భారత చిత్ర పరిశ్రమలో మొత్తంగా 1,691 చిత్రాలు విడుదల కాగా, దక్షిణాది చిత్ర పరిశ్రమలో 916 సినిమాలు విడుదలయ్యాయి. ఇది దేశ వ్యాప్తంగా విడుదలైన సినిమాల్లో 54 శాతంగా నమోదైంది. ఇక ఆదాయానికి సంబంధించి భారత చిత్ర పరిశ్రమలో తమిళ చిత్ర పరిశ్రమ అత్యధికంగా 2,950 కోట్ల రూపాయల ఆదాయంతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాత తెలుగు సినీ పరిశ్రమ (టాలీవుడ్) 2,500 కోట్ల రూపాయల ఆదాయంతో రెండో స్థానంలో నిలిచింది. తదుపరి ఆదాయార్జనలో వరుసగా 1,570 కోట్ల రూపాయలతో కన్నడ చిత్ర పరిశ్రమ (శాండల్‌వుడ్), 816 కోట్ల రూపాయలతో మలయాళం చిత్ర పరిశ్రమ (మొల్లీవుడ్) ఉన్నాయి.

## గురుకులాల్లో 4,006 టిజిటి పోస్టులకు
# నేటి నుంచి దరఖాస్తులు
### బిసి గురుకులాల్లో అత్యధికంగా 2,379 పోస్టులు
### మే 27 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టీజీటీ) పోస్టుల భర్తీకి నేటి(శుక్రవారం) నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. రాష్ట్రంలోని బీసీ, ఎసీస, ఎస్టీ, మైనారిటీ, సాధారణ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 4006 టీజీటీ పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఈనెల 5న నోటిఫికేషన్ నంబర్ 09-2023ని జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం నుంచి టీజీటీ పోస్టుల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. మే 27 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు రిక్రూట్‌మెంట్ బోర్డు కన్వీనర్ డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. 4006 టీజీటీ పోస్టుల్లో అత్యధికంగా బీసీ గురుకులాల్లో 2379 పోస్టులున్నాయి. 4006 పోస్టుల్లో ఎస్సీ గురుకులాల్లో 728, ఎస్టీ గురుకులాల్లో 218, మైనారిటీ గురుకులాల్లో 594, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 87, బీసీ గురుకులాల్లో 2379 పోస్టులున్నాయి. పరీక్ష ఫీజు రూ. 1200 కాగా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు రూ. 600గా నిర్ణయించారు. టీజీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవల్సిన వారు రిక్రూట్‌మెంట్‌బోర్డులో తప్పకుండా వన్‌టైమ్ రిజిస్ట్రేషన్(ఓటీఆర్) చేసుకోవాలి. ఓటీఆర్ లేకుండా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదు.

# దండకారణ్యం వదిలి జనావాసంలోకి
### దశాబ్దకాలం తర్వాత మావోయిస్టు సిద్ధాంతాలు వదిలి
### భార్యతో కలిసి వరంగల్ పోలీసుల ఎదుట కానరనేని లొంగుబాటు
### వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**వరంగల్ క్రైం, ప్రభాతవార్త, ఏప్రిల్ 27:** నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన దంపతులు కాసరనేని రవికుమార్, మడివి సోమిడి లు దండాకారుణ్యం వదిలి జనవాసాల బాట పట్టారు. దశాబ్ద కాలం తర్వాత మావోయిష్టు సిద్ధాంతాలు నచ్చక నూతన జీవితానికి శ్రీకారం చుట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వీరి ప్రస్థానానికి గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఎదుట లొంగిపోయి స్వస్తిపలికారు. అననంతరం సిపి తెలిపిన వివరాల ప్రకారం కాసరనేని రవికుమార్ స్వగ్రామంలో పదవ తరగతి వరకు చదివి ఇంటర్ మొదటి సంవత్సరం మధ్యలోనే ఆపివేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రెడ్ యూనిమన్లో చేరాడు. కొద్ది రోజులకే కొత్తగూడెం కార్మిక సంఘం అధ్యక్షుడిగా పట్టణ విభాగం పి.డి.ఎస్.యు అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా సభ్యుడిగా పలు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడు.

2016 సంవత్సరంలో మావోయిస్టుల సిద్ధాంతాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీ సభ్యుడిగా చేరి చర్ల ఏరియా కమాండర్ గా 2017లో మావోయిస్టు పార్టీ మణుగూరు ఎల్.ఓ.ఎస్ ఏసియం మడవి సోమిడి అలియాస్ కల్పనను వివాహం చేసుకున్నాడు. వీరిరువురు మావోయిస్టు పార్టీ నాయకులు, దళ సభ్యులతో కల్సి ఛత్తీస్‌ఘడ్, ఖమ్మం సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులతో జరిగిన ఎదురు కాల్పులు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం, పోలీసు స్టేషన్లు, పోలీస్ పికెట్లు, పోలీసులు ప్రజాప్రతినిధులపై పాల్పడిన సంఘటనల్లో రవికుమార్ పై ఐదు లక్షలు మడివి సామిడి పై నాలుగు లక్షల రూపాయల రివార్డును ప్రకటించింది. ప్రస్తుత రోజుల్లో మావోయిస్టు పార్టీ సిద్దాంతాలు నచ్చకపోవడంతో పాటు, పార్టీపై ప్రజల నమ్మకం సన్నగిల్లడంతో కల్పి స్వేచ్ఛగా జీవనం గడపాలనే అలోచనతో ఈ మావోయిస్టు దంపతులు లొంగిపోవడం జరిగింది.

## యాసంగి మొక్కజొన్న
# కొనుగోలుకు సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి మార్కెటింగ్ సీజనులో మొక్కజొన్న కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తక్షణం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాసంగిలో దాదాపు 6.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగైంది. తద్వారా 17.37 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో మొక్కజొన్న సాగైంది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు 1,962 రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల అకాల వర్షాలకు పలు జిల్లాల్లో మక్క పంట కొంత దెబ్బతిన్న తరుణంలో ప్రభుత్వం కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పది మంది ప్రాణాలు తీసిన నిర్లక్ష్యం

- ముందుజాగ్రత్తలు తీసుకోకుండా పర్యటించారు
- వారం ముందే హెచ్చరికలు చేసిన మావోయిస్టులు
- ఇంటెలిజెన్స్ వైఫల్యం.. దంతెవాడ ఘటనలో తప్పిదాల ప్రభావం



**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్:** చత్తీస్‌గఢ్ దంతేవాడ జిల్లాలో మందుపాతర పేలుడు లో పది డిఆర్‌జీ పోలీసులు, ఒక డ్రైవర్ మృతి చెందిన ఘటనలో పోలీసుల వ్యూహంలో అనేక లోపాలు బయటకు వస్తున్నాయి. ముందు జాగ్రత్తలతో వ్యవహరించి ఉంటే ఇంతటి ప్రాణ నష్టం జరిగేది కాదని తెలుస్తోంది. పైగా సుమారు వారం రోజుల ముందుగానే మావోలు ప్రతీకారం తీర్చుకుంటామని, పోలీసులను మట్టుబెడతామని హెచ్చరికలు జారీ చేశారు. పోలీసులను అంతమొందించేందుకు పకడ్బందీగా వ్యవహరించడం పోలీసులను తమ ప్రాంతానికి రప్పించడం, మాటు వేసి మట్టుబెట్టడం మావోల వ్యూహంలో ఒక భాగం. ఇది కూంబింగ్ చేసే పోలీసులకు, ఇంటెలిజెన్స్ విభాగానికి స్పష్టంగా తెలుసు. గతంలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. ముఖ్యంగా కచ్చా రోడ్లపై శక్తివంతమైన మందుపాతరలను ఉంచి పేల్చడం మవోయిస్టలకు అతి సులుభమైన పని. దీనితో మావోలు సంచరించే ప్రాంతాల్లో తరచూ బాంబ్‌స్క్వాడ్ బృందాలు పర్యటించి మందుపాతరలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేస్తుంటారు. దంతెవాడ జిల్లా దర్భా ప్రాంతంలో మావోయిస్టలు సంచరిస్తున్నారని ఇంటెలిజెన్స్ విభాగానికి సమాచారం అందింది. దీనితో మంగళవారం సుమారు 200 మంది పోలీసులు దంతెవాడ నుంచి అక్కడికి బయలు దేరారు. బుధవారం ఉదయం సుమారు ఏడు గంటల ప్రాంతంలో అరన్ పూర్ కు ఏడు కి లో మీ టర్ల దూరంలోని న హాడీ గ్రామం వద్ద మావో యిస్టులకు, కూం బింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు కాల్పులు జరిగాయి. అనంతరం అక్కడి నుంచి కొంతమంది పోలీసులు వెనుదిరిగారు. పది వాహనాల్లో సుమారు 70 మంది పోలీసులు తిరిగి దంతెవాడకు బయలుదేరారు. అయితే ఇదంతా మావోయిస్టలు ఒక ప్రణాళికాబద్దమైన వ్యూహంతో వ్యవహరించి పోలీసులను అక్కడికి రప్పించారు. తిరుగు ప్రయాణంలో పది వాహనాలు వెళుతుండగా మూడవ వాహనం లక్ష్యంగా మావోయిస్టలు మందుపాతరను పేల్చారు. వ్యాన్ సుమారు పది అడుగులు పైకి లేచి తునాతునాకలై కిందకు పడింది. మందుపాతర ప్రభావానికి ఆ రోడ్డులో గొయ్యి ఏర్పడింది. వెనుక వస్తున్న వ్యానులోని పోలీసులు వెంటనే అప్రమత్తమై కాల్పులు ప్రారంభించారు. మావోల నుంచి కొద్దిసేపు కాల్పులు జరిగాయి. మందుపాతర పేలిన వ్యాన్‌లో ప్రయాణిస్తున్న డిఆర్‌జీ పోలీసులు పది మంది, డ్రైవర్ చనిపోయారు. సాధారణంగా మావోయిస్టుల కదలికలపై సమాచారం అందినప్పుడు ఇంటెలిజెన్స్ పోలీసులు అప్రమత్తమై నిర్థారించుకునే ప్రయత్నం చేస్తారు. మావోలు పోలీసులను మట్టుబెట్టడానికి ఇలాంటి సమాచారం పోలీసులకు ఏదో ఒక మార్గంలో చేరవేస్తారు. ఒకేసారి రెండు వందల మంది పోలీసు బలగాలు ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లినప్పుడు రోడ్డు మార్గాన్ని ముందుగానే పరీక్షిస్తారు. బాంబులను గుర్తించే స్క్వాడ్‌లు ముందుగా అక్కడికి చేరుకుంటాయి. రోడ్డు, కల్వర్టులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ముఖ్యంగా మావోల సమాచారం అందుకుని అక్కడికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ సమయంలో మావోయిస్టులు మాటు వేసి మట్టుబెట్టే అవకాశాలు అధికంగా ఉంటాయి. అయితే ఇలాంటి చర్యలను ఈసారి అధికారులు తీసుకోలేదని తెలుస్తోంది. గతంలో కూడా దంతెవాడలో సుమారు 21 మంది పోలీసులను మావోయిస్టులు ఇదే విధంగా ఎరవేసి మట్టుబెట్టారు. ఈ ఘటన తరువాత పోలీసులు అప్రమత్తతతో వ్యవహరించే వారు. అయితే ఈసారి ఎందుకు వ్యవహరించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో ఐటి విభాగం పాత్ర
# సిట్ దర్యాప్తుపై నివేదిక కోరండి
### గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కి వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సిప పేపర్ లీక్ స్కాంలో ఐటి విభాగం పాత్రపై సిట్ దర్యాప్తు ఎంత వరకు వచ్చిందో నివేదిక కోరాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గవర్నర్‌కు తమిళి సై సౌందర్‌రాజన్‌కు లేఖ రాసారు. నెలన్నరకు ముందే మీడియా సమావేశంలో చైర్మన్ జనార్థన్‌రెడ్డి ఐటి విభాగం పాత్ర ఉందని చెప్పారని, అయితే దీనిపై విచారణ ఎందుకు చేయడం లేదని? ఆ శాఖ ఎవరి ఆధీనంలో ఉందని ప్రశ్నించే ధైర్యం చేయ్యట్లేదన్నారు. ఇది ఖచ్చితంగా ఐటి శాఖ వైఫల్యమే అన్నారు. అందులో పనిచేస్తున్న కొందరు దురాశకు వేల విద్యార్థులు భవిత బలి అవుతుందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కుమారుడి నిర్వహణలో పనిచేసే శాఖలోని నేరస్తుల ఎవరో పట్టుకుని శిక్షించే ఆలోచనే లేదన్నారు. ఈ శాఖ జోలికి సిట్ వెళ్లనే లేదన్నారు. స్టోరేజీకి సంబంధించి వైఫల్యమే ఉందని, ఇలా అయితే అసలు డేటా యాక్సెస్ చేయడానికి అథటికేషన్, ఖచ్చితంగా రెగ్యులర్ ఆడిట్, చెక్స్ ఇవన్నీ అసలు జరుగుతున్నాయా లేదా అనే అనుమానం ప్రజలకు ఉందన్నారు. పేపర్ లీకులు సంగతి ఐటి విభాగం నిర్వహణలో ఉన్న ఇతర రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమాచారం భద్రత, ఇవన్నీ ప్రజానీకాన్ని కలవరపెడుతుందన్నారు. ఏ సర్కారు అయితే పేపర్ లీకు ఆరోపణలు ఎదుర్కొంటుందో, ఆ సర్కార్ విచారణ చేపడుతుందని, ఇందులో చిన్న వారిని పట్టుకుని, పెద్ద తలకాయలను తప్పించుకునే ప్రమాదం స్పష్టంగా కనబడుతుందన్నారు.

## ఆటోను ఢీకొన్న గూడ్స్ ట్రాలీ
# నలుగురు దుర్మరణం
### నిజామాబాద్‌లో ఘోర ప్రమాదం

**నిజామాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** నిజామాబాద్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. బోధన్ నుంచి నిజామబాద్ వెళుతున్న ఆటోను గూడ్స్ ట్రాలీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో వ్యక్తి మృతి చెందాడు. దీనితో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాలీ ఆటో డ్రైవర్ పరారయ్యాడు. మృతులు రెంజల్ మండలం జూపల్లివాసులుగా గుర్తించారు. వీరంతా భవన నిర్మాణ కార్మికులు. పనులు పూర్తి చేసుకుని ఇళ్లకు తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. నిజామాబాద్‌లోని అరసపల్లి బైపాస్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షాలతో 4.5 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

### 3.5 లక్షల ఎకరాల్లో వరికి నష్టం
### వ్యవసాయ శాఖ తాజా నివేదికలో వెల్లడి
### మరోపక్క కారు మబ్బులతో అన్నదాతల బెంబేలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారం రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానలు, అకాల వర్షాలు, ఈదురు గాలుల నేపథ్యంలో ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4.5 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లింది. ఇందులో ప్రధానంగా 3.5 లక్షల ఎకరాల్లో ఒక్క వరి పంట దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రూపొందించింది. దాదాపు ఆరు రోజులుగా రాష్ట్రంలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, పెద్ద ఎత్తున వడగండ్ల వానలు పడుతున్నాయి. దీంతో వరి, మామిడి, మొక్కజొన్న, నువ్వులు, పెసర, జొన్న, కూరగాయల తోటలకు భారీ నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోనే కేవలం నాలుగు రోజుల వర్షానికే 2 లక్షల 36 వేల 194 ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లగా తాజా నివేదిక ప్రకారం దీనికి అదనంగా మరో 2 లక్షల ఎకరాల్లో పంట దెబ్బతింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో జరిగిన పంట నష్టానికి సంబంధించి అత్యధికంగా జగిత్యాల జిల్లాలో అకాల వర్షాల ప్రభావం తీవ్రంగా చూపించింది.
దీని తర్వాత సూర్యాపేట్, కరీంనగర్, జనగామ, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పంటలకు జరిగిన నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. కాగా ఆకాశంలో కారుమబ్బులు, మేఘాలు కమ్ముకుంటే చాలు రైతులు బెంబేలెత్తుతున్నారు. పగలంతా ఎండలు, సాయంత్రం అయ్యేసరికి వర్షాలు పడుతుండటంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో ఎప్పుడు ఎక్కడ మబ్బులు పడతాయో, ఎప్పుడు వర్షం పడుతుందోనని కల వరపాటుకు గరవుతున్నారు.
రాగల మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటన రైతాంగంలో గుబులు పుట్టిస్తోంది. దాదాపు వారం రోజులుగా రాష్ట్రంలోని 27 జిల్లాల్లో అకాల వర్షాలు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు రైతులను దెబ్బతిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాసంగి సీజనులో 54 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, ప్రస్తుతం 75 శాతం పంట చేతికొచ్చినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి.

## గాంధీభవన్‌లో ఫ్రెండ్లీ పాలిటిక్స్ కరవు
### కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో ఫ్రెండ్లీ పాలిటిక్స్ కరువైందని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గతంలో ఫ్రెండ్లీ పాలిటిక్స్ ఎలా ఉండేదో ఇప్పుడు అలా లేవన్నారు. నేను ఎవరి పేర్లు తీసుకోదల్చుకోలేదన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఓటర్లకు సమాచారం ఉండాలనే ఆదేదనతో తెలియజేస్తున్నారనన్నారు. 2017లో రాహుల్‌గాంధీ సభ ఖర్చు అంతా నాదే అన్నారు. ఆ గుర్తింపు ఎక్కడికిపోయిందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర కర్నాటకలో ముగించుకుని మహబూబ్‌నగర్‌లో అడుగు పెట్టారని, ఆ తరువాత సంగారెడ్డిలో 25 కిలోమీటర్లు ముగించుకుని మహారాష్ట్రకు వెళ్లారని, సంగారెడ్డిలో భారీ ఎత్తున స్వాగతం పలికారని, ఈ ఖర్చు కూడా నాదేన్నారు. రాహుల్‌గాంధీ స్వయంగా తనను పిలిచా బాగా చేశారని అభినందించారన్నారు. ఇలాంటి వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ కోసం ఎలా వాడుకోవాలని ఇప్పుడున్న ఇన్‌చార్జ్‌లకు తెలుసుకోకపోవడం దురదృష్టకరం అన్నారు.


IN THE COURT OF SH. SACHIN JAIN, ADDL, DISTRICT JUDGE-02, Room No. 605, 6th Floor, Dwarka Courts Complex, Delhi
PC No: 21/2023
SANJEEV KUMAR MISHRA
Vs.
STATE AND ORS.
DOH: 04/07/2023
CITATION UNDER INDIAN SUCCESSION ACT, 1925
Whereas Petition U/S 372 of Indian Succession Act, 1925 for Grant letter of administration in respect of estate left by deceased Late Smt. Garima Mishra W/o Sh. Sanjeev Kumar Mishra, who died on 09/05/2021. Petition has been filed by the petitioner Sh. Sanjeev Kumar Mishra S/o Sh. Om Prakash Mishra R/o C - 202, Mahajan Shree CGHS, Plot No. 13, Sector 23, Dwarka, New Delhi. 110075 in respect of the immovable property mentioned below.
1. One property plot bearing no. 263/A admeasuring 300 Sq Yards, equivalent to 250.83 Sq. Mtrs in Sy. No. 66/Part. of Awesome Adda, situated at peerlapally Village, Jagadevpur Mandal, Siddipet District, Telangana, Gram Panchayat Peerlayapally with in following boundaries
North: 60 -0 wide road | South: Plot No. 260/ Part
East: Plot No. 263/B | West: Plot No. 262/B.
Whereas the case has been fixed for hearing on 04/07/2023 Notice is hereby given that any person having any interest in the Administration of the Estate of the said deceased may if he/she desires to appear in this court of the said 04/07/2023 and see the proceedings before the Grant of Probate (or for Letter of Administration).
Given under my hand and the seal of this court on this 15/04/2023.
(Sachin Jain) Addl. District Judge-02
Dwarka Courts Complex Delhi



hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA చట్టం, 2008 యొక్క విభాగము 15(3) క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నెం.11733/Plg.I(1)/2022, తేది: 03.04.2023)
HMDA చట్టం 2008 (2008 యొక్క చట్టం నెం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ G.O.Ms. నెం.288 MA & UD, తేది 03.04.2008 అనుమతి ప్రకారం కూకట్‌పల్లి జోన్ సెగ్మెంట్‌లో పూర్వపు HUDA ఏరియా మాస్టర్ ప్లాన్ ప్రకటనలో ఉద్దేశించబడిన భూ వినియోగానికి ఈ దిగువ పేర్కొన్న డ్రాఫ్ట్ వేరియేషన్ చేయడానికి ప్రతిపాదించడమైనది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల గ్రామం యొక్క సర్వే నెం.25/P & 26/P లోని 1591.98 చ.మీటర్లు (1904 చ.గజాలు) విస్తీర్ణ స్థలం, G.O.Ms. నెం.288 MA & UD, తేది 03.04.2008 ప్రకారం అనుమతి పొంది కూకట్‌పల్లి జోన్ సెగ్మెంట్‌లో ప్రకటించబడిన పూర్వపు HUDA ఏరియా మాస్టర్ ప్లాన్ ప్రకారం బహిరంగ స్పేస్ జోన్‌గా ఏదైతే ప్రస్తుతంలో గుర్తింపబడిందో అది ఇప్పుడు నివాస వినియోగ జోన్‌గా అధికారయుతంగా నిర్దేశించుటకు ప్రతిపాదింపబడింది. పై భూమి వివరాలు, వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉన్నాయి. సదరు ప్రతిపాదనలకు ఏ వ్యక్తీ లేదా సంస్థ నుండి అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడతాయి. ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి (15) పదిహేను రోజులలోగా వారు రాతపూర్వకంగా వారి అభ్యంతరాలు/సూచనలను MC, HMDA లేదా స్పెషల్ చీఫ్ సెక్రటరీ MA & UD విభాగం, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్‌కు దాఖలు చేయవచ్చును. సం/- మెట్రోపాలిటన్ కమిషనరు తరపున, HMDA
DIPR.No.902-PP/CL/Advt/1/2023-24, తేది: 27.04.2023


# దద్దరిల్లుతున్న దండకారణ్యం

- ఇక్కడ లొంగుబాట్లు .. అక్కడ బాంబుదాడులు
- ఎల్‌ఇడి ఘటనతో అప్రమత్తం అయిన కేంద్రం
- ప్రతీకార దాడులు తప్పవు.. వీర జవాన్లకు ఘన నివాళి
- పాల్గొన్న సిఎం భూపేష్ బాఘేల్

### దాడులు తప్పవు .. సిఎం భూపేష్‌బఘేల్

మావోయిస్టుల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటామని ఛత్తీస్‌ఘడ్ సీఎం బూపేష్ బఘేల్ అన్నారు. ఆరాన్‌పూర్ మృతులకు ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇటువంటి ఘటన జరగటం దురదృష్టకరమని,

**చర్ల, ప్రభాతవార్త:** ఏ మాత్రం ఏమరపాటు ఉన్న ఎరకు చిక్కాల్సిందే.. చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు భద్రతా బలగాల మధ్య సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధంలో పలుమార్లు మావోయిస్టులు వేస్తున్న ఎరలో పోలీసులు చిక్కి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. గత కొంతకాలంగా సాగుతున్న పోరులో అధిక శాతం భద్రతా బలగాలే సమిధలు అవుతున్నారు. కూబింగ్‌కు వెళ్లిన పోలీసులను ముందుగానే పసిగట్టిన మావోయిస్టులు వారు వచ్చే మార్గంలో భారీ శక్తివంతమైన మందుపాతర అమర్చి 11 మందిని బలితీసుకున్నారు. దీంతో యావత్తు దేశం ఒక్క సారిగా ఉలిక్కిపాటుకు గురైంది. భద్రతా బలగాలపై దాడులు చేస్తామని ముందస్తుగానే హెచ్చరికలను పోలీసులు పట్టించుకోకుండా ప్రణాళిక లేకపోవడంతోనే ఇటువంటి ఘటన జరిగి ఉంటుందని సర్వత్రా బావన. ఘటన జరిగిన వెంటనే సీఎం బూపేష్ బఘాల్ ఘాటుగానే స్పందించారు. మావోలకు తగిన గుణపాఠం తప్పదని దాడులను ఉధృతం చేస్తామనడంతో దండకారణ్యంలో యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి.
రాష్ట్రంలో మావోయిస్టుల కట్టడికి పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలు ఇక్కడ సత్ఫలితాలను ఇస్తున్నాయి. గత కొంతకాలంగా మావోయిస్టు కార్యకలాపాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. అడపాదడపా కార్యకలాపాలు తప్ప పెద్ద సంఘటనలు జరిగిన దాఖలాలులేవు. వరస లొంగుబాట్లతో మావోయిస్టులపై పోలీసులు పైచేయి సాధిస్తున్నారు. అందుకు ఇటీవల చోటుచేసుకుంటున్న వరస సంఘటనలే నిదర్శనం. తాజాగా మావోయిస్టు నేత కాసరనేని రవి ఆలియాస్ గుంటూరు రవి లొంగిపోయారు. లొంగిపోయినవారిపై తొమ్మిది లక్షల రివార్డు ఉంది. పోలీసులు అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో పాటు కొరియర్ వ్యవస్థను బలోపేతం చేయడంతో సాధ్యం అవుతుంది. ఛత్తీస్‌ఘడ్‌లో లోన్ వర్రా వంటి కార్యక్రమం చేపట్టినా పెద్దగా ఫలితాలు ఇవ్వడం లేదు.



వీరజవాన్ అంతిమయాత్రలో పాల్గొన్న సిఎం భూపేష్‌బాఘేల్

మళ్ళీ ఇలా జరగకుండా చూసుకుంటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం తో ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల ఉనికి లేకుండా చూస్తామని అన్నారు.

### ప్రజలపై దాడికి నిరసన అరాన్‌పూర్ ఘటన

దండకారణ్యంలో ముఖ్యక్తమైన, విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని అందులో భాగంగానే మావోయిస్టులపై ఈ యుద్ధం సాగిస్తుందని దర్భా డివిజన్ కార్యదర్శి సోమనాథ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలపై సాగిస్తున్న అణగారిక దాడులకు ప్రతిస్పందనగా మాత్రమే అరాన్‌పూర్ ప్రతిఘటన చర్య అని అన్నారు. ఈ దాడిలో పాల్గొన్న పీఎల్‌జీఏ యోధులకు విప్లవ వందనాలని తెలిపారు. ఘటనలో 11 మంది డీఆర్జీ జవాన్‌లు చనిపోగా .. పలువురు పోలీసులు సైతం గాయపడినట్లు తెలిపారు.


BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I, HYDERABAD
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad
O.A.10/2023
Between
M/s. City Union Bank Ltd.,
Rep. by its Branch Manager ... Applicant
Vs
M/s. Vigneswara Transport and Others .... Defendants
To
D2. Sri. Nachu Kamaraju, S/o. Muthu, H.No.9-20/D, Krishna Nagar, TV Gardens, Bommakal, Karim Nagar, Hyderabad - 505001.
D3. Smt. Madhammal .K, W/o. Nachu Kamaraju, H.No.9-20/D, Krishna Nagar, TV Gardens, Bommakal, Karim Nagar, Hyderabad - 505001. .... Defendants
SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23(VIII) OF DRT (PROCEDURE) RULES, 1993
Take Notice that the Applicant has instituted the above application under section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above named Defendants for Recovery of Rs.1,29,38,214/- ( Rupees One Crore Twenty Nine Lakh Thirty Eight Thousand Two Hundred and Fourteen only) together with current and future interest, costs and for other reliefs.
The above mentioned Defendants are therefore hereby directed to appear before the Tribunal in person or through an advocate or duly authorized agent in support of his defense to show cause on 11-05-2023 at 10.30 a.m. as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 17th day of April 2023.
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-I,
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad.

వార్త

పనిలో మునిగిపోయిన వారికి బాధలకు సమయం ఉండదు.

-విలియం బ్లేక్

# జలవివాదాలు సృష్టించకండి!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం, పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనరాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి. కీలక పదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుగానో లేక కావాలనో పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహాకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలక విషయాల్లో ఎంతో దూరదృష్టితో ఆలోచించి అనేక స్థాయిల్లో చర్చించి సమగ్ర అధ్యయనం చేసి భవిష్యత్తులో రాబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకునేవారు. ముఖ్యంగా నీటి వివాదాల విషయంలో అంతులేని జాప్యానికి అవకాశమిచ్చినా నిర్ణయాలు కొంతమేరకైనా సామరస్యంగా ఉండేలా చూసుకునేవారు. మిగతా విషయాలు ఎలావున్నా నీటి సమస్య పరిష్కరించడంలో కేంద్రపెద్దలు ఎంతో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉంది. అందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. కావేరినది జలాల విషయంలో కర్ణాటక, తమిళనాడు మధ్య జరిగిన, జరుగుతున్న వివాదాలు ప్రజల మధ్య పెరిగిన విద్వేషాలాగ్ని రగులుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ విభేదాలు పొడచూపే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా పోలవరం డ్యామ్ ఎత్తు విషయంలోనో, ముంపు విషయంలోనో అభ్యంతరాల పరంపర కొనసాగుతూనే ఉంది. పోలవరం ఏ ముహూర్తాన ప్రారంభించారోకానీ అడ్డంకుల మీద అడ్డంకులు వస్తున్నాయి. ఇప్పటికీ అది ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి ఎగువనున్న రాష్ట్రాలు ఎప్పటికప్పుడు దానికి మోకాలొడ్డేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. ఏదిఏమైనా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి సాగునీరు, తాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ప్రపంచంలో కనీవినీ ఎరుగని రీతిలో శ్రీరాంసాగర్ డ్యామ్ మధ్యలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మించిన మరాఠీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందనే చెప్పొచ్చు. అప్పుడు ఎందరు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా నిర్మాణాన్ని ఆపలేకపోయారు. వాస్తవంగా చూసినా తెలుగు రాష్ట్రాల్లో చిన్న, పెద్ద కలిపి నాలుగు వందల నదులకుపైగా పొంగిపొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల్లో బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులున్నారు. ఇన్నేళ్లుగా బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు సఫలంకాలేదని చెప్పక తప్పదు. ఇప్పుడు తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు మిషన్ భగీరథకూడా భూగర్భజలాలు పెరగడానికి ఎంతో ఉపయోగపడుతున్నది. గతంలో ఈ పార్టీ, ఆపార్టీ అని లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారని పిస్తున్నది. దీనికితోడు ఆనాటి పాలకుల పక్షపాతం, అవగాహనరాహిత్యం కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్నిప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. ఇందులో ముఖ్యంగారాయలసీమ, తెలంగాణతోపాటు ఆంధ్రలోని కొన్ని ఎగువప్రాంతాలు కూడా ఉన్నాయి. ఇప్పటికీ కరవు, దుర్భిక్షం, వలసలు, ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఆయా ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతిపెద్ద నీటి వనరులు అయిన కృష్ణా, గోదావరి నదులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా, బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తంచిందించి పంటలను పండించేశ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యం లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. నేటికీ యేటాలక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు కళ్లముందే సముద్రం పాలవుతున్నది. ఇంకొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అల్లాడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని మొత్తం దాదాపు నాలుగుకోట్ల ఎకరాల సాగుభూమిలో సగానికి కూడా నీరు అందించలేకపోతున్నారు. ఇందులో చాలా వ్యత్యాసాలున్నాయి. కొన్నిజిల్లాల్లో సాగుభూమిలో ఇరవై శాతానికే నీరు అందుతుంటే మరికొన్ని జిల్లాల్లో అరవై ఐదు శాతానికిపైగా నీరు అందిస్తున్నారు. దీనికితోడు ఒకనాడు వ్యవసాయరంగంలో అత్యంతప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. వరదల్లో తెగిపోయిన ఈ చిన్ననీటి వనరులకు మరమ్మతులు లేక పూడ్చేవారు లేక మరికొన్ని సాగు కోసమో, లేక ఇళ్ల పట్టాలకోసమో ఆక్రమణలకుగురై వేలాది చిన్ననీటి వనరులు కన్పించకుండాపోయాయి. రాష్ట్ర చరిత్రను పరిశీలించినా చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాతవచ్చిన విజయనగరాధీశులు శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రపీఠం వేశారు. వర్షపు నీరును వృధాగా పోనీయకుండా భౌగోళికంగా ఒక క్రమ పద్ధతిద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న నీటికుంటలను ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగుద్వారా నీటిని మరొక కుంటలోనికి ఇలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసుకొని చిన్న, పెద్ద చెరువులు నిర్మించారు. వర్షపునీటితోపాటు నదుల ద్వారా వస్తున్న నీటిని సముద్రంపాలు కాకుండా వినియోగంలోకి తెచ్చుకుంటే తెలుగురాష్ట్రాలను సస్యశ్యామలం చేయొచ్చు. నీటి విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. అన్నిప్రాంతాలకు న్యాయంజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి నీటివివాదాన్ని ఎగదోయడం ఏమాత్రం న్యాయం కాదు. నీటి చిచ్చురగిలితే ఆ తర్వాత దాన్ని ఆపడం ఎవరితరం కాదు.

> ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

> ఒక నిర్ణయం తీసుకొని అమలు జరపడం ప్రారంభించాక, బాధ్యతను గురించి పూర్తిగా విస్మరించి, ఫలితంపై నిమగ్నమవటమే నాయకుని లక్షణం.



విలియం జేమ్స్

## ప్రజావాక్కు



### అడ్డంకులు సబబు కాదు!

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత సభలకు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు అడ్డంకులు సృష్టించడం, రాళ్లు రువ్వడం తగదు. 175 అసెంబ్లీ స్థానాలకు 175 గెలుస్తామని ఢంకా బజాయించి చెబుతున్నారు. అలాగే 25 లోక్‌సభ స్థానాలు గెలుస్తామని ఒక సర్వే రిపోర్టు వదిలారు. ఇంకా అడ్డంకులు సృష్టిస్తున్నారంటే ప్రజల మద్దతు లేక నిరాశ, నిస్పృహలకు లోనై చేస్తున్న అరాచకంగా భావించాలి. ఇవే పోకడలు కొనసాగితే మొత్తం సీన్ రివర్స్ అయ్యే ప్రమాదముంది. ఐపాక్ బృందం కూడా పరిస్థితి ఆందోళనకరంగాఉందన్న సంకేతాలు ఇవ్వడం అధినేతకు కునుకు లేకుండా చేస్తున్నాయన్న కథనాలు వింటున్నాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఓటమిపై సమీక్షించుకుంటామన్న పాలకపక్ష నేతలు రోడ్ల మీద చొక్కాలు విప్పి వీరంగం వేయడం విచిత్రంగా ఉంది. ఇలాంటి వెకిలి చేష్టలతో గ్రాఫ్ రోజు రోజుకీ పడిపోతున్నది. అదే వాస్తవం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జనాభా భారమా? బహుమానమా?

ఐక్యరాజ్యసమితి రిపోర్టు ప్రకారం ఈయేడాది జులై నాటికి భారత్ ప్రపంచ జనాభాలో ప్రథమస్థానం పొందనుంది. ఇంతవరకూ 148కోట్ల జనాభాతో మొదటిస్థానంలో ఉన్న చైనాను పక్కకునెట్టి తానే నెంబర్ వన్‌గా నిలవబోతుంది. గతంలో ఉన్న అంచనాల మేరకు మరికొన్నేళ్లలో సాధించవలసిన రికార్డుని ముందుగానే సాధిస్తుంది. కొన్ని శతాబ్దాలుగాచైనా కొనసాగిస్తున్న స్థానాన్ని మనదేశం ఆక్రమించబోతుంది. అయితే ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకొనేలాప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరంఉంది. చైనా అమలు చేసిన విధానాల వలన వాళ్ల జనాభా పెరుగుదల మందగించింది. అధిక జనాబా అందిపుచ్చుకుంటే అద్భుత అవకాశం. జారవిడుచుకుంటే అంతులేని భారం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దళితబంధుకు ప్రాధాన్యత ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలోని దళిత విద్యావంతులకు దళితబంధు పథకంలో ఉన్నత విద్యలను అభ్యసించేలా, నిరుద్యోగులుగా ఉన్న విద్యావంతులను, వికలాంగులకు ఈ పథకంలో ప్రాధాన్యత కల్పించాలి. దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి. ఉపాధి అవకాశాలలో వయోపరిమితి దాటుతున్న నిరుద్యోగ దళిత విద్యావంతులను గుర్తించి ఉపాధి కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### కనుమరుగవుతున్న జీవజాలం

అభివృద్ధి పేరుతో మనిషి చేపడుతున్న వివిధ కార్యకలాపాల వల్ల భూమిపై ప్రతి సంవత్సరం 4.7 మిలియన్ హెక్టార్ల అడవులు కనుమరుగవుతున్నాయి. దీనివల్ల 10లక్షల రకాల జంతు, వృక్ష జాతులు అంతం అంచున నిలబడ్డాయి. 1970-2016 మధ్య 68శాతం క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచర జీవజాతులు క్షీణించాయి. మరోవైపు అటవీ జంతువుల వ్యాపారం పెరిగింది. ఆహారం, వ్యాపారం కోసం అడవి జంతువుల్ని వాడటం వల్ల కొన్ని రకాల వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సోకుతున్నాయి. మొక్కలు పెంచడం, కాలుష్యాన్నితగ్గించడం పర్యావరణాన్ని కాపాడుకోవడమే మన లక్ష్యం.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### మార్పు రావాలి

అపార్ట్‌మెంట్‌లో అన్ని వర్గాలవారు నివసిస్తూఉంటారు. కాబట్టి అపార్ట్‌మెంట్ మనది అనే భావన అందరిలో కలగాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఈర్ష్యా, ద్వేషభావాలు వీడి సందర్భోచితంగా మాట్లాడుకోవాలి. సొంత నిర్ణయాలు తీసుకోకుండా ఏ విషయమైన అందరితోచర్చించి, నిర్ణయం తీసుకుంటే ఏ సమస్య రాదు. నెలనెలా మెయింటెనెన్స్ అమౌంట్ ఎంత వసూలు అయింది. ఎంత ఖర్చుచేసింది వివరంగా నోటీస్ బోర్డులో పొందుపరచడం ఉత్తమ లక్షణం. ప్రతినెల మీటింగ్ పెట్టి ఏమైనా సమస్యలుంటే అడిగి తెలుసుకొని పరిష్కరించుకోవాలి. అంతేకాని ఎందుకు మీటింగ్ పెట్టాలి. నోటీస్ బోర్డులో వివరాలు ఎందుకు తెలపాలి. ఖర్చు అయిన వివరాలు అందరికీ ఎందుకు చెప్పాలి అని మూర్ఖంగా ప్రవర్తించకూడదు. అపార్ట్‌మెంట్ ఒకరిదికాదు. అందులో నివసించే వారందరికీ సమాన హక్కు ఉంటుందనే విషయం మర్చిపోకూడదు.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

### బైజూస్‌తో కలిగిన ప్రయోజనం ఏమిటి?

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన కోసం రాష్ట్రప్రభుత్వం రూ.500కోట్లు వెచ్చించి విద్యార్థులకు టాబ్‌లు ఇవ్వడం జరిగింది. బైజూస్ సంస్థ వారి పాఠ్యాంశాలకు ప్రభుత్వం ఎంత చెల్లించిందో తెలియదు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆసంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని అర్థాంతరంగా రద్దు చేసుకుంది. విద్యార్థులకు ఇచ్చిన టాబ్‌లు సాంకేతిక సమస్యలతోఎందుకూ పనికిరాకుండాపోయాయి. మరి పెట్టిన ఖర్చు వలన విద్యార్థులకు ఏమైనా ప్రయోజనం కలిగిందా. లేదంటే ప్రత్యామ్నాయం ఏమైనా ఆలోచించారా? రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వివరణ ఇవ్వాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సప్తవ్యసన సంక్షోభాన్ని నివారించండి!

**పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్లు వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం.**



మేకిరి దామోదర్

ఏ కాలంలోని మనిషి అయినా దుర్వ్యసనాలకులోనైతే జీవితంలో బాగుపడలేదు. మనిషి జీవన వేగంలో అధిక సంపాదన, పేరు ప్రతిష్టలు లాంటి అనర్థక స్వార్థపు పోటీలో పడిపోయాడు. అవి సాధించడంలో విఫలమై ఒత్తిళ్లకు లోనవుతున్నాడు. ఆ తరువాత వ్యసనాలకు బానిసవుతున్నాడు. అలా కృంగిన మనసును సాంత్వన పరచుకోలేక బలవన్మరణాలు, ఆత్మహత్యలు ఈ దేశంలో పెచ్చరిల్లుతున్నాయి. ఇది చివరికి జాతీయ సంక్షోభానికి దారితీస్తుందా! అనిపిస్తుంది. ఇలా వ్యసనాల బారినపడిన వారు వాటి నుండి బయటపడాలని తపన పడుతుంటారు. కొత్తవారు ఈ వ్యసనాల వైపు ఆకర్షితులవుతుంటారు. ఏదో తెలియని కొత్త లోకంలో విహరించాలనో, క్షణిక సుఖాల కోసమో అందమైన భ్రమల వలయంలో రకరకాల అపోహాలలో కొందరు వ్యసనపరులవుతున్నారు. ఇందులో రాజు, పేదనే తేడా లేదు. వెలుగుతున్న సిగరెట్‌కు రెండో చివర ఒక మూర్ఖుడు ఉంటాడు. అన్న ఆంగ్ల సామెత ఈ సప్తవ్యసనాల అన్నింటికి వర్తిస్తుంది. ఆ సప్తవ్యసనాలు పరస్త్రీ వ్యామోహం. పూర్వం, వర్తమానం అనే తేడా లేకుండా కాలమేదైనా మనిషిని అధఃపాతాళానికి తొక్కేసే వ్యసనం ఇది. ఈ వ్యసనంలో నాడు కథల్లో రావణాసురుడు, దుర్యోధనుడు లాంటి వారు బలికాక తప్పలేదు. నేడు ఆధునిక కాలంలో కూడా పైశాచికంగా మృగాళ్ల ర్యాగింగ్ విష సంస్కృతి, ప్రేమల పేరుతో అమానవీయ ఘటనలు, వికృత చేష్టలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. పరస్త్రీ వ్యామోహంలో పడివిలువలు, నైతికత బంధాలు, సంబంధాలు కనుమరుగైపోతున్నాయి. దేశం, రాష్ట్రం పరువు తీస్తున్నారు. కాలం మారినా ఈ విషయంలో మార్పు రాకపోగా స్త్రీని వ్యాపార వస్తువుగా మార్చి అంగడి సరుకుగా చేస్తున్నారు. పబ్బులు, క్లబ్బుల పేరుతో విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఇలా రూపాంతరం చెందిన అనేక విధాలుగా స్త్రీని ఆట వస్తువుని చేసిన విష సంస్కృతి నానాటికీ దిగజారిపోతుంది. కాలం ఏదైనా ఈ సృష్టికి మూలమైన అమ్మను, అమ్మాయిలను కాపాడుకోవడం కోసం సమాజం యావత్తు అనాగరిక విధానాలకు, ఉన్మాద విషసంస్కృతికి చరమగీతం పాడాల్సిన తక్షణ అవసరం ఏర్పడింది. ఇక మద్యపానం ఇది మామూలుగా ఉన్నప్పుడు మాటపెగలని, మాట్లాడని మనుషులు మద్యం కడుపులో పడగానే మహా వక్తలైపోతారు. సూక్తులు వల్లించే ప్రబోధకులుగా మారిపోతుంటారు. అంతేకాదండి ఎంతటి ఘనకార్యన్నైనా నిర్వహించడానికి మత్తులో పూనుకుంటారు. నేడు జరుగుతున్న ఘోరాలకు, నేరాలకు, దుర్మార్గాలకు, వికృత చేష్టలకు మద్యమే కారణం. పూర్వకాలంలో రాజులు యుద్ధానికి వెళ్లేవేళ పౌరుషాగ్ని రగిలించడానికి మద్యపానం సేవించేవారు. నాడు దానిని 'వీర పాణం- సురాపాణం' అనేవారు. ఆనాడు మదన కథనానికి సైతం మద్యపానం సేవించారట. నాటి మద్యపానం సేవించడం లాంటి మూఢవిశ్వాసాలు పోకపోగా, అవి రూపాంతరం చెంది అన్ని అరిష్టాలకు, దుర్మార్గాలకు కారణభూతమవుతున్నాయి. నేటి ప్రజాపాలనకు మద్య ఆదాయమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. జనం ఆరోగ్యం గాలికి వదిలేశారు. అనారోగ్య భారతాన్ని చూడబోతున్నాం. ఈ మద్యపానం మూలంగా సమాజం, భావితరం రోగగ్రస్తంగా మారబోతుందనే స్పృహని కోల్పోతున్న విధానాల నుండిమనం మరాల్సి ఉంది. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాల్సి ఉంది. ఇక కోపం గురించి అయితే కఠినంగా, పరుషంగా మాట్లాడే వారు పూర్వంలో చాలా తక్కువగా ఉండే వారు. అంటే వేళ్లమీద లెక్కపెట్టే వాళ్లే ఉండేవారు. నేడు వాళ్లు ఎక్కువైపోయారు. కోపం కొందరికి ముక్కుమీదనే ఉంటుంది. మనిషికి కోపం శత్రువు కన్నా ప్రమాదకరమైనది. కోపం ఎందరో శత్రువులను తెచ్చిపెడుతుంది. ఎన్నో అనర్థాలకు కారణమవుతుంది. కాబట్టి



తగిన కారణం ఉంటేనే కోపాన్ని ప్రదర్శించాలి. మొత్తంగా జాతి ప్రయోజనాలను ఆశించి కోపం కనపరచవచ్చు. ఆగ్రహం, కోపం ప్రదర్శించడానికి కొన్ని మెతకకోపపు పద్ధతులు గాంధీజీస్వాతంత్ర్య పోరాటంలో ప్రదర్శించారు. సత్యాగ్రహం, మౌనపోరాటం, నిరాహారదీక్ష, సహాయ నిరాకరణలాంటివి. ఇవి వ్యక్తులకు, సమాజానికి మేలు చేస్తాయి. కోపం వ్యక్తిగతం కాకూడదు. సమాజ హితానికి తోడ్పడాలి. వ్యక్తిగతమైతే మాత్రం కోపం శాపమే. శత్రువే ఎలా అంటే చీటికి మాటికి అనవసరంగా కోపాన్ని ప్రదర్శించడం అనేది మనం విషం తాగుతూ ఎదుటివారిని చావాలని శాపనార్థాలు పెట్టడం లాంటిది. ఎవరిపైనైనా విసరడానికి ఎర్రగా కాలే నిప్పుకణికలను మన చేతిలోకి తీసుకోవడం లాంటిదే. నేడు వ్యక్తుల నుండి రాజకీయ అధినేతలవరకు ఎంత కఠినంగా, ఎంత పరుషంగా మాట్లాడితే అంత పేరుప్రతిష్టలుగా భావించేవారు. ఇలాంటి వారు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నారు. ఇది చాలా ప్రమాదకర పరిణామని సమాజం గుర్తించి నడుచుకోవాలి. బాధ్యులు విలువల కోసం నైతికత కోసం సమాజంలో వ్యవహరించాల్సిన బాధ్యతలను విస్మరించరాదు. ఇక ధనం ఇది పూర్వం ధనాన్ని రాజులు వారి పాలన, ప్రాభవం, వ్యసనాలు, విలాసాలకోసం పన్నుల రూపంలో వసూలు చేసి కొందరు దుర్వినియోగపరిచేవారు. ఇంకొందరు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేసిన వారున్నారు. అందుకే ఓ సామెత జననానుడిలో ఉంది. 'రాజుల సొమ్ము రాళ్లపాలు' అని అంటారు. నేడు కూడా 'ధనం మూలం ఇదం జగత్' అంటారు. డబ్బుంటే ఏమైనా చేయగలం. ఏదైనా సాధించగలమనే దురాశ కాలాలు మారినా రెట్టింపు అవుతుంది తప్ప తగ్గడం లేదు. ధనాన్ని సంపాదించడం కోసం పాలకులు ఎన్నో అడ్డదారులు వెతుక్కుంటున్నారు. ధనం మనిషి జీవించడానికి కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఉంటే చాలదా! ఆ విజ్ఞత కొరవడింది. అంతేకాదు ధనం కోసం సమాజంలో ఘోరాలు, నేరాలు, హత్యలు, అరాచకాలకు ధనం, మద్యమే ప్రధాన కారణం అవుతున్నాయి. పాలకులు అధికార పీఠంకోసం అవినీతి అడ్డదారుల్లో ధనాన్ని పోగు చేసుకొని దాచుకొని ఎన్నికలవేళ ఓట్ల కోసం పప్పుబెల్లాల్లా ఫలహారంలా జనానికి పంచి అధికారాన్ని చేపడుతున్నారు. ధనవ్యామోహంలో పడిన వారెవరైనా చివరి దశలో నీ వెంట ధనం రాదు, మంచిని మాత్రమే పెంచుకోవాలనే స్పృహతో వ్యవహరించాల్సి ఉంది. ఇలా సప్త వ్యసనాలలో ఈ ప్రధానమైన నాలుగింటితోపాటు జూదం, వేట, దండన లాంటి వ్యసనాలకు కూడా పాలకులు, పాలితులు లోనవ్వకుండా ఉండే విధానాలు రావాలి. జూదం బారిన పడిన వారి ధర్మరాజు రాజ్యాన్ని కుటుంబాన్ని కోల్పోయి అరణ్యాల పాలైనారు. అలాగే నేటి సమాజంలో పేకాట, కారు రేసులు, గుర్రపు పందేల లాంటి మొదలగు వ్యసనాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి మూలంగా సమాజం ఎన్నో అవస్థల పాలవుతుంది. అలాగే వేట, పూర్వం రాజులు వేటకు వెళ్లి క్రూర మృగాల బారి నుండి ప్రజలను కాపాడేవారు. నాడు అది వినోద వ్యసనం. కానీ నేడు ఈ వేట వ్యసనంలో పడిన ఉన్నత వర్గాలవారు వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు. అలా జంతువులను వేటాడి ఆహారంగా జింక మాంసాన్ని, హోదా, గౌరవంకోసం పులి చర్మా లు, గోళ్లు, ఏనుగు దంతాల వగైరా చట్ట వ్యతిరేక చర్యల్లో శిక్షలు అనుభవించిన పెద్దలున్నారు. ఆధునిక కాలంలోనూ ఇంత అనాగరిక పద్ధతులు అవసరమా? దండన పూర్వం రాజులకు రాజులకు మధ్య సామ్రాజ్యకాంక్షతో యుద్ధాలు జరిగేవి. కఠిన దండనలు ఉండేవి. అమానవీయంగా దండనలు విధించేవారు. నేడు ఎవరి మీద అయిన ఏమైనా కక్ష ఉంటే దాన్ని తీర్చుకోవడానికి అనేక పద్ధతులు పాలకులు పాటిస్తున్నారు. పాలక మిత్ర, ప్రతిపక్షాలు, వైరిపక్షాలు అన్న విభజన రేఖలు గీసి దుర్మార్గపు విధానాలను అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా దేశాల మధ్య సామ్రాజ్య కాంక్ష పెరిగిపోతుంది. దేశీయంగా పాలకులు, ప్రతిపక్షాలు వైరిపక్షాలుమధ్య కక్షసాధింపు చర్యలకు రూపాంతరం చెందిన దండనలు, శిక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలితులైనా, పాలకులైనా సప్త దుర్వ్యసనాలకు లోనైతే అశాంతి, అంధకారమే. అలాంటి సమాజం బాగుపడదు. ఈ సప్తవ్యసనాల బారిన పడిన రైతులు, కూలీలు, స్త్రీలు, గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులు మొదలగు వర్గాలు ఆత్మహత్యలు, హత్యలు మానసిక రుగ్మతలు, ఆర్థిక నష్టాలు, ఒత్తిళ్లు వగైరావాటికి లోనవుతున్నారు. వారిసంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. వీరికి మానసిక స్వస్థతచేకూర్చే నిపుణులను, పాలన విధానాలను వెంటనే చేపట్టి ఈ జాతీయ సంక్షోభానికి చరమగీతం పాడాలి. అప్పుడే ఈ దేశం రాష్ట్రం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా మనుగడ సాగిస్తాయి. దీనికి పాలకులు పాలితుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం. ●

# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత పెరగాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

ప్రభుత్వ ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రభుత్వంపై కొత్తగా ఆర్థిక భారంపడని డిమాండ్లనైనా ఆమోదిస్తే మంచిది. ఒకటో తారీఖులోపు ఉద్యోగులకు జీతభత్యాలచెల్లింపు, పీఆర్సీ బకాయిలు, ప్రావిడెంట్ ఫండ్‌లోన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి న్యాయ సమ్మతమైన వాటిని అమలు చేయాలి. పీత కష్టాలు పీతవి, సీతకష్టాలు సీతవి అన్న సామెతలా ఎవరి ఆర్థిక ఇబ్బందులు వారికి ఉంటాయి. రాష్ట్ర విభజనవేళ అశాస్త్రీయ రీతిలో పెంచి, ఇప్పుడు రిటైర్మెంట్ ప్రయోజనాలను అందించడంలో సాకులు వెతకడం భావ్యంకాదు. గత ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలను కూడా గౌరవించాలి. లేకపోతే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుంది. ఇక పాత పెన్షన్‌స్కీమ్ వంటి క్లిష్టమైన అంశాలపై ఇచ్చిపుచ్చుకునే వైఖరితో పరిష్కరించుకోవాలి. రాష్ట్ర విభజన పిమ్మట రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటాపోటీగా ఇతర రాష్ట్రాల కంటే ఉద్యోగుల వేతనాలను అధికంగానే పెంచాయి. ఫలితంగా పెన్షన్ల భారం కూడా భారీగా పెరిగిపోతుంది. ఉదాహరణకు పాతికవేల రూపాయల చిరుద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత కూడా పెరుగుతున్న కరవు భత్యాలు, పీఆర్సీల వలన యాభైవేల రూపాయల పెన్షన్ పొందే వింత స్థితి వచ్చింది. సర్వీసులో ఉండి నిధులునిర్వహిస్తున్న కాలంలో తక్కువ జీతాలు, రిటైరైన పిమ్మట రెట్టింపు జీతాలు ఇవ్వడం సహేతకం కాదు. ఇక సాధ్యం కాకపోవచ్చు. వేతన ఒప్పందాల్లో పెరిగిపోతున్న పర్సంటేజ్ విధానంతోనే ఈస్థితివచ్చింది. గతంలో ఇతర రంగాల్లో వలెనే ప్రభుత్వ ఉద్యోగులకుకూడా జీతాలు సాదాసీదాగానే ఉండేవి. అప్పుడు సమాజంలో ఉన్నత, వ్యాపార వర్గాలు నాలుగైదు ఎకరాలున్న రైతు కుటుంబీకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆసక్తి చూపేవారుకాదు. ఇక బంట్రోతు, పోలీసు వంటి ఉద్యోగాలకు పెద్దపోటీ ఉండేది కాదు. నేడు ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఆ ఉద్యోగాలకు ఎగబడే దుస్థితి వచ్చింది. ఆనాడు కొద్ది జీతాలతో బతుకులు వెళ్లబుచ్చుతున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రశాంత జీవనం గడపడానికి రిటైరైన పిమ్మటజీతంలో సగంపెన్షన్‌గా ఇచ్చేవారు. స్వాతంత్ర్యం సాధించిన పిమ్మట ప్రభుత్వాలు వేతన కమిటీల సిఫార్సులతో ఉద్యోగుల జీతం, కరవు భత్యం వంటివి తరచూ పెంచుతూ స్వామికార్యం, స్వకార్యం అన్నట్లు మంత్రుల, ప్రజాప్రతినిధుల జీతభత్యాలు, పెన్షన్ సౌకర్యాలు కూడా ఉదారంగా పెంచుకుపోతుంటే ప్రభుత్వంపై జీతాలు, పెన్షన్ల భారం, భారీగా పెరుగుతుంది. ప్రభుత్వరంగ సంస్థల్లో, ఇతర రంగాల్లో పదవీ విరమణ చేసి ఎటువంటి పెన్షన్ సౌకర్యాలు లేని వారు ఎందరో ఉన్నారు. ఇక అసంఘటిత రంగంలోని రైతులు, రైతుకూలీలు, కార్మికుల వంటి వారికి ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్యపు పెన్షనే దిక్కు. ధరలు పెరిగినప్పుడల్లా వారికి కూడా జీవన వ్యయం పెరిగిపోతుంది కదా. ప్రభుత్వంపై భారంఅంటే మంత్రుల, అధికారుల సొంత సొమ్ము కాదు. పన్నుల రూపంలో మళ్లీ ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే మన రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు, పన్నుల భారం ప్రజానీకం భరించలేని తారాస్థాయికి చేరాయి. అసలు ఇది ప్రభుత్వం, ఉద్యోగులు మాత్రమే కాదు, ప్రజలసమస్యలు కూడా. ఇటువంటి వాటిపై మన ప్రతిపక్షాలు సమగ్రంగా చర్చించుకోకుండా, సంఘటిత వర్గాల ఆందోళనలకి బేషరతు మద్దతు ఇస్తూ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రి మెడలో వంచా మని భావిస్తుంటాయి గానీ సమస్య జటిలమై మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లు అదనపు భారాలతో వంగేది, కుంగేది, సామాన్య ప్రజానీకమే. నేడు దేశంలో ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరుగుతుంటే ఆర్థిక అసమానతలు, అశాంతి, పాశ్చాత్య విలాస సంస్కృతి పెరిగిపోతుంది. కనుక మొదట ప్రజాప్రతినిధులు ఆదర్శంగా ఉంటూ తమ అదనపు ఆర్థికసౌకర్యాలను తగ్గించుకొని క్షీణించిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రజలపై మళ్లీ పన్నుల వడ్డింపు లేని విధంగా హేతుబద్ధంగా సమస్యను పరిష్కరించుకోవాలి. ●

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రతి యేటా ఏప్రిల్ 28న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్‌కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని గల్ఫ్ అమరుల దినోత్సవం (గల్ఫ్ మార్టియర్స్ డే)గా నిర్వహిస్తున్నారు. దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దులలో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్‌దేశాలకు వలస వెళ్లేవారు 95శాతం ఒంటిరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనంవలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్లలేరు. బతుకు తెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులు వివిధ కారణాలతో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో రాత్రి ఎసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహకి జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిస అవడం లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్‌గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20నవంబర్ 2019లో లోక్‌సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా 15,022, యుఏఈ 9,473, కువైట్ 3,580, ఒమాన్ 3009, ఖతార్ 1,611, బహరేన్ 1,235 మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు



స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెబర్ 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాల్లో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతిచెందారు. సౌదీ అరేబియా 683, యుఎఈ 370, కువైట్ 195, ఒమాన్ 94, ఖతార్ 60, బహరేన్ 44, ఆరు గల్ఫ్‌దేశలలో 1,446 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్‌లోనే 61శాతం సంభవించాయి. ఇదిలావుండగా గత మూడేళ్లలో నేపాల్ 27, ఫిలిప్పీన్స్ 153, మలేసియా 76, సింగపూర్ 55 మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 మంది ప్రమాద పరిహార కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కువైట్ 142, ఒమాన్ 127, సౌదీ అరేబియా 85, ఖతార్ 41, యుఎఈ 24 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. విదేశాల్లో కొవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021లో లోక్‌సభకు తెలిపింది. సౌదీ అరేబియా 1,154, యుఎఈ 894, కువైట్ 668, ఒమాన్ 551, బహరేన్ 200, ఖతార్ 109, ఆరు అరబ్ గల్ఫ్‌దేశాలలో 3,576 మంది కొవిడ్‌తో చనిపోయారు. అన్నిదేశాల మొత్తం మరణాలతో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతిచెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాలకాలంలో 125దేశాలలో మృతిచెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం. శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్ రికార్డుల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్‌దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1600 మంది తెలంగాణ వలసకార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలలతరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్‌దేశాల ఆస్పత్రుల మార్చురీలలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జిఒ నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియా అందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. గతంలో సిఎం ప్రకటించిన విధంగా గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎన్నారై పాలసీ ఏర్పాటు చేయాలని, ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ ప్రవాసీ మిత్ర అధ్యక్షులు డిమాండ్ చేస్తున్నారు. ●

# ముస్లిం రిజర్వేషన్లు ఎందుకు?: యోగి ఆదిత్యనాథ్



**లక్నో, ఏప్రిల్ 27:** దేశంలో ముస్లింలకు రిజర్వేషన్లు ఎందుకు ఇస్తున్నారని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు. దేశాన్ని ఓ సారి మతపరంగా విభజించిన తర్వాత ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని యోగి నిలదీశారు. గురువారం కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్‌గా బరిలోకి దిగిన యోగి, వచ్చీరావడంతోనే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ల తొలగింపును సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) వంటి సంస్థలకు మద్దతు ఇస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. 1947లో దేశం మత ప్రాతిపదికన విభజించబడినందున ముస్లింలకు రిజర్వేషన్లు సాధ్యంకాదని పేర్కొన్నారు. కర్ణాటకలో హిందుత్వ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఒక రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొంటున్నారు. కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రిజర్వేషన్ పరిమితిని 50శాతం నుంచి 75శాతానికి పెంచడానికి, వారి జనాభా ఆధారంగా అన్ని కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ట్వీట్ చేసిన నేపథ్యంలో యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆరేళ్లలో యుపిలో ఎలాంటి అల్లర్లు జరగలేదని, కర్ఫ్యూ లేదని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. కర్ణాటకలో పిఎఫ్ఐ వంటి సంస్థల వెన్నెముక విరిచిన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్లు యోగి పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పిఎఫ్ఐని నిషేధిస్తుందని, కానీ కాంగ్రెస్ దాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తుందని, మతం ఆధారంగా రిజర్వేషన్ భారత రాజ్యాంగానికి విరుద్ధమన్నారు.

# వీటోను స్వార్థ ప్రయోజనాల కోసమే ఆ 5 దేశాలు వినియోగించుకుంటున్నాయి



**ఐరాసలో భారత్ ఆగ్రహం**

**న్యూయార్క్, ఏప్రిల్ 27:** ఐక్యరాజ్యసమితి(ఐరాస) భద్రతామండలిలో వీటో అధికారాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నారని, నైతిక బాధ్యతతో కాదని భారత్ స్పష్టం చేసింది. దేశాల సార్వభౌమ సమానత్వ భావనకు విరుద్ధంగా కేవలం ఐదు శాశ్వత సభ్యదేశాలకు మాత్రమే వీటో అధికారం ఉండటంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ' వీటో ఇనిషియేటివ్ తీర్మానానికి యేడాదైన సందర్భంగా' యూజ్ ఆఫ్ వీటో'పై ఐరాస సాధారణసభలో భారత్ తన గళాన్ని మరోసారి వినిపించింది. ఐరాసలో భారత కౌన్సిలర్ ప్రతీక్ మాథుర్ ఈ అంశంపై ప్రసంగించారు. ' రాజకీయ అంశాలపైనే వీటో కార్యకలాపాలు జరుగుతాయి. అంతేగాని నైతిక బాధ్యతతో కాదు. గత 75 యేళ్లుగా కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం శాశ్వత సభ్యదేశాలు వాటిని వాడుకుంటున్నాయి. ఇదేతీరుకు అనుమతించినంత కాలం శాశ్వత సభ్యదేశాలు వీటోను అలా వినియోగించుకుంటాయి. నైతిక బాధ్యతను పక్కనపెట్టి అలాగే వ్యవహరిస్తాయి' అని ప్రతీక్‌మాథుర్ విమర్శించారు. గతేదాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దాడులు ప్రారంభించిన తర్వాత భద్రతామండలిలో ఓ తీర్మానం విషయంలో రష్యా తన వీటో అధికారాన్ని వినియోగించుకుంది. ఈ క్రమంలోనే గతేడాది ఏప్రిల్‌లో వీటో ఇనిషియేటివ్‌పై ఐరాస సాధారణసభ ఓ నిర్ణయం తీసుకుంది. ఆ సందర్భంగా దీనిపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. విస్తృతస్థాయిలో సభ్యదేశాల అభిప్రాయాలు తీసుకోకుండా కీలక నిర్ణయం చేయడం ఆందోళనకరమని వ్యాఖ్యానించింది.

15 మంది సభ్యులుండే ఐరాస భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే శాశ్వత సభ్యత్వముంది. ఆ 5 దేశాలైన అమెరికా,రష్యా,చైనా,బ్రిటన్, ఫ్రాన్స్‌లకు మాత్రమే వీటో అధికారముంది.

మిగతా 10 దేశాలను రెండేళ్ల కాలపరిమితితో ఎంపిక చేస్తారు. వీటికి వీటో అధికారముండదు. ఐరాసలో సంస్కరణలు చేపట్టాలని, ప్రపంచాన్ని అన్నివిధాలా ప్రభావితం చేయగల దేశంగా తమకు శాశ్వత సభ్యత్వం కల్పించాలని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది.

# గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహాన్ జైలు నుంచి విడుదల



**పట్నా, ఏప్రిల్ 27:** ఓ ఐఎఎస్ అధికారి హత్య కేసులో దోషిగా తేలిన గ్యాంగ్‌స్టర్ ఆనంద్‌మోహాన్ జైలు నుంచి గురువారం విడుదలయ్యాడు. ఖైదీలకు సంబంధించిన జైలు నిబంధనలను మార్చడంతో ఆనంద్‌మోహాన్ విడుదలకు మార్గం ఏర్పడింది. ఆనంద్‌మోహాన్‌ను విడుదల చేయడం కోసమే బీహార్‌లోని నితీశ్‌కుమార్ ప్రభుత్వం నిబంధనలు మార్చిందని మాయావతిసహా పలువురు నేతలు విమర్శించారు. ఆనంద్‌మోహాన్‌తోపాటు మరో 26మంది ఖైదీల విడుదలకు బీహార్ ప్రభుత్వం ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీ చేసింది. 1994లో గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్‌గా పని చేస్తున్న జి. కృష్ణయ్య అనే యువ ఐఎఎస్ అధికారి హత్య కేసులో ఆనంద్‌మోహాన్‌ను దోషిగా తేల్చిన స్థానికకోర్టు.

# బెంగాల్‌పై కుట్ర జరుగుతోంది కేంద్రంపై మమత ఆరోపణ




**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా పట్టణంలో ఓ వ్యక్తి తుపాకీతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోకి చొరబడి విద్యార్థులను చంపుతానని హాల్‌చల్ చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఉన్మాద చర్య కాకపోవచ్చని, బెంగాల్‌పై జరుగుతున్న కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. ఇది ఎవరు చేస్తున్నారో తెలియకపోయినా..ఢిల్లీ ప్రమేయం మాత్రం ఉన్నదని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఏ సామాన్యుడు కూడా పాఠశాలలోకి ప్రవేశించి తుపాకీతో బెదిరించేందుకు ప్రయత్నం చేయడని ఆమె అన్నారు. విద్యార్థులను బందీలుగా చేయాలనే ఆలోచన అతడికి ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. మమత విమర్శలు పరోక్షంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఉద్దేశించేనన్నది స్పష్టమవుతోంది. దాంతో, ఆమె వ్యాఖ్యలపై బిజెపి బెంగాల్ చీఫ్ సుకాంత మజుందార్ స్పందించారు.' ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాష్ట్రాన్ని లండన్‌గా మారుస్తానని వాగ్దానం చేశారు. అమెరికాలోనూ ఇలాంటి ఘటనల గురించి నేను చాలా విన్నాను. ప్రస్తుతం మన పట్టణాలు, గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటివి శాంతిభద్రతలకు ఏవిధంగా భంగం కలిగిస్తాయో ఊహించుకోవచ్చు అని ఆయన అన్నారు.

# బెంగాల్ హింసాకాండపై ఎన్ఐఎ దర్యాప్తు కోల్‌కతా హైకోర్టు ఆదేశం



**కోల్‌కతా, ఏప్రిల్ 27:** పశ్చిమబెంగాల్‌లో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన హింసాకాండపై జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) విచారణకు కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. ఈ యేడాది శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హౌరా, హుగ్లీ, దల్‌ఖోలాలో జరిగిన హింసాత్మక ఘటనలపై గురువారం విచారణ జరిపిన హైకోర్టు.. ఎన్ఐఎచే దర్యాప్తు జరిపించాలని ఆదేశించింది. దర్యాప్తునకు అవసరమైన అన్ని పత్రాలను రెండు వారాల్లోగా ఎన్ఐఎకు అందజేయాలని బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హింసాకాండకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు, సిసిటివి ఫుటేజీలుసహా అన్ని రికార్డులను ఎన్ఐఎకు అందజేయాలని పేర్కొంది. ఎన్ఐఎ దర్యాప్తును కోరుతూ బిజెపి ఎమ్మెల్యే సుభేందు అధికారి వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్)పై విచారణ జరిపిన హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. శ్రీరామనవమి ఊరేగింపుల సందర్భంగా రెండు వర్గాల మధ్య రాళ్లు రువ్వుకున్న సంఘటనలుసహా పలు దుకాణాలు, వాహానాలను దహనం చేసిన ఘటనలు జరిగిన విషయం తెలిసిందే.

# ఆస్తుల వివరాలు ప్రకటించనందుకు! బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదన్న గౌహాతి హైకోర్టు



**ఇటానగర్, ఏప్రిల్ 27:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఓ బిజెపి ఎమ్మెల్యే ఎన్నిక విషయమై గౌహితి హైకోర్టుకు చెందిన ఇటానగర్ బెంచ్ సంచలన తీర్పు వెల్లడించింది. తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాల సమాచారాన్ని ఇవ్వలేదన్న కారణంతో బిజెపి ఎమ్మెల్యే దాసంగ్లుపుల్ ఎన్నిక చెల్లదని హైకోర్టు ధర్మాసనం ప్రకటించింది. దాసంగ్లుపుల్(45) 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హాయులియాంగ్ నుంచి గెలుపొందారు. ఆ ఎన్నికలో ఆమెపై ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి లుపాలుమ్‌క్రి వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు బెంచ్ ఈ తీర్పు వెల్లడించింది. దాసంగ్లుపుల్ తన ఎన్నికల అఫిడవిట్‌లో తన భర్తకు సంబంధించిన ముంబయిలోని నాలుగు, అరుణాచల్‌ప్రదేశ్‌లోని రెండు ఆస్తుల వివరాలు పేర్కొనలేదని ఆరోపిస్తూపాలుమ్‌క్రి హైకోర్టును ఆశ్రయించారు. దాంతో, విచారణ జరిపిన హైకోర్టు..ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 33 ప్రకారం అభ్యర్థి తన నామినేషన్ పత్రంలో వివరాలు ప్రకటించనందున అది తిరస్కరణకు గురవుతుందని తీర్పులో పేర్కొంది. తాను ఈ విషయమై అభ్యంతరం తెలిపినా..ఆమె నామినేషన్‌ను ఎన్నికల అధికారులు ఆమోదించారని కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో లుపాలుమ్‌క్రి పేర్కొన్నారు. తప్పుడు నామినేషన్ పత్రం ద్వారా ఎన్నికైతే..ఆ ఎన్నిక చెల్లదని హైకోర్టు బెంచ్ తన తీర్పులో స్పష్టం చేసింది.

# అణు దాడికి పాల్పడితే.. కిమ్ కథ ముగిసినట్టే: జో బైడెన్ వార్నింగ్



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికా, దక్షిణ కొరియా నిర్వహిస్తున్న వరుస సైనిక విన్యాసాలు, వీటకి ప్రతిగా ఉత్తర కొరియా చేపడుతున్న క్షిపణి పరీక్షలతో కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలు అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయంటూ ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మండిపడ్డారు. దీనికి ప్రతిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరిక జారీచేశారు. అణు దాడికే దిగితే, కిమ్ వంశ పాలకు అది ముగింపేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌధంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూ సుక్ యోల్‌తో జరిగిన సమావేశం అనంతరం బైడెన్ ఈ మేరకు వార్నింగ్ ఇచ్చారు. ఉత్తర కొరియా దూడుకుగా నిర్వహిస్తున్న క్షిపణి పరీక్ష నేపథ్యంలో దక్షిణ కొరియాకు అమెరికా రక్షణ సహకారం మరింత పటిష్టమవుతుందని ఇద్దరు నేతలు వెల్లడించారు. అమెరికా, దాని మిత్ర దేశాలపై ఉత్తర కొరియా అణుదాడికి పాల్పడితే, మా నుంచి వచ్చే ప్రతిస్పందన విధ్వంసకరంగా ఉంటుంది. ఆ సమయంలో ఉత్తర కొరియాలోని పాలనకు అది ముగింపే అవుతుంది అని బైడెన్ హెచ్చరించారు. ఆ దాడే జరిగితే, అమెరికా అణ్వాయుధాలతో సమా కూటమి శక్తి సామర్థ్యాలను ఉపయోగించి వేగంగా బదులిచ్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయని యూ సుక్ యోల్ వెల్లడించారు. ఇదిలా ఉండగా ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా నిలవనుందో చాటిచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా వెల్లడిస్తోంది. ఈ నేపథ్యంలో కిమ్ రాజ్యం యుద్ధం మాట ఎక్కువగా వినిపిస్తోంది. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి, అణుదాడికి సిద్ధంగా ఉండండి అంటూ తరచూ హెచ్చరికలు పంపుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణ కొరియా అధ్యక్షుడి అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పర్యటనలో రెండు దేశాలు కీలక ఒప్పందం చేసుకోనున్నాయి. దాని కింద అమెరికా అణు జలాంతర్గాములు దక్షిణ కొరియా నౌకాశ్రయాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తాయి.

# హోంమంత్రి అమిత్‌షాపై ఎఫ్ఐఆర్ నమోదు



**బెంగళూరుప్రూబ్బళి, ఏప్రిల్ 27:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే కచ్చితంగా కర్ణాటకలో గొడవలు జరుగుతాయని, లేనిపోని అల్లర్లు జరిగే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా మీద బెంగళూరులో ఎఫ్ఐఆర్ నమోదు కావడం హాట్ టాపిక్ అయింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రణదీప్ సింగ్ సూర్జేవాలా, డాక్టర్ జి.పరమేశ్వర్, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ కలిసి బెంగళూరులోని హైగ్రౌండ్స్ పోలీస్‌స్టేషన్‌లో కేంద్ర హోం మంత్రి, బిజెపి నంబర్ టూ లీడర్ అమిత్ షా మీద ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదు మేరకు అమిత్ షా మీద కేసు నమోదు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టేలా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు చేశారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చ చేసి ప్రజలను భయాందోళనకు గురి చేసి బిజెపికి ఓటు వేయాలని వార్నింగ్ ఇచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు మనవి చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కర్ణాటకలోని బెళగావిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్ షా ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లేనిపోని గొడవలు జరుగుతాయని. పలు ప్రాంతాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందని, అందుకే ఆ పార్టీలకు ఓట్లు వేయకూడదని బహిరంగ సభలో చెప్పారు. బహిరంగ సభలో మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యర్థి పార్టీలకు అధికారంలోకి వస్తే రివర్స్ గేర్ పాలన మొదలవుతుందని, జెడిఎస్ పార్టీకి ఓటు వేస్తే కుటుంబ రాజకీయాలు అమలు అవుతాయని, మీరు అలా చేయకుండా బిజెపికి ఓటు వేయాలని కేంద్ర మంత్రి అమిత్ షా కన్నడిగులకు మనవి చేశారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేశారని ఆరోపిస్తూ ఆయన మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారు.

# కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ?: ప్రధాని మోడీ



**బెంగళూరు, ఏప్రిల్ 27:** వచ్చే నెలలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి కార్యకర్తలతో వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌కు వారంటీ ముగిసిందని వ్యాఖ్యానించారు. కమల దళం చేస్తోన్న కృషి వల్ల కర్ణాటకలో బిజెపి రికార్డు సీట్లు సొంతం చేసుకుంటుంది. అలాగే రెండు రోజుల తర్వాత మీ మధ్యకు వస్తాను. కర్ణాటక ప్రజల ఆశీస్సులు తీసుకుంటాను. ఇక్కడ మీకో విషయం స్పష్టం చేయదల్చుకున్నా, అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం మాత్రమే వస్తే సరిపోదు. అది పూర్తి మెజారిటీతో ఉండాలి. దేశంలో మొదటి ఎయిమ్స్ 1956లో ప్రారంభమైంది. కానీ ఆ తర్వాతది ఎప్పుడు వచ్చింది? దాని గురించి కాంగ్రెస్ ఏమీ మాట్లాడదు. మేం అధికారంలోకి వచ్చాం. ఎయిమ్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచాం. ఇప్పుడు చెప్పండి డబుల్ ఇంజిన్ వల్ల లాభమా? నష్టమా? కాంగ్రెస్ అంటేనే ఒక అబద్ధపు గ్యారంటీ. కాంగ్రెస్ ఉంటే అవినీతికి గ్యారంటీ. ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. ఆ పార్టీ వారంటీ ముగిసింది అంటూ మోడీ విమర్శలు గుప్పించారు.

# ఎఐఎడిఎంకె, బిజెపి మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవు

## పొత్తు కొనసాగుతుంది: ఎడప్పాడి కె. పళనిస్వామి

**చెన్నై, ఏప్రిల్ 27:** ఎఐఎడిఎంకె, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై మధ్య ఎటువంటి సమస్యలు లేవని, తమ రెండు పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుందని ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి గురువారం స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను తాను సమావేశమైన ఒక రోజు తర్వాత పళనిస్వామి ఈ మేరకు స్పష్టం చేశారు. ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామి గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆర్థికమంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు చెందిన ఆడియో క్లిప్పింగ్‌లపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. సదరు ఆడియో క్లిప్పింగ్‌లకు ఎటువంటి ఆమోదం లేదని రాష్ట్ర ఆర్థికమంత్రి రాజన్ కొట్టిపారేశారని, అయితే మంత్రి ఆ ఆడియో క్లిప్పింగ్‌ల్లో చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని, ఆ క్లిప్పింగ్‌లపై మంత్రి చాలా ఆలస్యంగా స్పందించడంపై అనుమానాలు రేకెత్తున్నాయని పళనిస్వామి అన్నారు. ఈ విషయాన్ని తాను కేంద్రహోమ్‌మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లానని, ఆ ఆడియో క్లిప్పింగ్‌లపై నిజానిజాలు వెల్లడయ్యేందుకు కేంద్రం దాన్ని దర్యాప్తు చేయించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రి అమిత్‌షాతో ఈ నెల 26న తన సమావేశం మర్యాదపూర్వకంగా జరిగిందేనని పళనిస్వామి అన్నారు.

# ఉమేశ్‌పాల్ హత్యకు గుడ్డూదే ప్లాన్!

**లక్నో, ఏప్రిల్ 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉమేశ్‌పాల్ హత్యకు పథక రచన చేసింది గుడ్డూ ముస్లిం అలియాస్ గుడ్డూ బంబాజే అని అధికారులు అనుమానిస్తున్నారు. అతీక్, అష్రాఫ్ మీడియా ముందు ఈ విషయం చెప్పబోతుండగా, హత్యకు గురైనట్లు భావిస్తున్నారు. వాస్తవానికి వీరిద్దరూ జైల్లో ఉన్న సమయంలో నేర సామ్రాజ్యం పూర్తి గుడ్డూ చేతిలోకి వెళ్లిపోయింది. ఆ సమయంలో అతడు రహస్యంగా పలు వ్యాపారాల్లో డబ్బులు పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. గతంలో గుడ్డూను ప్రశ్నించిన యూపీ ఎస్టీఎఫ్ బృందంలో పనిచేసిన మాజీ ఐపిఎస్ అధికారి రాజేశ్ పాండే మాట్లాడుతూ కీలక వివరాలు వెల్లడించారు. ఉమేశ్ హత్య తర్వాత తప్పించుకొనేందుకు గుడ్డూ సొంత సిండికేట్‌ను వాడుకొనే అవకాశం ఉందన్నారు. అతీక్ ముఠాను ఉపయోగించుకొనే అవకాశం లేదన్నారు. గుడ్డూకు సొంతంగా భారీ సిండికేట్ ఉందని తెలిపారు. అతడికి యూపీలో చాలా మంది మాఫియా నాయకులతో నేరుగా సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. అయితే గుడ్డూ పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు పేర్లు మార్చుకొంటున్నట్లు అధికారులు గుర్తించారు. బబ్లూ, సురేందర్ కుమార్, సందీప్ కుమార్ వంటి పేర్లు పెట్టుకొంటున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం తప్పుడు ఐడీ ప్రూఫ్‌లను కూడా వాడుతున్నాడు. ఏప్రిల్ 2 నుంచి 13వ తేదీ వరకు అతడు ఒడిశాలోకి బార్‌గఢ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ అరెస్టు నుంచి తప్పించుకొన్నాడు.

అతడు వాడిన దుస్తులు, ఇతరాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. గుడ్డూ ఎవరూ గుర్తించకుండా గడ్డం కూడా పెంచినట్లు అతడి అనుచరుడు రజా ఖాన్ పోలీసులకు ఇంటరాగేషన్‌లో తెలిపాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,349, మృతులు 20

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,24,811

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9349 కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,24,811కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,35,977మంది కోలుకోగా 57,410మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,424 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.69 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,63,626కి చేరగా,80,09,885మంది వరకు కోలుకున్నారు.1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,90,779కి చేరింది.అందులో 68,05,223మంది కోలుకున్నారు. 71,783మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,583కి చేరింది.అందులో 40,43,505 మంది కోలుకున్నారు.40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,275కి చేరింది.అందులో 35,65,747మంది కోలుకున్నారు. 38,065 మంది మరణించారు.

# సూడాన్ నుంచి భారతీయులందరినీ తరలిస్తాం: విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** సూడాన్‌లో అంతర్యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కావేరి శరవేగంగా జరుగుతోంది. ఘర్షణలతో కల్లోలంగా మారిన సూడాన్‌లో చిక్కుకొన్న భారతీయులందరినీ స్వదేశానికి తరలిస్తామని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా హామీ ఇచ్చారు. సూడాన్ ఘర్షణలు మొదలైనప్పటి నుంచి అక్కడి పరిస్థితులను నిరంతరం కంట్రోల్ రూమ్స్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సూడాన్‌లో 3500 మంది భారతీయులు, 1000 మంది భారత సంతతి వ్యక్తులు చిక్కుకొని ఉండొచ్చు. ఇప్పటి వరకు 1700లకుపైగా భారతీయులు ఈ కల్లోలిత ప్రాంతం నుంచి బయటపడ్డారు. తరలింపులో భాగంగా మూడో నౌక ' తరకష్' సూడాన్ పోర్టుకు చేరుకుంది. మరోవైపు సూడాన్ నుంచి సౌదీ అరేబియా చేరుకున్న 360 మంది భారతీయులు జెడ్డా నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. తరలింపు ప్రక్రియలో సహకరించిన సౌదీ అరేబియాకు కృతజ్ఞతలు. ఇతర దేశాల పౌరులను తరలించాలని అభ్యర్థనలు వస్తున్నాయి. వాటిని భారత్



స్వీకరిస్తోంది అని వినయ్ మోహన్ తెలిపారు. సూడాన్‌లో పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్‌ను సైన్యంలో విలీనం చేసేందుకు రూపొందించిన ప్రతిపాదన, ఆర్మీతో ఘర్షణలకు దారితీసిన విషయం విదితమే.

# దంతెవాడ ఘటనలో మిన్నంటిన రోదనలు

## శవపేటిక మోసిన సిఎం



**దంతెవాడ, ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు మాటువేసి, మందుపాతర పేల్చి 10 మంది జవాన్లను బలి తీసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ మృతులకు నివాళి అర్పించారు. ఆ సందర్భంగా సిఎం ఓ శవపేటికను మోశారు. విగతజీవులుగా మారిన జవాన్లను ఓ వాహనంలో వారి స్వస్థలాలకు తరలిస్తున్నారు. ఆ వాహనం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. ఈ సమయంలో జవాన్ల కుటుంబసభ్యుల వేదన చూపరులను కంటతడిపెట్టించింది. వారిని ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. పిల్లలు, కుటుంబసభ్యుల రోదనలు ఒక్కపక్క, భారత మాతాకీ జై నినాదాలు మరోపక్క వినిపిస్తుండగా, ఆ శవపేటికలను స్వస్థలాలకు తరలించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జవాన్ల త్యాగాలు వృథాగా పోవు. మావోయిసుటలను మట్టుపెట్టేందుకు జరుపుతోన్న పోరును మరింత తీవ్రం చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బుధవారం ఉదయం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వారు మినీ బస్సులో తిరుగు పయనమయ్యారు. వారిపై దాడి చేసేందుకు అరన్‌పుర్-సమేలీ మధ్యలో ప్రధాన రహదారికి సమీపంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు మాటు వేశారు. భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకోగానే రోడ్డు మధ్యలో అమర్చిన ఐఇడి బాంబులను పేల్చారు. ఈ పేలుడు ధాటికి మినీ బస్సు తునాతునకలైంది. రోడ్డుపై పది అడుగుల లోతు గొయ్యి పడింది. బస్సులోని 10 మంది డిఆర్జీ జవాన్లు అక్కడిక్కడే అసువులు బాశారు. డ్రైవరు తీవ్ర గాయాలతో మృతి చెందిన విషయం విదితమే.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు హైదరాబాద్ విద్యార్థుల మృతి

**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కెంటకీలోని జాన్‌బర్గ్ హైవేపై కారులో వెళ్తున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు ఈ ప్రమాదంలో మరణించగా, మరో విద్యార్థి గాయపడ్డాడు. వీరు ముగ్గురూ హైదరాబాద్‌కు చెందినవారే. ఈ ప్రమాదంలో మహ్మద్ ఫైసల్, ఇషాముద్దీన్ అనే విద్యార్థులు మరణించగా..సయ్యద్‌ఫైసల్ అనే విద్యార్థి గాయపడ్డాడు. గాయపడిన విద్యార్థిని ఆస్పత్రిలో చేర్పి చికిత్స అందించారు. అతడిని డిశ్చార్జ్ చేసినట్లు అక్కడ ఉన్న హైదరాబాదీ మిన్హాజ్ అఖ్తర్ తెలిపారు. విద్యార్థులు వెళ్తున్న కారు..ట్రాక్టర్ ట్రాలీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురు విద్యార్థులు మాస్టర్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లినవారే. మృతి చెందిన ఇద్దరు విద్యార్థుల అంత్యక్రియల్ని అక్కడే ఇస్లాం సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.

## సిఐఎస్ఎఫ్ మోహరింపు ప్రతిపాదనకు నిరసనగా

# మే 1 నుంచి షిర్డీ ఆలయం నిరవధిక మూసివేత



**అహ్మద్‌నగర్, ఏప్రిల్ 27:** షిర్డీలోని సాయిబాబా ఆలయాన్ని మే 1 నుంచి నిరవధికంగా మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సిఐఎస్ఎఫ్ దళాలతో ఆలయానికి భద్రత కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. పరిశ్రమలు, మెట్రో స్టేషన్లు, విమానాశ్రయాల భద్రతకు ఉపయోగించే సిఐఎస్ఎఫ్‌ను ఆలయం దగ్గర మోహరించడం సరైంది కాదని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

నిరవధిక సమ్మెకు స్థానిక వ్యాపారులంతా మద్దతు తెలిపారని వారు వెల్లడించారు. అయితే, ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని వారు తెలిపారు. కేంద్ర నిఘా వర్గాలకు ఆలయ భద్రత విషయంలో ప్రమాద సంకేతాలున్నందునే సిఐఎస్ఎఫ్‌ను మోహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం షిర్డీ ఆలయానికి మహారాష్ట్ర పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. మరోవైపు మెటల్ డిటెక్టర్లు, సిసిటివిలులాంటివాటితో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



విద్యామంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

## కొత్తగా నెట్, సెట్ అర్హులందరికీ డిఎల్ పోస్టులకు అవకాశమివ్వాలి

### విద్యామంత్రి సబితకు ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)తోపాటు స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్) అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ పోస్టులకు అవకాశం కల్పించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. డీఎల్ పోస్టులకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఏఐఎస్ఎఫ్ నాయకులు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేష్, నాయకులు చైతన్య యాదవ్, శివ, కళ్యాణ్ వీరాస్వామి తదితరులు గురవారం మంత్రి సబితను కలిసి విజ్ఞప్తి చేశారు. కొత్తగా సెట్, నెట్ అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. గురుకుల నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులు నెట్, సెట్ పరీక్షలను రాశారని ఏఐఎస్ఎఫ్ నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నెట్; సెట్‌కు సంబంధించిన ఫలితాలు కూడా గురుకుల నోటిఫికేషన్ కంటే ముందే వచ్చాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు గుర్తు చేశారు. కాబట్టి దరఖాస్తుల్లో మార్పులు చేసి నూతనంగా నెట్, సెట్ క్వాలిఫై అయిన ప్రతి ఒక్కరికీ డీఎల్ పోస్టుకు అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. నూతనంగా నెట్, సెట్ అర్హత కలిగిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు వారికి కూడా అవకాశం కల్పించాలని కోరినట్టు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. సమస్యపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించి గురుకుల అధికారులకు ఫోన్ చేసి నూతనంగా క్వాలిఫై అయిన ప్రతి ఒక్కరికి డీఎల్‌కు అవకాశం కల్పించాలని.. నిరుద్యోగులు ఎవరూ కూడా నష్టపోకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారని లక్ష్మణ్ తెలిపారు.

మాజీ ఎంపి సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా

## కాంగ్రెస్ నేతల నివాళులు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మాజీ పిసిసి అధ్యక్షులు, సత్యనారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘననివాళులు అర్పించారు. గాంధీ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి చిన్నారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్‌రావు పాల్గొన్నారు.

## జులై, ఆగస్టులో సీటెట్

### ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ

### ఎస్సీ, ఎస్టీల, దివ్యాంగులకు రూ. 500.. ఇతరులకు రూ. 1000

### తెలంగాణలో నాలుగు జిల్లాల్లోనే పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** కేంద్రీయ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించే అర్హత పరీక్ష సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్)ను ఈ ఏడాది జులై, ఆగస్టులో నిర్వహించనున్నట్టు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) ప్రకటించింది. ప్రతి ఏడాది రెండు సార్లు సీటెట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 17వ ఎడిషన్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను సీబీఎస్‌సీ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను గురువారం నుంచి ప్రారంభించింది. మే 26 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులకు ఒక పేపర్‌కు రూ. 500 ఫీజుగా నిర్ణయించగా.. పేపర్-1, 2 రెండింటికి అయితే రూ. 600గా నిర్ణయించారు. ఇతరులకు ఒక పేపర్‌కు రూ. 1000గా నిర్ణయించగా.. రెండు పేపర్లకు అయితే రూ. 1200గా నిర్ణయించారు. పరీక్షకు సంబంధించి తేదిలను అభ్యర్థులకు అడ్మిట్ కార్డులో తెలియజేస్తామని సీబీఎస్ఈ ప్రకటించింది. త్వరగా దరఖాస్తు చేసుకున్న వారికి వారు కోరిన పరీక్షా కేంద్రాలను అలాట్ చేయనున్నట్టు ప్రకటించింది.

**తెలంగాణలో తగ్గిన పరీక్షా కేంద్రాల సంఖ్య**

తెలంగాణలో గత ఏడాది 6 జిల్లా కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా..ఈ ఏడాది వాటిలో రెండు జిల్లా కేంద్రాలను తగ్గించింది. గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన సీటెట్ పరీక్షకు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం. నల్గొండ, మహబూబ్‌నగర్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే గత ఏడాది రాష్ట్రంలో కెపాసిటీకి మించి 40వేలకు పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కొందరికీ పక్క రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలను కేటాయించారు. అయితే ఈ ఏడాది గతంలో ప్రకటించిన 6 జిల్లా కేంద్రాల్లో కూడా నల్గొండ, కరీంనగర్‌లో ఈ ఏడాది పరీక్షా కేంద్రాలను తొలగించారు. గతం కంటే సీటెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి తెలంగాణలో పరీక్షా కేంద్రాల సంఖ్యను పెంచాల్సింది పోయి.. పరీక్షా కేంద్రాలను తగ్గించడం సరైంది కాదని.. వెంటనే తెలంగాణలో పరీక్షా కేంద్రాలను పెంచాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ఆర్టీసి కళాభవన్‌కు సీల్!

### రూ.6.55 కోట్లు బకాయిపడిన ప్రైవేటు సంస్థ

### కాంట్రాక్టును రద్దుచేసిన ఆర్టీసి యజమాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళా భవన్‌కు ఆ సంస్థ అధికారలు సీల్ వేశారు. కళా భవన్‌ను లీజుకు తీసుకున్న కాంట్రాక్టు సంస్థ అద్దెను చెల్లించకుండా బకాయిలు పడటంతో దానితో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఆర్టీసీ యాజమాన్యం రద్దు చేసింది. 2016 సంవత్సరంలో కళా భవన్‌ను సుచిరిండియా హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అద్దెకు తీసుకుంది. ఆర్టీసీ కళా భవన్‌తో పాటు, అందులోని కల్యాణ మండపం, మరో మూడు మిని హాళ్లను సుచిరిండియా లీజ్‌కు తీసుకుంటూ ఆర్టీసీతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం నెలకు 25.16 లక్షల రూపాయలను సుచిరిండియా హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆర్టీసీ యాజమాన్యానిక చెల్లించాల్సి ఉంటుంది. అయితే గత కొంద కాలంగా సుచిరిండియా సంస్థ ఆర్టీసీకి అద్దెను సకాలంలో చెల్లించకపోవడంతో మొత్తంగా 6.55 కోట్ల రూపాయల మేర బకాయిలు పడింది. ఈ పెండింగ్ బకాయిలను చెల్లించాలంటూ ఆర్టీసీ అధికారులు పలుమార్లు సుచిరిండియాకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ సుచిరిండియా ఆ నోటీసులపై స్పందించకపోవడంతో కళా భవన్‌ను ఆర్టీసీ అధికారులు తాజాగా సీజ్ చేశారు. అంతేకాకుండా సుచిరిండియా కాంట్రాక్టును కూడా రద్దు చేశారు. సుచిరిండియా సంస్థ ఒప్పందం ప్రకారం తమకు అద్దె చెల్లించడం లేదని, ఈ నేపధ్యంలో కాంట్రాక్టును రద్దు చేసి, ఆర్టీసీ కళా భవన్‌ను సీజ్ చేస్తున్నట్లు నోటీసు జారీ చేశారు.

# నేడు ప్రధానిచే వర్చువల్‌గా రేడియో ట్రాన్స్‌మీటర్లు ప్రారంభం

### ఆకాశవాణి హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రోగ్రామ్స్ ఉదయశంకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 28న ఉదయం 10.20 గంటలకు వర్చువల్‌గా తెలంగాణలో నాలుగుచోట్ల .. నల్గొండ జిల్లా నల్గొండ టౌన్; దేవరకొండ; పెద్దపల్లి జిల్లా రామగుండం; కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలోనూ 100డబ్ల్యు సామర్థ్యం కలిగిన 91ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్లను ప్రారంభించనున్నట్లు ఆకాశవాణి హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రోగ్రామ్స్ వి.ఉదయశంకర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ ట్రాన్స్‌మీటర్లను ప్రారంభించడం దేశంలో రేడియో కనెక్టివిటీకి మరింత ఊతం ఇస్తుందన్నారు. దేశంలో ఎఫ్ఎం కనెక్టివిటీని పెంచేందుకు కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని, 18 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలలోని 84 జిల్లాల్లో ఈ 91 కొత్త 100డబ్ల్యు ఎఫ్ఎం ట్రాన్స్‌మిటర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లాలు, సరిహద్దు ప్రాంతాలలో కవరేజీని మెరుగుపరచడానికి ఈ విస్తరణలో ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, బీహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహా రాష్ట్రలు, అండమాన్-నికోబార్ దీవులు, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలున్నాయని తెలిపారు. ఈ విస్తరణతో ఇప్పటివరకు రేడియో ప్రసారాలు అందుబాటులో లేని మరో 2కోట్ల మంది ప్రజలకు ఇప్పుడు అందుబాటులోకి రానున్నాయి. ఆకాశవాణి కవరేజీ దాదాపు 35,000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరింపబడుతుందని అన్నారు. ఎక్కువమంది శ్రోతలను చేరుకోవడానికి రేడియో మాధ్యమానికి ఉన్న ప్రత్యేక సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు, మన్ కి బాత్ 100వ ఎపిసోడ్ ఈ నెల 30న ప్రసారం కానుందని వి.ఉదయశంకర్ వివరించారు.

# బిసిల సంక్షేమానికి కట్టుబడిన తెలంగాణ దేశానికే ఆదర్శం

- బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్
- ప్రభుత్వపరంగా ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, తెలంగాణ సగర సంఘం, రాష్ట్ర కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రభుత్వపరంగా ఘనంగా జరిగిన దివి నుండి భువికి కఠోరదీక్షతో గంగను తీసుకువచ్చిన భగీరథ మహర్షి జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మరో ముఖ్యఅతిథి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, విశిష్ట అతిథులు ఉపాధ్యక్షుడు గుజ్జకృష్ణ, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ సగర సంఘం-రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర, కోశాధికారి నలుబారి భిక్షపతిసగర, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ తదితర అతిథులతో కలిసి శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా బిసిల సంక్షేమానికి కట్టుబడి యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిసిల విద్యకోసం 310 బిసి గురుకులాలను నిర్వహిస్తున్నట్లు, బిసిల ఆత్మగౌరవం కోసం వేలకోట్ల విలువైన కోకాపేట, ఉప్పల్ భగాయత్ ప్రాంతాల్లో 41 కులసంఘాలకు 87.3 ఎకరాల్లో 95 కోట్లతో ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తున్నామని గుర్తుచేశారు. భగీరథ వారసులైన సగరులకు సైతం కోకాపేటలో రెండెకరాల భూమి, ఆత్మగౌరవ భవన నిర్మాణానకి రెండుకోట్ల నిధులను వెచ్చించామన్నారు. నాడు దివి నుండి గంగను భువికి శ్రీ భగీరథ మహర్షి రప్పిస్తే ముఖ్యమంత్రి కెసిఆర్ అపరభగీరథుడై నేడు పైనపారుతున్న గోదావరిని కాళేశ్వరంతో పైకి ఉరకలెత్తించి తెలంగాణలోని ప్రతీ పంటపొలానికి నీరందిస్తున్నారన్నారు. అంతేకాక రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పైపులైన్ల ద్వారా సురక్షిత తాగునీరందించే అత్యుత్తమ కార్యక్రమానికి మిషన్ భగీరథ పేరు పెట్టుకున్నామని కమలాకర్ తెలిపారు.

తెలంగాణ సగర సంఘం అధ్యక్షుడు శేఖర సగర సభాధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న మరో ముఖ్యఅతిథి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సగరులు తమ కుల వృత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పుణికిపుచ్చుకొని తదనుగుణంగా మేళ వించుకోవడంతోపాటు తమ పిల్లలను అత్యున్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. సగరులు, బిసిల అన్నిరంగాల్లో అభ్యున్నతి, సమస్యల పరిష్కారం మిలిటెంట్ రీతిలో సంఘటితంగా ఉద్యమించి పోరాడితేనే సుసాధ్యమవుతుందన్నారు. ప్రపంచంలో సగరులు లేనిదే నిర్మాణ, చారిత్రాత్మక కట్టడాలు, తదితర అభ్యున్నతిరంగాలే లేవని ఆర్.కృష్ణయ్య స్పష్టం చేస్తూ భగీరథ జయంతి సందర్భంగా సగరులకు శుభాకాంక్షలు తెలిపారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ప్రభుత్వం ఎందరో మహనీయుల, వైతాళికుల జయంతి వర్ధంతులను ప్రభుత్వపరంగా నిర్వహిస్తూ వారి సేవలను, చరిత్రను నేటి, రానున్నతరాలకు అందిస్తోందన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పలువురు మహనీయులకు చేస్తున్న గౌరవాన్ని అభినందిస్తూ సచివాలయానికి సమీపంలో రెండు ఎకరాల్లో భగీరథ మహర్షి భారీవిగ్రహాన్ని ఏర్పాటుచేసి స్మృతివనాన్ని నిర్మించాలని, కేంద్ర రాష్ట్ర ప్రైవేట్ సంస్థలతోపాటు ప్రజానీకానికి భవనాలు నిర్మించి ఇస్తున్న సగరులకు ఉండడానికి ఇల్లే కరువైందని వాపోయారు. అల్లం నారాయణ మాట్లాడుతూ నేటి సమాజంలో అత్యున్నతస్థాయికి చేరాలంటే కేవలం ఒక్కటే మార్గమని, అది విద్యతోనే సాధ్యమని, ప్రతీఒక్కరూ విద్యావంతులై ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. .



భగీరథ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, శేఖర సగర, ఆర్.కృష్ణయ్య, వకుళాభరణం, జాజులశ్రీనివాస్‌గౌడ్, అల్లంనారాయణ, హరికిషన్ తదితర సగర నాయకులు



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాసూరి సునీత

## కలుషిత జలం తాగి 300 మందికి అస్వస్థత

### మెట్టుగూడ చింతబావి వద్ద మంచినీళ్లల్లో కలిసిన డ్రైనేజీ నీరు

**హైదరాబాద్ (మెట్టుగూడ), ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** జలమండలి అధికారుల పర్యవేక్షణలోపం కారణంతో డ్రైనేజీ నీటిలో మంచినీరు సరఫరా అయ్యింది. దీంతో నీరు తాగిన సుమారు 300 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన సికింద్రాబాద్ నియోజక వర్గంలోని మెట్టుగూడ చింతబావి బస్తీలో జరిగింది. ఇక్కడి జలమండలి అధికారులు వాటర్ సరఫరా అయ్యే నీటిపైపును డ్రైనేజీ పైపు గుండా తీయడంతో ఎక్కడో పైపు పగిలి అందులో నుంచి డ్రైనేజీ నీరు కలిసింది. దీంతో ఆనీటిని తాగిన పలువురు వాంతులు, విరేచనాలు చేసుకొని ఆసుపత్రులో చకిత్స చేయించుకుంటున్నారు. అస్వస్థతకు గురైన వారిలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు కూడా ఉన్నారు. చింతబావి బస్తీలో సుమారు 1700లకు పైగా జనాబా ఉంది. ఆ కలుషిత నీటిని తాగడంతో 300లకు మందికిపైగా ఇబ్బందులు పడ్డారు. బాదితులు కొంతమంది మెట్టుగూడలోని బస్తీదావఖాలో చికిత్స చేయించుకున్నారు. మరికొంతమంది గాంధీతో పాటు వేరు వేరు ప్రాంతాల్లో చికిత్సచేయించుకున్నారు. ఈ ఘటనతో స్థానికులు ప్రజాప్రతి నిధులు, జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో విషయం తెలుసు కున్న జలమండలి డీజీఎం కృష్ణ, తార్నాక జలమండలి మేనేజర్ నీత స్థానిక కార్పోరేటర్ రాసూరి సునిత ఇతర సిబ్బందితో కలిసి ఘటన జరిగిన ప్రాంతంలో నివారణ చర్యలను చేపట్టారు. ప్రజలు ఎవరు కూడా సరఫరా అయిన నీటిని తాగవద్దని పేర్కొంటూ ప్రచారం చేశారు. నీటి కోసం ప్రత్యామ్నయంగా ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. మరోవైపు నీటిలో దుర్వాసన వస్తుందని స్థానికులు పలు మార్లు జలమండలి అధికారులకు ఫిర్యాదులు చేసినా వారు ఇటువైపు చూడలేదని స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జలమండలి అధికారులు స్పందించి పురాతన పైపులను తొలగించి కొత్తపైపులు వేయాని స్థానిక బస్తీవాసులు కోరుకుంటున్నారు.

## కెజిబివి, యుఆర్ఎస్ ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలి

### ఆయా విద్యా సంస్థల ఉద్యోగుల రాష్ట్ర సదస్సులో తీర్మానం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాల యాలు(కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్(యుఆర్ఎస్)లో పని చేస్తున్న ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ నిర్వహించిన కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగులు రాష్ట్ర సదస్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర సదస్సు డిమాండ్ చేసింది. కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ఎస్ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు గురువారం హైదరాబాద్‌లోని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సీహెచ్ దుర్గాభవాని అధ్యక్షతన రాష్ట్ర సదస్సు జరిగింది. సదస్సులో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేజీబీవీల్లో స్పెషల్ ఆఫీసర్ నుంచి వర్కర్ వరకు కష్టపడి పనిచేసి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేదని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, యుఆర్ఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సదస్సులో భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకున్నారు. మే 8, 9తేదిల్లో విద్యా శాఖ మంత్రితోపాటు, ఆర్థిక శాఖ మంత్రికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. మే 22న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని.. జూన్ 1, 2 తేదిల్లో స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించాలని సదస్సు తీర్మానం చేసింది. జూన్ 8న హైదరాబాద్‌లో మహాధర్నా చేపట్టాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్టు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య తెలిపారు. కేజీబీవీ, యుఆర్ఎస్‌లు రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున ఉద్యోగులకు వసతి సౌకర్యం కల్పించాలని సదస్సు డిమాండ్ చేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన నేపథ్యంలో కేజీబీవీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా రెగ్యులరైజ్ చేయాలని సదస్సు డిమాండ్ చేసింది.

## ఈ యేడాది 6 నుంచి 9 వరకూ తొలిమెట్టు అమలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఈ ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వారికి కూడా తొలిమెట్టును ప్రారంభించాలని విద్యా శాఖ ఆలోచిస్తోంది. ఇందుకు సంబంధించి విద్యా శాఖ కార్యదర్శి గురువారం పాఠశాల విద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు తొలిమెట్టును అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు రాయడం, చదవడంతోపాటు గణితంకు సంబంధించిన కూడికలు, తీసివేతలు, గుణకార, భాగహారాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు. వాటిని విద్యార్థులకు సులభంగా చెప్పడం కోసం ఉపయోగించే ప్రత్యేక పద్ధతులపై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించారు. అలాగే ఈ ఏడాది 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు కూడా తొలిమెట్టును అమలు చేయాలని న ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా అమలులో ఎటువంటి ఇబ్బందులు వస్తాయి.. వాటిని ఎలా అధిగమించాలనే అంశాలపై గురువారం జరిగిన సమావేశంలో చర్చించినట్టు తెలిసింది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-48

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 48 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,516పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6022 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,82,315మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,046 మంది కోలుకోగా (99.47శాతం) గురువారం 52 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 363కు చేరింది. గురువారం జిహెచ్ఎంసి పరిధిలో 26 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## రూ. 50 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి వలలో చిక్కిన ములుగు ఆర్ఐ

**ములుగు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ములుగు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్(అర్ఐ) లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన స ంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా ములుగు అర్ఐగా పని చేస్తున్న జావిద్ పాషా ములుగు మండల పరిధిలోని గౌరరాం అరోరారెస్టారెంట్‌లో హైదారాబాద్ ఉప్పల్‌కు చెందిన వ్యక్తుల నుంచి రూ.50 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదారాబాద్ ఉప్పల్‌కు చెందిన వ్యక్తులు ములుగు మండలంలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. భూ సమస్య ఉండడంతో సమస్య పరిష్కారానికి అర్ఐ జావిద్ పాషాను సంప్రదించగా బాధితుల నుంచి రూ.50 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా అర్ఐ జావిద్‌పాషా లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియరాలేదు.

కూతురిని వేధిస్తున్నాడనే కోపం.. పగతో

## నిందితుడిని కత్తితో నరికి, ఇటుకతో కొట్టి హత్య

- కత్తి, సెల్‌ఫోన్ స్వాధీనం.. ఐదుగురు నిందితుల అరెస్టు




నిందితుల వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న ఎసిపి నరేందర్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** జైపూర్ మండలం ఇందారంలో ఈ నెల 25న ముష్కె మహేష్ అత్యంత దారుణంగా కత్తితో నరికి, తలపై సిమెంట్ ఇటుకతో బలంగా కొట్టి హత్య చేసిన సంఘటనను జైపూర్ పోలీసులు ఛేదించారు. హత్యకు ఉపయోగించిన కత్తిని, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి గురువారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. హత్యకు గల కారణాలను జైపూర్ ఎసిపి నరేందర్ వివరించారు. ఎసిపి తెలిపిన వివరాల ప్రకారం.. ఇందారం గ్రామానికి చెందిన పెద్దపల్లి కనకయ్య పెద్దకూతురు శృతికి 2019లో అదే గ్రామ పరిధిలోని నజీర్‌పల్లెకు చెందిన ముష్కె మహేష్‌తో పరిచయం ఏర్పడింది. వాళ్లిద్దరు ప్రేమించుకున్నారు. కొంతకాలం బాగానే కొనసాగింది. ఆ తర్వాత వారి మధ్య మనస్పర్ధలు రావడంతో శృతి మహేష్‌ను దూరంపెట్టింది. ఈ క్రమంలో శృతికి వేరే వ్యక్తితో పెళ్లి జరిపించారు. దీంతో ప్రేమలో విఫలమైన మహేష్, తనతో కలిసి చనువుగా ఉన్నప్పటి శృతి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ విషయాన్ని శృతి తండ్రి కనకయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా మహేష్‌పై కేసు నమోదు చేశారు. అయితే సోషల్ మీడియాలో వచ్చిన శృతి న్యూడ్ విడియోలను చూసి అవమానభారంతో శృతి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మహేష్‌పై శృతి కుటుంబసభ్యులు పగను పెంచుకున్నారు.

**శృతి భర్త ఆత్మహత్యతో నిందితుడి అంతానికి ప్లాన్**

శృతి భర్త ఆత్మహత్య చేసుకోవడంతో కోపంతో రగిలిపోయిన శృతి కుటుంబసభ్యులు మహేష్‌ను అంతం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నెల 25న బస్టాండ్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్లిన మహేష్ ఇంటికి తిరిగివెళుతున్న క్రమంలో కాపు కాసి, వారి ఇంటి ముందుకు రాగానే మూకుమ్మడిగా దాడిచేశారు. నడిరోడ్డుపై కత్తితో నరికి, సిమెంట్ ఇటుకతో మోది అత్యంత కిరాతకంగా హత్య చేశారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు హత్యకు పాల్పడిన ఇందారం గ్రామానికి చెందిన పెద్దపల్లి కనకయ్య, సాయి, పద్మ, శృతి, శ్వేతలను అరెస్ట్ చేసినట్లు ఎసిపి తెలిపారు. అదేవిధంగా నిందితులు ఉపయోగించిన కత్తిని, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో రిమాండ్ చేయనున్నట్లు ఎసిపి తెలిపారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజు,జైపూర్ ఎస్ఐ పాల్గొన్నారు.

జిఒ నం 58, 59 ప్రకారం ఇళ్ల స్థలాలకు

## పట్టాలిచ్చే గడువు పెంచాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలివ్వడం కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 58, 59 ప్రకారం పట్టాలిచేందుకు గడువును పెంచాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గడువు సైతం ఈ నెల 30 వరకే ఉందని.. గడువును కూడా పెంచాలన్నారు. మిగులు భూములు, ప్రభుత్వ భూముల్లో 2020 జూన్ 2 కంటే ముందు వాస్తవ అధీనంలో ఉన్న పేదలకు పట్టాలివ్వడానికి ఇచ్చిన గడువును పొడిగించాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఇప్పటికే దరఖాస్తులను పూర్తి చేసుకున్న వారందరికీ వెంటనే పట్టాలివ్వాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీసేవా కేంద్రంలో దరఖాస్తుల కోసం ఇచ్చిన గడువులో ఎం ఎల్‌ఏసీ ఎన్నికల కోడ్, ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ఆటంకం ఏర్పడిందని తమ్మినేని గుర్తు చేశారు. ఇప్పటి వరకు జీవో నంబర్ 58 ప్రకారం గ్రామాల్లో 1.50 లక్షల మంది.. జీవో నంబర్ 59 ప్రకారం పట్టణాల్లో 42 వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తహాశీల్దార్లు, సిబ్బంది స్వయంగా సర్వేచేసి, ప్రభుత్వ భూమి లేదా మిగులు భూముల్లో 125 చదరపు గజాల్లో ఇళ్ల నిర్మించుకున్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి జీవో నంబర్ 58 అమలు చేయాలన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా తహాశీల్దార్ కార్యాలయాలకు బాధ్యత పెట్టడం ద్వారా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని.. అందుకు అనుగుణంగా జీవో గడువును పొడిగించాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



భగీరథ మహర్షి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

## భగీరథ మహర్షికి నివాళులర్పించిన ఎపి సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆయనకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఘన నివాళిని అర్పించారు. తన మజిలీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా వేదికపై ఏర్పాటు చేసి భగీరథ మహర్షి చిత్రపటానికి సిఎం జగన్ పూలమాలలను వేసారు. పుష్పాలతో అంజలిఘటించారు. దివి నుంచి భువికి గంగమ్మను తీసుకుని వచ్చిన ఘనత భగీరథునిద న్నారు. ఆయన అందరికి ఆదర్శనీయుడన్నారు. దివి నుంచి గంగను భూమిపైకి తీసుకుని రావడానికి ఆయన కఠోర తపస్సు చేసారన్నారు. అసాధ్యమన్న దానిని సుసాధ్యం చేసారన్నారు. ఎవ్వరైన ఇది జరుగదు అన్నదానిని కార్యచరణకు తీసుకుని వస్తే వారిని భగీరథ ప్రయత్నం చేసాడన్నారు. మనం మంచి చేయాలనే లక్ష్యంతో, సంకల్పంతో చేసే ప్రతిపని సఫలమవుతుందన్నారు. మంచి కోసం పోరాటం చేయాల్సివస్తే మొక్కవోని దీక్షతో అడుగులు ముందుకు వేయాలన్నారు. భగీరథుడు తన సంకల్పసిద్ధి కోసం వెనుకంజవేయకుండా కఠోరమైన దీక్షను కొనసాగించారన్నారు. ఎట్టకేలకు ఆ పరమేశ్వరున్ని కటాక్షాన్ని పొంది గంగను భువికి తీసుకుని వచ్చారన్నారు. భారతీయ పౌరాణిక, ఇతిహాసాల్లో భగీరథుని పాత్ర అద్భుతంగా వర్ణించబడిందన్నారు. మహనీయులు, పురాణ పురుషులను స్మరించుకోవడం అత్యుత్తమం, అవశ్యకమన్నారు. భగీరథుని చరిత్ర స్ఫూర్తిదాయకమైందన్నారు. ఇకపై రాష్ట్రమంతటా భగీరథ మహర్షి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. సమాచార మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, ఎపి సగర, ఉప్పర సంక్షేమాభివృద్ధి సంస్థ చైర్మన్ జి.రమణమ్మ, గిద్దలూరు వైఎస్సార్సీ పరిశీలకుడు బంగారు శ్రీనయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సులభ్ కార్మికులకు డెడ్‌లైన్!



### ఓవైపు భక్తుల తాకిడి...మరోవైపు పారిశుద్ధ్యం టెన్షన్

### విధుల్లో చేరితే సమస్యలు పరిష్కరిస్తామంటున్న టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలపుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బంది కలిగించేలా పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు ముందస్తు నోటీసు లేకుండా సమ్మెకు దిగడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారించింది. ఇప్పటికే 500మందికి పైగా శ్రీలక్ష్మీ శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌కు చెందిన కార్మికులను తిరుమలకు రప్పించి పారిశుధ్యం నిర్వహణ చేయిస్తోంది. ఇదే సమయంలో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా సులభ్ కార్మికులు తీసుకున్న నిర్ణయంపై టిటిడి యాజమాన్యంకూడా తీవ్రంగానే పరిగణిస్తోంది. దాదాపు పాతికేళ్లకుపైగా టిటిడి ఆరోగ్యవిభాగం, అన్నప్రసాదం, అధికారుల కార్యాలయాల్లో సేవలందిస్తున్న 3 వేల మంది కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్ల సాధనకోసం నిరవధిక సమ్మెకు దిగి ఐదురోజులు కావస్తోంది. అయితే ఇప్పటికీ మించిపోయింది ఏమీ లేదని, కాంట్రాక్టు కార్మికులు అందరూ విధులకు హాజరైతే, ఆ తరువాత సమస్యలను పరిష్కరిస్తామని తాజాగా గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. అయితే ఛైర్మన్ పిలుపుపై సులభ్ కార్మికుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది శుక్రవారం ఉదయం 10గంటలవరకు స్పష్టత రానివిషయం. కార్మికుల బెదిరింపులను ధార్మిక సంస్థ టిటిడి లెక్కచేయదనే విషయాన్ని గుర్తించాలన్నారు. తిరుమలలో పరిశుభ్రతపై, స్వచ్ఛతపై టిటిడి రాజీలేని ధోరణితో నిర్ణయాలు తీసుకునే దిశగా అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సేవలు అందుకునేలా ఇప్పటికే ఓ నిర్ణయానికివచ్చారు. స్వచ్చందంగా తిరుమల పరిశుభ్రతకు ముందుకువచ్చి ప్రత్యామ్నాయంగా తమవంతు ఇతోధిక సేవలందించేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రపంచంలోనే తిరుమలపుణ్యక్షేత్రంలో ఉన్నంత స్వచ్ఛత, పరిశుభ్రత మరెక్కడా లేదనే విషయాన్ని స్వయంగా కేంద్ర బృందం కూడా పరిశీలనలో వెల్లడించింది. స్వచ్ఛతిరుమల అంశంపై అవార్డు కూడా దక్కింది. లక్షమందికిపైగా రోజువారీగా దేశవిదేశాల నుంచి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్నారు. విపరీతంగా భక్తుల తాకిడిఉన్నా ఎక్కడాకూడా పారిశుధ్యం నిర్వహణలో, సేవలందించడంలో వెనుకంజలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వేసవిసెలవులు మొదలవడంతో భక్తులతాకిడి మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. తిరుమలలో అన్ని విభాగాల్లో, కొండంతా పరిశుభ్రంగా ఉంచడంలో, బహిరంగ మరుగుదొడ్ల శుభ్రతలో సులభ్ కార్మికుల సేవలు కీలకం. ఇప్పుడు ఏకంగా 3వేల మంది కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు దిగడంతో పారిశుధ్యం నిర్వహణలో విఫలం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టడంతో కొంతవరకు సమస్య లేదు. తిరుమల ముందులాగాకున్నా ఉన్నంతలో శుభ్రంగానే కనిపిస్తోంది. 24గంటలూ నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంతో పడినచెత్తపడినట్లు తొలగించేస్తున్నారు. తిరుమల పారిశుధ్యం విషయంలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పర్యవేక్షిస్తున్నారు. అంతేగాక తిరుమల పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా సేవలందించేందుకు జిల్లా యంత్రాంగం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ డి.హరిత, టిటిడి అధికారులు, ఉద్యోగులు, మీడియాతో ఇఒ ధర్మారెడ్డి సమాలోచనలుచేశారు. రానున్న 25 రోజుల వరకు తిరుమలలో పారిశుధ్యం సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సెక్టార్లవారీగా పారిశుధ్య విధుల నిర్వహణకు శ్రమదానం కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలనిపిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలకసంస్థ నుంచి కూడా పారిశుధ్యం సిబ్బందిని, పంచాయతీల సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు సిద్ధమయ్యారు. తిరుమలలో భక్తుల సంచారం అధికంగా ఉండే సిఆర్ఒ, యాత్రికుల వసతి సముదాయాలు, ఆలయం పరిసరాలు, ఆస్థానమండపం, మాఢవీధులు, వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్‌లు, లడ్డూ వితరణశాలల వద్ద అదనపు డిప్యూటేషన్ సిబ్బంది సేవలను విరివిగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించారు.

## నందమూరి సుహాసినితో కాసాని వీరేష్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమితులైన నందమూరి సుహాసిని గురువారం ఆమె నివాసంలో టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలియజేశారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పార్టీ కార్యక్రమాలు, త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా జరుగనున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల ప్రత్యేక సభల గురించి సుహాసినికి వివరించారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన భవనం షకీలారెడ్డి గురువారం కాసాని జ్ఞానేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్ష పదవిలో తనను నియామకం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు స్వీట్లు పంచి ఆమె సంతోసాన్ని వ్యక్తం చేశారు.

## చెన్నై సూపర్‌కింగ్స్‌ను చితక్కొట్టిన రాజస్థాన్ రాయల్స్

**32 పరుగుల తేడాతో విజయం**

**5 వికెట్ల నష్టానికి రాజస్థాన్ రాయల్స్ 202**

**170 పరుగులకే పరిమితమైన చెన్నై సూపర్‌కింగ్స్**



**జైపూర్, ఏప్రిల్ 27:** చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 32 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో చెన్నై సూపర్‌కింగ్స్ విఫలమైంది. 20 ఓవర్లలో చెన్నై 6 వికెట్లు కోల్పోయి 170 పరుగులకే పరిమితమైంది. ధోనీ సేన(చెన్నై)లోని శివమ్‌దూబె 52 పరుగులు, రుతురాజ్ గైక్వాడ్ 47 పరుగులతో చెలరేగి పోయినా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. తొలుత బ్యాటింగ్ చేపట్టిన రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోర్ సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వీజైస్వాల్ 43 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 పరుగులు చేశాడు. జోస్ బట్లర్ 21 బంతుల్లో 4 ఫోర్లతో 27 పరుగులు, సంజూశాంసన్ 17 బంతుల్లో 17 పరుగులు, ధ్రువ్‌జురెల్ 15 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 పరుగులు, దేవ్‌దత్ పడిక్కల్ 13 బంతుల్లో 4 ఫోర్లతో 23 పరుగులు చేశాడు. చెన్నై బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే 2, మహీశ్‌తీక్షణ, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ పడగొట్టారు. రాజస్థాన్ బౌలర్లలో ఆడమ్‌జంపా 3, అశ్విన్ 2 వికెట్లు తీశారు.

## మే 2న హస్తినకు సిఎం కెసిఆర్ పయనం

### 4న బిఆర్ఎస్ జాతీయ కార్యాలయం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** ఆరు నెలల విరామం తర్వాత మే 2న బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెళ్లనున్నారు. మూడు, నాలుగు రోజుల పాటు అక్కడే ఉండనున్న కెసిఆర్ జాతీయ రాజకీయాలపై అందుబాటులో ఉన్న జాతీయ నేతలను కలిసి చర్చించనున్నారు. నాలుగో తేదిన ఢిల్లీలో నిర్మాణంలో ఉన్న బిఆర్ఎస్ జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవాన్ మాన్‌సింగ్‌తో పాటు ఆర్థిక, రాజకీయ రంగాలకు చెందిన నిష్ణాతులు, పలువురు రిటైర్డ్ ఐఏఎస్, ఐపిఎస్‌లను కలవనున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయంగా కూటమి ఏర్పాటు చేసే దిశగా బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సిఎం కెసిఆర్ సైతం ఈ అంశంపై జాతీయ స్థాయి నేతలతో చర్చించనున్నట్లు సమాచారం.



## ఇంటర్ బోర్డును ముట్టడించిన టిఎన్ఎస్ఎఫ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** వేసవి తరగతుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే తెలంగాణ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గురువారంనాడు ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడి జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్పొరేట్ కాలేజీలు వేసవి తరగతుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ చేపడుతున్న కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు వారి నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలోని అనేక కార్పొరేట్ కాలేజీలు వేసవి తరగతుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అనేక ప్రైవేటు కాలేజీల్లో పిఆర్వోల ద్వారా అడ్మిషన్లు చేపడుతున్నారని ఈ కాలేజీలపై తనిఖీలు నిర్వహించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డును ముట్టడి చేస్తుండగా టిఎన్ఎస్ఎఫ్ నేతలను పోలీసులు అరెస్ట్ చేసి అబిడ్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## రూ.7,380 కోట్ల బిడ్డింగ్‌ను పొందిన ఓఆర్ఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** దేశంలో రహదారి రంగంలో జరిగిన అతిపెద్ద అసెట్ మానిటైజేషన్ ఒప్పందాలలో ఒకటిగా తెలంగాణ ప్రభుత్వం జరిపిన ఒప్పందం నిలువనుంది. గురువారం ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్ టోల్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్(టీవోటీ) ప్రాతిపదికన నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)ను దక్కించుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఇందుకోసం హెచ్ఎండిఏ నవంబర్ 9, 2022న అంతర్జాతీయంగా టెండర్లు పిలిచింది. అనంతరం ఔటరన రింగ్ రోడ్డు లీజ్ టెండర్లను ఖరారు చేసింది. టెండర్లలో మొత్తం 11 సంస్థలు పాల్గొన్నాయి. ఎన్‌హెచ్ఏఐ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలిచామని అధికారులు తెలిపారు. ఆ ప్రక్రియ వివరాలను చివరి నిమిషం వరకు గోప్యంగా ఉంచడ గమనార్హం. ఐఆర్‌బి కంపెనీ రూ.7380 కోట్లకు దీనిని దక్కించుకుంది. ఇప్పుడు 30ఏళ్ల పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ, టోలు వసూలు సదరు సంస్థే బాధ్యతలు చేపట్టనుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఒప్పందం రాష్ట్రానికి గణనీయమైన ఆదాయం తెచ్చిపెడుతుదంని, ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. దేశంలోని రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల కోసం ఖరారు చేసిన ఉత్తమ బిడ్‌లలో ఇది ఒకటి అని చెప్పారు.

**సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ హర్షం**

ఐఆర్‌బితో జరిగిన ఒప్పందంపై సిఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ లావాదేవీతో పెట్టుబడి అవకాశాలకు మరింత ప్రోత్సాహం వస్తుందని, మౌలిక సదుపాయలు, రాష్ట్ర అభివృద్ధికి ఇది తలుపులు తెరుస్తుందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ స్పందిస్తూ ప్రభుత్వం అనుసరించిన సులభతర విధానాలే పెట్టుబడుల ఆకర్షణకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. వ్యాపారాలను స్థాపించాలన్నా, విస్తరించాలన్న తెలంగాణకే అనుకూలమని మరోసారి స్పష్టమైందన్నారు.

## చదువుల రేడుకు షోడశాభిషేకాలు

### భక్తుల సంబరాలు

### గురుదక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభి.షేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి గురు దక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.



అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ వి కె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

## రైలు కిందపడి విద్యార్థి ఆత్మహత్య

**సంతబొమ్మాళి (శ్రీకా కుళం జిల్లా), ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** పరీక్షలో ఫెయిల్ అయ్యానని అవ మానభారంతో తనువే చాలించాలనుకున్నాడు ఓ విద్యార్థి. ఏకంగా రైలు బండికి ఎదురెల్లి ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన గురువారం ఉదయం టెక్కలిలో జరిగింది. శ్రీకాకుళం జిల్లా సంత బొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామానికి చెందిన బాలక తరుణ్ (17) అనే విద్యార్థి టెక్కలిలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. బుధవారం ఇంటర్‌ఫలితాలు వెలువడ డంతో తరుణ్ అన్ని సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యాడు. ఈ అవమాన భారం తట్టుకోలేక గురువారం టెక్కలిలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్‌పై గురువారం ఉదయం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్థాపానికిగురై తరుణ్ ఆత్మహత్యకు పాల్పడినట్టు స్పష్టమవు తుంది.

తల్లిదండ్రులు బాలక కృష్ణారావు, దమ యంతి చెన్నైలో కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరి పెద్ద కుమారుడు విశాఖపట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తు న్నాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సకల సౌకర్యాలతో సమీకృత ఆర్థిక భవనం నిర్మాణం

### ఏలూరులో రూ.10 కోట్లతో నిర్మించిన సముదాయాన్ని ప్రారంభించిన ఎపి మంత్రి బుగ్గన

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆహ్లాదకర వాతావరణంలో చాలా అనుకూలమైన పని వాతావరణం కల్పిస్తూ సుమారు రూ.10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాన్ని అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాద్ అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రూ.10 కోట్లతో నిర్మించి అన్ని వసతులు కల్పించి జిల్లా సమీకృత ఆర్థిక భవనాన్ని గురువారం రాష్ట్ర మంత్రి రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణ, ఖజానా డైరెక్టర్ కెవి.మోహనరావు, డైరెక్టర్ ఆఫ్ వర్క్ అక్కౌంట్స్ సిహెచ్‌కె.మల్లేశ్వరరావు, ఏపిసిఎఫ్ఎస్ఎస్ సిఇఓ బి.సునీల్ కుమార్ రెడ్డి, ఎపిజిఎల్ఐ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు, స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఎపిఇడబ్ల్యుఐడిసి ఎండి సి.దీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఆర్కిటెక్ ప్రమాణాలతో వివిధ శాఖల భవనాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కిటెక్చరల్ బోర్డు (ఏపిఎస్‌బి)ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఆయా ప్రభుత్వ భవనాలు వినియోగం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఒక నిర్మాణాత్మక పద్దతి ప్రకారం డిజైన్ రూపొందించి నిర్మించడం జరుగుతుందన్నారు.

గత కట్టడాలకు ప్రస్తుత కట్టడాలకు ఎంతో వ్యత్యాసం కనబడుతుందన్నారు. ఏసిలపై పూర్తిగా ఆధార పడకుండా తాజా గాలి, వెలుతురు వచ్చేలా భవన నిర్మాణాలు వుంటాయన్నారు. దేశంలో మన రాష్ట్రంలోనే ఈ పద్ధతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.

## వరదరాజస్వామి ఆలయానికి మహర్దశ

### పునర్నిర్మాణానికి భూమి పూజ



వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగాఉన్న ప్రసన్న వరద రాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి హాజరయ్యారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పురాతన ఆలయాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మహర్దశ కల్పిస్తున్నారు. గత మార్చి 1న శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత రాజుల కాలంలోనిర్మించిన ఆలయాలు శిధిలావస్థకు చేరుకోవటంతో జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఒకే ఒక వైష్ణవ దివ్యక్షేత్రమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో పలుమరమ్మత్తులు చేపట్టుటకు నిర్ణయించారు.

అయితే దేవాదాయశాఖ స్థపతి సూచనలతో ఆలయ నిర్మాణం శిధిలమైందని గోడలు కాలం చెల్లాయని కాబట్టి కొత్త ఆలయం నిర్మించక తప్పదని సూచించారు. ఈ మేరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన ఆలయాధికారులతో చర్చించిన తరువాత సుమారు రూ.6కోట్లతో ఆలయ పునర్ని ర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

శ్రీకాళహస్తి నడిబొడ్డులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు సుమూహూర్తంగా గురువారం నిర్ణయించారు. ఈ భూమి పూజా కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్ స్వామి హాజరయ్యారు.

ఆలయఅర్చకులు శ్రీనివాస శర్మ, వేదపండితులు బాలసుబ్రమణ్యంల పర్యవే క్షణలో పూజా కార్యక్రమాలు రూపొందించారు. మొదట ఉత్సవర్లకు ప్రత్యేంగా అలంకరించారు. ఎదురుగా హోమగుండంను ఏర్పాటు చేసారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ సంకల్పం చేసారు. స్వామి అమ్మవార్లకు పూజలు జరిపారు. హారతులిచ్చారు. తరువాత వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రత్యేకంగా ఆహ్వానించిన వేదపండితులు హోమాలు జరిపారు. తరువాత పూర్ణాహుతి అందించారు.

వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు త్రిదండి రామచంద్ర రామానుజ జియర్‌స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తుల నుద్దేశించి మాట్లాడుతూ సృష్టిలో ప్రతి వస్తువుకు, ప్రతి జీవికి ఏదో ఒక దశలో నిర్వీర్య స్థితి ఉంటుందన్నారు. అలాగే వరదరాజస్వామి ఆలయానికి కాలం చెల్లిందన్నారు. ఇక్కడదేవస్థానం ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు.

## దేశ భద్రత విషయంలో జోక్యం చేసుకోం!

### తిరుమలలో హెలికాప్టర్ల చక్కర్లపై ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ భద్రత, పవిత్రత కాపాడే విష యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కఠినంగా వ్యవహరిస్తుందని, ఇదే సమయంలో దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకోలేమని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెల్లడించారు.

తిరు మల క్షేత్రం నోఫ్లయింగ్ జోన్ పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనలు అతిక్రమించి రెండురోజుల క్రిందట మూడు హెలికాప్టర్లు కొండపై ఎగరడంతో సర్వత్రా ఆందోళనకలిగింది. ఒక్కసారిగా మూడు హెలికా ప్టర్లు శేషాచలంకొండలపై దేవదేవుని ఆలయానికి సమీపంలో చక్కర్లుకొట్టడం జరిగింది. ఈ విష యంపై గురువారం ఉదయం తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మీడియాప్రతినిధులు వివరణ కోరారు. ఈ విషయంపై ఆయన సానుకూల ధోరణితోనే స్పందించారు. తిరుమలలో రెండురోజుల క్రిందట సాయంత్రం మూడు హెలికాప్టర్లు ఎగరడంపై వివరణఇస్తూ ఆ హెలికాప్టర్లు (ఆర్మీ) మిలిటరీకి చెందిన వని తేలిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన అంశంలో టిటిడి జోక్యంచేసుకోదని, పాలకమండలి కూడా దీనిపై స్పందించదన్నారు.

నోఫ్లయింగ్ జోన్ అమలులో ఉందని, తిరుమల గగన తలంపై విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం నిషేధం ఉందన్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలు, దేశభద్రతకు సంబంధించి నేవీ, ఆర్మీ విభాగం వెళ్ళినపుడు స్పష్టత వస్తుందన్నారు. అంతేగానీ దీన్ని రాద్దాంతంచేయడం, అపోహలు సృష్టించడం మంచిదికాదన్నారు.

# భోళాశంకర్ ఇంటర్వెల్ సీక్వెన్స్, షూటింగ్.., డబ్బింగ్ ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి , స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ ప్రాజెక్టు భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2023 క్రేజీయస్ట్ ప్రాజెక్టుల్లో ఒకటి.. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి, షావర్ అలీ, వజ్ర, ఫైటర్స్ ఇతర ప్రముఖతారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్న భారీ ఇంటర్వెల్ సీక్వెన్స్ హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. కాగా మేకర్స్ పూజా కార్యక్రమలతో



డబ్బింగ్ పనులను గురువారం ప్రారంభించారు.. జూన్ చివరి నాటికి భోళాశంకర్ షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. క్రియేటివ్ కమర్షియల్స్ తోకలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్‌తోపాటు లావిష్‌గా షూట్ చేసిన పాటలు ఉంటాయి.. మెహర్ రమేష్ ఈచిత్రంలో చిరంజీవిని పూర్తి స్టైలిష్ మాస్ అవతార్‌ను ప్రజెంట్ చేస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తమన్నా హీరో యిన్‌గా నటిస్తోంది.. కీర్తి సురేష్, చిరంజీవికి సోదరిగా నటిస్తోంది.. టాలెంటెడ్ యాక్టర్ సుశాంత్ లవర్‌బాయ్ పాత్రలో నటిస్తున్నారు. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత.. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం హాలిడే లాంగ్ వీకెండ్ కలిసొచ్చేలా భోళాశంకర్ ఆగస్టు 11న ప్రంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఆగస్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సంగతి తెలిసిందే..

## ‘మేమ్ ఫేమస్’ సెకండ్ సింగిల్



రైటర్ పద్మభూషణ్ బ్లాక్ బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్ చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేమ్ ఫేమస్... సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్ర పోషించటంతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ని అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, పార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. కల్యాణ్ నాయక్ సంగీతం అందించారు.. ఫస్ట్‌సింగిల్ అయ్యయ్యో ప్లజెంట్ మెలోడీకి అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇపుడు సెకండ్ సింగిల్ మినిమమ్‌ను లాంచ్ చేశారు.. ఇది మొదటి దానికి పూర్తిగా భిన్నమైన ట్రాక్. ఈ మాస్ నెంబర్ యూత్ స్టైయిల్ స్వాగ్‌ను చూపుతోంది. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారుఎ.. కంపోజర్ కళ్యాణ్ నాయక్, కోటిమామిడాల తో కలిసి సాహిత్యం అందించారు.. సుమంత్ ప్రభాస్, మణి ఏగుర్ల, మౌర్య చౌదరి గ్రామీణ ప్రాంతాల్లో చిచోరా బ్యాచ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.. ఇది యూత్‌తోపాటు మాస్‌ను అలరించేలా ఉంది.. జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

**నాందితో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల మరో యూనిక్, ఇంటెన్స్ ఉగ్రంతోవస్తున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహుగారపాటి, హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ఉగ్రం విశేషాలను మిర్నా మీనన్ మీడియాతో మాట్లాడారు.**

**మీ ప్రయాణం గురించి చెప్పండి? ఉగ్రం ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
నేను డెవలపర్‌ని దుబాయిలో ఇంజనీర్‌గా పనిచేశాను. తర్వాత కేరళ వచ్చి పనిచేశాను. కానీ చిన్నప్పటి నుంచి సినిమా ఇష్టం.. యాక్టర్ అవ్వాలని ఉండేది.. ఒక రోజు దర్శకుడు అమీర్ నుంచి కాల్ వచ్చింది.. తమిళ్‌లో ఆర్యతోనటించే అవకాశం వచ్చింది.. అలా నా యాక్టింగ్ కెరీర్ మొదలైంది.. తర్వాత మోహన్‌లాల్ గారి బిగ్ బ్రదర్‌లో చేశాను. అదే సమయలోలాక్ డౌన్ వచ్చింది.. దీని తర్వాత క్రేజీ ఫెలో చేశాను.. దీని తర్వాత సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారి జైలర్ సినిమాలో అవకాశం వచ్చింది...అది ఫస్ట్ షెడ్యూల్‌లో ఉండగానే ఉగ్రం దర్శకుడు విజయ్‌సంప్రదించారు.. అలా ఈ ప్రాజెక్టులోకి వచ్చాను..

**ఉగ్రంలో మిమ్మల్ని అకర్షించిన అంశాలు ఏంటి?**
నాందిటీం మళ్లీ కలిసి చేస్తున్న సినిమా ఉగ్రం.. దర్శకుడు విజయ్ గారికి వర్క్ నాకు చాలా ఇష్టం.. అలాగే నరేష్‌గారికి నేను అభిమానిని,.. ఉగ్రం కథ చెప్పినపుడే ఓకే చెప్పేశాను.. కథ చాలా




## ఇలాంటి పాత్ర చేయటం సవాలే..

ఆసక్తికరంగా ఉంటుంది.. ఇందులో నా పాత్ర ఛాలెంజింగ్‌గా ఉంటుంది.. కాలేజీ అమ్మాయిగా భార్యగా, ఒక బిడ్డకు తల్లిగా, ఇలా భిన్నమైన కోణాలు నా పాత్రలో కన్పిస్తాయి.. కెరీర్ బిగినింగ్‌లో ఇలాంటి పాత్ర చేయటం సవాలే.. ఆ సవాల్‌ని స్వీకరించి ఆ పాత్రను చేశాను.

**ఈ పాత్ర కోసం ఎలాంటి హోం వర్క్‌చేశారు?**
సెట్‌కి వచ్చే ముందు నేను హోం వర్క్‌చేస్తాను.. యాక్టింగ్‌ను ప్రొఫెషనల్‌గా నేర్చుకున్నాను... కాలేజీ అమ్మాయిగా చేసినపుడు భార్యగా కన్పించి నపుడు ఒక బిడ్డకు తల్లిగా చేసినపుడు ఆలోచనలో హావభావాల్లో స్పష్టమైన తేడాలు ఉంటాయి.. వాటి అన్నిటిపై ప్రత్యేక దృష్టిపెడతాను..

**కెరీర్ ఆరంభంలోనే బిగ్‌స్టార్స్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
ఈ విషయంలో నేను అదృష్టవంతురాలినని భావిస్తాను.. తెలుగులో కూడ మంచి ఆదరణ లభిస్తోంది..

**నరేష్‌గారితో పనిచేయటం ఎలా అన్పించింది?;**
నరేష్‌గారు చాలా కూల్‌గా ఉంటారు.. కామెడీ, సీరియస్ రెండు పాత్రలను అద్భుతంగా హ్యాండిల్ చేస్తారు.. కళ్లతో హావభావాలు పలికిస్తారు. గ్రేట్ కోస్టార్... నరేష్‌గారితో వర్క్ చేయటం మంచి అనుభూతి

**ఇందులో మీపాత్ర గ్లామర్‌గా ఉంటుందా?**
ఇందులో ఒక పాట బెంగళూరులోషూట్ చేశాం.. ఈపాట కూడ కథలో భాగంగానే ఉంటుంది. నేను ఇందులో బాధ్యతగల గృహిణిగా కన్పిస్తా... తన ఓ పోలీస్ అధికారికి భార్య.. ఆ పాత్రకు ఎంత గ్లామర్ కావాలో అంత ఉంటుంది.

**ఉగ్రంలో ఎక్కువగా రాత్రి వేళల్లో షూట్ చేశారు కదా..?**
75 రోజుల వర్కింగ్ కాల్షీట్‌లో 66 రోజులు నైట్ షూట్ చేశాం... కంటిన్యూగా 15 రోజులు నైట్‌షూట్‌లో 48 గంటలు బ్రేక్ లేకుండా చేశాం... ఇది డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్, భారీ వర్షం, హైవేపై దుమ్ములో షూట్ చేశాం..

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
వెట్రిమారన్‌గారి కథతో అమీర్‌గారి దర్శకత్వంలోఓసినిమా ఉంటుంది.. మలయాళంలో మరో సినిమా చేస్తున్నా.




## ఇండస్ట్రీలో 50గోల్డెన్ ఇయర్స్ కంప్లీట్

నరేష్ వీకే పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్నారు. నరేష్, పవిత్రా లోకేష్ కలిసి నటిస్తున్న చిత్రం మళ్లీ పెళ్లి, తెలుగు, కన్నడ భాషల్లో రూపొందుతోంది.. విలక్షణమైన కథతోపూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్నిమెగా మేకర్ ఎంఎస్ రాజు రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ నిర్మిస్తున్నారు.. ఇప్పటికే



విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, గ్లింప్స్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. గురువారం ఈచిత్రంలోని ఉరిమే కాలమా పాటను విడుదల చేశారు.కథలో కీలకమైన ఈపాటను సురేష్ బొబ్బిలి హా ంటింగ్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు.. నిజమైన ప్రేమ,నిధి థీమ్‌గా సాగిన ఈ పాటకు అనంత శ్రీ అద్భుతమైన సాహిత్యం అందించారు.. అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఎనర్జిటిక్‌గా ఆలపించారు.. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో నటించారు. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం నటిస్తున్నారు.ఈ ఏడాది వేసవిలో ఈచిత్రం విడుదల కానుంది.



## అందానికి లక్షల్లో లైకులు

తాప్సీ పన్ను.. ‘ఝుమ్మంది నాదం’ చిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది.. అనంతరం స్టార్ హీరోలతో నటించింది.. అమ్మడికి చాలా సక్సెస్‌లు దక్కినా స్టార్‌డమ్ ఒకింత లభించలేదు. దీంతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది..అక్కడ వరుసగా సినిమాలు చేస్తూ మరోవైపు టాలీవుడ్‌లో కూడ సినిమాలు చేసి అక్కడ మాత్రం మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది.. ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ చిత్రాలకు మోస్ట్ వాంటెడ్ అన్నట్టుగా మారింది.. కాగా అమ్మడు ఇటీవల కొన్ని తాజా ఫొటోలను పోస్ట్‌చేసింది.. తాజాగా చీరకట్టులో నడుము భాగాన్ని చూపిస్తూ తాపీగా తాప్సీ ఇచ్చిన ఫోజుకు కుర్రకారు గుండెలు గుభేలు అయ్యాయని కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. తాప్సీ అందానికి ఎంతటి వారైనా సరే ఫిదా కావాల్సిందే అంటున్నారు. స్లీవ్‌లెస్ అందాలతోపాటు నడుము ముడతలు చూపించిన తాప్సీ అందానికి లక్షల్లో లైక్స్ వచ్చిపడుతున్నాయి. ఆమెను ఇలాంటి హాట్ ఫోజులో చీరకట్టులోఎన్నడూ చూడలేదని ఇలాంటి ఫొటోలు చాలా కొత్తగా ఉన్నాయంటూ ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు..ఆమెను ఇలా చీరకట్టులో చూసిన ప్రతిసారి ప్రతిఒక్కరూ చూపుతిప్పుకోలేక పోతున్నారు.

## శ్రీ విష్ణు హీరోగా... సామజవరగమన..

శ్రీ విష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సామజవరగమన... ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ తోకలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. ఈసినిమాలో శ్రీ విష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సరదాగా సాగే ఈచిత్రం టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. చిన్న విషయాలకు కూడ చిరాకుపడే యువకుడిగా శ్రీవిష్ణు కన్పించారు.. కాలేజీ రోజుల్లో ఓ అమ్మాయిని ప్రేమిస్తాడు.. కానీ ఆమె అతనికి రాఖీ కడుతుంది.. అప్పటి నుంచి అమ్మాయిలు తనకు ప్రపోజ్ చేసినపుడల్లా రాఖీ కట్టించుకుంటాడు.. ప్రేమపై నెగెటివ్ అభిప్రాయాన్ని పెంచుకుంటాడు.. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్‌అద్భుతంగా ఉంది..అతని డైలాగులు, ఫ్రస్టేషన్, ఫ్రెష్ నెస్‌ని తీసుకొచ్చాయి.. కామెడీ ఎంటర్‌టైనర్‌లను డీల్ చేయటంలో తనకు తానే సాటి అని రామ్‌అబ్బరాజు మరోసారి నిరూపించు



కున్నారు.. టీజర్‌లో దాదాపు ప్రతి సీక్వెన్స్‌లోనూ హ్యూమర్ ఉంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో శ్రీవిష్ణు మాట్లాడారు.. ఇది కంప్లీట్ ఎంటర్‌టైనర్ అన్నారు.ఇంత ఎంటర్‌టైనర్‌ను తాను ఎపుడూ చేయలేదన్నారు. నిర్మాత రాజేష్‌గారు కోవిడ్ సమయంలో ఈ కథతో వచ్చినపుడు ఆయన మారేడుమిల్లి, భైరవకోన తరహాలో ఉంటుందని అనుకున్నానని, కానీ ఇది సూపర్‌ఫన్ సబ్జెక్టు కథ అన్నారు. కథ విన్నపుడే చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.. రెండు గంటలపాటు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ కథను రామ్‌చెప్పగానే బాగా నచ్చిందన్నారు.ఎంటర్‌టైన్‌మెంట్ నాజోనర్ అన్నారు. ఇలాంటి సినిమాచ చేసిచాలా రోజులైం దన్నారు.. కార్యక్రమంలో రాజేష్ దండా, రెబా మోనికా జాన్,రామ్ అబ్బరాజు, గోపీసుందర్ మాట్లాడారు. మే 18న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

**అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డి క్రేజీకాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ఏజెంట్.. ఈనెల 28న విడుదల కానుంది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్,సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అఖిల్‌కు జోడీగా సాక్షి వైద్య హీరోయిన్‌గాఈ నటించింది.. ఈనేపథ్యంలో హీరోయిన్ సాక్షి వైద్య మీడియాతో మాట్లాడింది.**

**ఏజెంట్ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?;**
కోవిడ్ సమయంలోకాలేజ్ కూడ లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది.. నాకు ఖాళీ ఉండకుండా ఏదో ఒకటి చేయటం అలవాటు.. ఆ సమయంలో సోషల్‌మీడియాలో రీల్స్ చేశాను.. అందులో కొన్ని వైరల్ అయా ్యయి.. నా ఫ్రెండ్స్, ఆడిషన్స్‌కు వెళ్లమని సలహా ఇచ్చారు.. ముంబైలో కొన్ని ఆడిషన్స్ ఇచ్చాను.. కొన్ని అవకాశాలు వచ్చాయి కానీ నాకు పెద్దగా నచ్చలేదు.. ఆ సమయంలో ఇక్కడ




ప్రొడక్షన్ మేనేజర్ కాల్‌చేసి సినిమా గురించి చెప్పారు.. మొదట నమ్మలేదు.. తర్వాత ముంబైలో ముఖేష్ అనే కాస్టూ ్యమ్స్ డైరెక్టర్, చాలా పెద్ద ప్రొడక్షన్ హౌస్ , పెద్ద డైరెక్టర్, బిగ్ కోస్టార్ చలా మంచి అవకాశం అని చెప్పారు.. తర్వాత ఇక్కడికి వచ్చి ఆడిషన్స్ ఇచ్చాను.. సురేందర్‌రెడ్డిగారికి నచ్చింది.. అలా ఏజెంట్ ప్రాజెక్టులోకి వచ్చాను.

**మీ కుటుంబ నేపథ్యం ఏంటి?**
మాది ముంబైలోని థానే, స్కూల్ కాలేజ్ అక్కడే జరిగింది.. నేను ఫిజియోథెరపిస్ట్‌ని, ఇపుడు నటిగా మారాను (నవ్వుతూ)

**ఏజెంట్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఏజెంట్ కంప్లీట్ యాక్షన్ థ్రిల్లర్.. అయితే సినిమా , జీవితం ప్రేమలేకుండా పూర్తవ్వదు.. ఇందులో ఏజెంట్‌కి ప్రేయసిగా కన్పిస్తా.. ఏజెంట్ మొత్తం సీక్వెన ్స మాతోనే మొదలువుతుంది.

**అఖిల్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**
అఖిల్ గ్రేట్ పర్సన్.. చాలా హంబుల్. చక్కగా మాట్లాడతారు. తన నుంచి చాలా నేర్చుకున్నాను..
ఇది మీ మొదటి సినిమా ..ఇప్పటికే చాలా ప్రశంసలు వచ్చాయి.. ఎలా అన్పిస్తోంది?;
చాలా ఆనందంగా ఉంది.. తెలుగు ప్రేక్షకులు మనసు చాలా గొప్పది.. చాలా అభిమానిస్తున్నారు.. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.. తెలుగు నేర్చుకుంటున్నాను.

**ఏజెంట్‌లో మీ పాత్రకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?**
ఏజెంట్‌లో నాది కీలకమైన పాత్ర . నటించటానికి ఆస్కారం ఉండే పాత్ర.. నా మొదటిసినిమాకే ఇంత పెద్ద సినిమా దొరకటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు సురేందర్‌రెడ్డిగారుచాలా సపోర్ట్‌చేశారు.

**ఈచిత్రం ఎలాంటి అనుభూతి ఇస్తుంది?**
ఏజెంట్ మసీవ్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ఏజెంట్ యాక్షన్, థ్రిల్‌ప్రేక్షకులకు అడ్రినలిన్ రష్ ఇస్తుంది.. అందరూతప్పకుండా థియేటర్‌లో చూడాల్సిన సినిమా ఇది..

**అఖిల్‌తో డ్యాన్స్ చేయటం ఎలా అన్పించింది?**
చాలా ఎంజాయ్ చేశాను.. నేను భరతనాట్యం నేపథ్యం నుంచి రావటం వల్ల స్టెప్పులు త్వరగా నేర్చుకోగలిగాను.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
వరుణ్‌తేజ్‌గారితో ఓ సినిమా చేస్తున్నా.

# జిడ్డు, చెమటకాయలకు పరిష్కారం

వేసవిలో విపరీతమైన చెమట, డీహైడ్రేషన్.. ఈ సమస్యల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీటి కారణంగానే వేసవిలో చెమటకాయలు ఎక్కువగా బాధిస్తుంటాయి. వాటితో పాటు ట్యాన్, సన్‌బర్న్.. వంటి సమస్యలు కూడా తోడవడంతో సౌందర్యపరంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ముఖం మెడ, వీపు వెనుకభాగం, చేతులు.. మొదలైన ప్రాంతాల్లో సమస్యలు తలెత్తితే ఇబ్బంది ఇంకాస్త ఎక్కువయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. అందుకే వాటి నుంచి విముక్తి పొందేందుకు చాలామంది మార్కెట్లో లభ్యమయ్యే రసాయనాలు కలిగిన రకరకాల ఉత్పత్తులను ఆశ్రయిస్తూ ఉంటారు. వాటికి బదులుగా కొన్ని సహజసిద్ధమైన చిట్కాలు అనుసరించడం ద్వారా కూడా సులభంగా ఉపశమనం పొందచ్చు.



**ఓట్‌మీల్స్‌తో...** స్నానం చేసే నీటిలో ఓట్స్ కలుపుకోవడం ద్వారా వేసవిలో ఎదురయ్యే చర్మ సంబంధిత సమస్యల నుంచి చాలావరకు ఉపశమనం లభిస్తుంది. ఓట్స్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడం ద్వారా మూసుకుపోయిన స్వేదగ్రంధులు తెరచుకునేలా చేస్తాయి. తద్వారా చెమటకాయలు తగ్గడంతో పాటు వాటివల్ల కలిగే దురద, మంట.. వంటివి కూడా తగ్గుముఖం పడతాయి. ఈ ఫలితం పొందడానికి స్నానం చేయడానికి కాసేపటి ముందు గోరువెచ్చని నీటిలో రెండు లేదా మూడు కప్పుల ఓట్స్ వేసి కాసేపు నాననివ్వాలి. బాత్‌టబ్‌లో స్నానం చేసేటప్పుడు ఈ చిట్కాను అనుసరిస్తే మరింత మెరుగైన ఫలితం పొందచ్చు.

**ముల్తానీమట్టితో...** సూర్యరశ్మి కారణంగా సన్‌బర్న్, ట్యాన్.. వంటి సమస్యలు తలెత్తడం సహజం వాటి నుంచి విముక్తి పొందేందుకు ముల్తానీ మట్టి చక్కగా ఉపయోగపడుతుంది. దీనికోసం రెండు చెంచాల



ముల్తానీమట్టిలో సరిపడా రోజ్‌వాటర్ వేసి బాగా మిక్స్ చేయాలి. సమస్య ఉన్న ప్రదేశంలో ఈ మిశ్రమాన్ని అప్లై చేసి పూర్తిగా ఆరేంత వరకు వేచి ఉండాలి. ఆ తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకోసారి చొప్పున వారం రోజుల పాటు క్రమం తప్పకుండా చేయడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఆసక్తి ఉన్నవారు ముల్తానీమట్టికి బదులుగా చందనం లేదా గంధం కూడా ఉపయోగించవచ్చు.

**ఐస్‌క్యూబ్స్‌తో...**

చెమటకాయలు, వాటి వల్ల వచ్చే దురద, మంట.. వీటి నుంచి విముక్తి పొందడానికి ఇంట్లో లభ్యమయ్యే ఐస్‌క్యూబ్స్‌ని ఉపయోగిస్తే చాలు. కాటన్ లేదా మెత్తని వస్త్రంలో కొన్ని ఐస్‌క్యూబ్స్ వేయాలి. దానిని మూటలా కట్టి దాంతో సమస్య ఉన్న ప్రదేశంలో మృదువుగా అద్దుకోవాలి. తరచూ ఇలా చేయడం ద్వారా ఉపశమనం లభిస్తుంది.

**కీరాదోసతో....** వేసవిలో మనకి ఇటు అందం పరంగా, అటు ఆరోగ్య పరంగా అధిక ప్రయోజనాలు అందించే



వాటిలో కీరాదోస ఒకటి. దానిని ముక్కలుగా కోసి సమ్యస ఉన్న ప్రాంతంలో వాటితో రుద్దడం.. లేదా కీరాదోసను మెత్తని గుజ్జులా చేసి సన్‌బర్న్, ట్యాన్, చెమటకాయలు.. మొదలైనవి ఉన్న ప్రాంతంలో దానిని అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా సమస్య తగ్గుముఖం పట్టేలా చేయచ్చు. అలాగే దీనిని ఉపయోగించడం ద్వారా చర్మానికి సహజసిద్ధంగా చల్లదనం లభిస్తుంది. ❑

# 'బ్లూపాటరీ' కళకు పునరుజ్జీవం..

**గులాబీ నగరం జయపుర పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చేవి బ్లూపాటరీనే. అయితే, వాటి గురించి మాట్లాడటం మొదలుపెడితే.. కచ్చితంగా లీలా బోర్దియా గురించి కూడా చెప్పుకోవాలి. ఎందుకంటే అవసాన దశలో ఉన్న ఈ కళకు పునరుజ్జీవం ఇచ్చింది ఆవిడే మరి. ఆ కథ ఏంటో తెలుసుకుందాం ..**

నలుగురికి ప్రయోజనం చేకూరే విషయం అయితే చాలు.. అందుకోసం నాలుగు రోజులు కష్టపడినా పరవాలేదు అనుకునే తత్వం లీలా బోర్దియాది. కోల్‌కతాకు చెందిన ఆమె తండ్రి కార్ల ఫ్యాక్టరీలో ఎగ్జిక్యూటివ్. తల్లి సామాజిక సేవకురాలు. మదర్ థెరిసాతో కలిసి మురికివాడల్లో తిరుగుతూ ఆవిడ పేదలకోసం పనిచేసిన సందర్భాలు లీలపై ఎంతగానో ప్రభావం చూపించాయి. అందుకే, ఎక్కడ ఏ సేవాకార్యక్రమం నిర్వహిస్తోన్నా తనదే ముందడుగయ్యేది. రాజస్థాన్ విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పూర్తి చేశారు లీల. జయపురకి చెందిన ఇంజినీర్ కమల్ బోర్దియాను పెళ్లి చేసుకుని ఆ నగరంలోనే స్థిరపడ్డారు.

**వారికోసం ఏదైనా చేయాలని...** లీల మాంటిస్సోరి స్కూల్లో టీచర్‌గానూ కొన్నాళ్లు పనిచేశారు. నిత్యం ఏదో తెలుసుకోవాలి? ఏదో చేయాలన్న తపన కలిగిన ఆమె ఆ సమయంలో జయపుర చుట్టుపక్కల గ్రామాలను చూడటానికి వెళ్లారు. అక్కడ బ్లూపాటరీ (నీలిరంగు సెరామిక్ వస్తువుల) తయారీని చూసి ముచ్చటపడ్డారు. వారితో మాట్లాడితే.. ఆ కళ అవసాన దశకు చేరుకున్నదన్న సంగతి తెలిసి ఆవేదన చెందారు. ఉపాధి దొరక్క వలసెళ్లిపోతోన్న కళాకారులకు తానేదైనా చేయాలనుకున్నారు. ముందు వారికి దగ్గరయ్యేందుకు కొన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత ఆ ఉత్పత్తులను తానే అమ్మి పెట్టాలనుకొని కొన్ని ప్రయత్నాలు చేశారు. కొనడానికి ఎవరూ అంత తొందరగా ముందుకు రాలేదు. పట్టువదలకుండా ప్రయత్నిస్తే.. ఆర్నెల్ల తర్వాత కొంత విజయం సాధించగలిగారు. ఆ ఉత్పత్తులకు దేశవిదేశాల్లో మరింత ఆదరణ కల్పించేందుకు 1980లో 'నీర్జా ఇంటర్నేషనల్' పేరుతో సంస్థను స్థాపించారు. ఈ కళ కోసం లీల కష్టపడటం చూసిన వారంతా మునిగిపోయే పడవ మీద ప్రయాణిస్తున్నావని హెచ్చరించారు. అయినా సరే 'నేను చేస్తోన్న పని వల్ల ఎన్నో జీవితాలు బాగుపడతాయన్న ఆలోచన కష్టనష్టాల గురించి ఆలోచించనివ్వలేదు' అంటారామె. మార్పులెన్నో చేశారు. నిజానికి లీలకు అప్పటివరకూ ఈ కళ గురించి ఏమీ తెలియదు. వీటి తయారీలో ఎటువంటి అనుభవమూ లేదు. అయితేనేం! మనసుపెట్టి ఆలోచించి మార్పులెన్నో తెచ్చారు. పురాతన కళకు పునరుజ్జీవనం కల్పించాలని సంప్రదాయ నైపుణ్యానికి ఆధునిక శైలిని అద్ది కొత్త రకాల ఉత్పత్తులెన్నో తీసుకువచ్చారు. పెద్ద కుండీలూ, కుండలు వంటి సంప్రదాయ రకాలతో పాటు డోర్‌నాబ్‌లు, పూసలూ, క్యాండిల్ స్టాండ్‌లు, లాంతర్లు, కోస్టర్లు, పెర్‌ఫ్యూమ్ బాటిళ్లు.. ఇలా ఒకటేమిటి ఎన్నో రకాల్ని డిజైన్ చేశారు. క్రమంగా వినియోగదారుల అవసరాలూ, అభిరుచులకు అనుగుణంగా చేసిన ఈ మార్పులు ఎంతో ఆదరణ పొందాయి 500 ప్రత్యేక డిజైన్లతో సుమారు వెయ్యిరకాల ఉత్పత్తులను వీరు తయారు చేస్తున్నారు. వేలమంది హస్తకళాకారులకు ఉపాధినందిస్తున్నారు. ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద బ్లూ పాటరీ ఉత్పత్తిదారీ సంస్థ నీర్జా ఇంటర్నేషనల్. ఈ సంస్థ అతిపెద్ద ప్లేట్ (30 అంగుళాలు) తయారు చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లోనూ స్థానం సంపాదించుకుంది. బ్లూపాటరీ మీద కాఫీ టేబుల్ బుక్ రాసిన మొదటి సెరామిస్ట్‌గా లీల గుర్తింపు పొందారు. ఇంతేనా! ఈ సంస్థ మీద దేశ, విదేశీ సంస్థలెన్నో అధ్యయనాలు చేశాయి. జర్నల్స్ ప్రచురించాయి. సిబిఎస్‌సి బ్లూపాటరీ కళను పాఠ్యాంశంగానూ చేర్చింది. ఇలా గులాబీ నగరానికి నీలాల నగిషీలతో వెలుగులెన్నో తెచ్చారు లీలాబోర్దియా. అందుకే ఆమెను అక్కడివారంతా 'బ్లూపాటరీ క్వీన్'గా పిలుస్తారు. ❑







# చల్ల చల్లటి జిగర్ తండా

**జిగర్ తండా పేరు ఎప్పుడైనా విన్నారా! ఇది తమిళనాడు మధురైలో దొరికే చల్లచల్లటి పానీయం. వేసవిలో ఎండను తట్టుకోవాలంటే** ఇది తప్పకుండా తాగాల్సిందేనంటారు అక్కడి ప్రజలు. జిగర్ అంటే గుండె, తండా అంటే చల్లదనం. ఈ చల్లటి పానీయం ఎంతో రుచిగానూ ఉంటుంది తెలుసా! పైగా దీంట్లో ఉన్న పోషకాలు అనారోగ్య సమస్యలను దరిచేరనీయవు కూడా. జిగర్ తండాలో వాడే ఆల్మండ్ గమ్ శరీరాన్ని చల్లబరిచేందుకు ఉపయోగపడుతుంది. అంతేకాకుండా తక్షణ శక్తినిస్తుంది. కడుపులో అజీర్తి వల్ల వచ్చే మంట కూడా తగ్గుతుంది. కాబట్టి ఎలాంటి భయాలూ లేకుండా పిల్లలకూ ఇవ్వొచ్చంటారు. వేసవిలో మధురైలో ప్రతి వీధిలో తోపుడు బండ్లపై జిగర్ తండా దొరుకుతుంది. అదక్కడ అంత ఫేమస్ మరి.



**కావాల్సిన పదార్థాలు...**

బాదం జిగురు (ఆల్మండ్ పిసిన్)- మూడు చెంచాలు, కండెన్స్‌డ్ మిల్ -మూడు చెంచాలు, సన్నారీ సిరప్-మూడు చెంచాలు, చల్లటి పాలు-అరలీటరు, బటర్‌స్కాచ్ ఐస్‌క్రీం-తగినంత.

**తయారీ..** ఒక గిన్నెలో ఆల్మండ్ గమ్ వేసి, అందులో ఒకటిన్నర కప్పు నీళ్లు పోసి రాత్రంతా నానబెట్టాలి. దీన్నే హిందిలో గోండ్ అంటారు. అది ఉబ్బి దాని పరిమాణం రెండింతలవుతుంది. జెల్లీలా తయారువుతుంది. దానిపై గోధుమరంగులో పొట్టు ఏమైనా ఉంటే తొలగించి, నీటిని వడకట్టుకోవాలి. కొంచెం పెద్ద గిన్నె తీసుకుని అందులో కండెన్స్‌డ్ మిల్క్, నన్నారీ సిరప్, చల్లటి పాలు వేసికలపాలి. ఒక గ్లాసులో కాస్త ఆల్మండ్ గమ్ వేసి, దాంట్లో పాలమిశ్రమం పోసుకోవాలి. బాగా కలుసుకొని దానిపై రెండు స్కూపుల ఐస్‌క్రీం వేసుకోవాలి. పైన కూడా కొద్దిగా నన్నారి సిరప్‌ని చల్లుకొని డ్రైఫ్రూట్స్‌తో అలంకరించుకుంటే చల్లచల్లటి జిగర్ తండా ఇంకేముంది సర్వ్ చేసుకుని, తాగేయడమే. ❑

# ఉద్యోగ సంతృప్తికి సూత్రాలు



**నిన్నమొన్నటి దాకా ఆడవాళ్లు ఉద్యోగం చేయాలా వద్దా అని ఆలోచించేవాళ్లు. చేస్తే చేయొచ్చు, లేదంటే ఇంటి బాధ్యతలతో సరిపెట్టుకోవచ్చు. ఏదో ఒక మార్గాన్ని ఎంచుకునే అవకాశం ఉండేది. ఇప్పుడలా కాదు. దాదాపుగా తప్పనిసరే. ఈ క్రమం లో చేస్తున్న ఉద్యోగం సంతోషాన్ని, సంతృప్తిని ఇవ్వాలంటే కొన్ని సూత్రాలు అమలు చేయమంటున్నారు కెరియర్ గైడెన్స్ నిపుణులు.**

- మీరు చేపట్టిన వృత్తి మొక్కుబడిగా ఉంటే అది ఆనందాన్ని ఇవ్వకపోగా బరువులా తోస్తుంది. కనుక ఇష్టంగా చేయండి. అత్యున్నత స్థితికి వెళ్లడం లక్ష్యమవ్వాలి. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకుని, శ్రద్ధగా కృషి చేయండి మీ పట్టుదలే ఆశయ సిద్ధిని చేకూరుస్తుంది.
- అప్పగించిన పనుల్ని శ్రద్ధగా చేయండి. ఆ నేర్పూ నిజాయతీ మీకు గౌరవాన్ని తెచ్చిపెడతాయి. వెన్నుతట్టి ముందుకు నడిపించేవారిని ఎన్నడూ వదులుకోవద్దు. ప్రోత్సాహం, టానిక్‌లా పనిచేస్తుందని గుర్తుంచుకోండి. ఏ రంగంలోనైనా మంచి వ్యక్తులతోబాటు అవరోధాలు కలిగించేవారు, నిరుత్సాహ పరిచేవారు కూడా ఉంటారు. వారికి దూరంగా ఉండండి. అనుకున్నది సాధించడం మీదే దృష్టి కేంద్రీకరించండి.
- సీనియర్ల నుంచి మీరు చేయూత అందుకున్నట్లే జూనియర్లకు తగిన సాయం చేయండి. అది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మీ ఉన్నతికి కారణమవుతుంది. కంపెనీ సమావేశాల్లో ఇతరులు చెప్పింది వినడమే కాదు, మీ అభిప్రాయాలూ చెప్పండి. అవసరమైతే చర్చలూ జరపొచ్చు. మీ పనిని తోటివారు గమనించాలని ఎదురు చూడొద్దు. అది టియారా సిండ్రోమ్ అనిపించుకుంటుంది. మీ పని మీరు నిజాయతీగా చేయండి చాలు. ఫలితం అదే వస్తుంది. ❑

## చెలిచిట్కా



దోసెలపిండి పులిసినప్పుడు అందులో కొద్దిగా కొబ్బరిపాలు కలిపి చూడండి. దోసెలు కమ్మగా, రుచిగా వస్తాయి.

# ఒత్తిడి తగ్గించే వంటగది

మహిళలు, ఎక్కువ సమయం గడిపే చోటు వంటిల్లే. అది శుభ్రంగానే కాదు.. సౌకర్యకంగా, ఆహ్లాదం గానూ ఉండాలి. అప్పుడే దరిచేరదు.



- వంటగదిలో ఎంత తక్కువ సామాను ఉంటే అంత మంచిది.
- సరకులన్నింటినీ పై ర్యాకుల్లో సర్దేసి.. కింద అరల్లో రోజువారీ అవసరాలకు వాడేవే ఉంచుకోండి. అప్పుడే వంటగదీ చూడ్డానికి శుభ్రంగా ఉంటుంది.
- పప్పులు, మసాలా దినుసులు, సాస్‌లూ, పాస్తాలూ, నూనెలూ, నట్స్ వంటి వంటింటి సరకులన్నీ గాజు సీసాల్లో నింపితే ఏవి ఉన్నాయో, ఏవి అయిపోవచ్చాయో తెలుస్తుంది. పైగా పర్యావరణహితం కూడాను.
- వివిధ రకాల ఆహార పదార్థాల ప్యాకెట్లను కత్తిరించి వాటిల్లో గాలి చొరకుండా క్లిప్‌లు వచ్చాయి. వాటిని తీసుకుని.. అలాంటివన్నీ ఓ పెద్ద డబ్బాలో పెడితే పాడవ్వవు. అల్మారాలు చిందర వందరగానూ కనిపించవు.
- గ్యాస్ వెనక గోడలపై.. యాంటీగ్రీజ్ షీట్లు దొరకుతున్నాయి. వాటిని అంటిస్తే నూనె మరకలు చేరవు. వంటగదిలో ఓ బ్లాక్‌బోర్డు లేదా వాల్ బుక్ ఏర్పాటు చేసుకుంటే వంట ప్రణాళిక రాసుకోవచ్చు. ❑

# కౌమారంలో తోడుండాలి

**పిల్లలు కౌమారంలోకి అడుగుపెట్టాక తెలిసీ తెలియక ఆకర్షణలకు లోనవుతుంటారు. ఒకవేళ వారు ఎంచుకున్న వారు హింసించే వారైతే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆ విషయాన్ని ఎవరితో చెప్పుకోవాలో తెలియక సతమతమవుతుంటారు. అలాంటప్పుడు తల్లిగా మనం ఏం చేయాలంటే..**



**నిందించకండి..** సమస్యను వారంతట వారే చెప్పే స్వేచ్ఛ వాళ్లకుండాలి. తమ ఇబ్బందిని చెప్పినా నిందించొద్దు. విషయాన్ని పూర్తి వినాలి. తప్పు చేశామని కుంగిపోయేలా చేయక తోడు నిలవాలి.

**ధైర్యాన్నివ్వండి..** ఈ సమయంలో వారు మన నుంచి ఓదార్పు కోరుకుంటారు. అలాంటప్పుడే మన ప్రేమనీ, భరోసానుఅందించాలి. అప్పుడే వాళ్లు ఆ బంధం నుంచి బయటపడగలిగే ఆత్మవిశ్వాసాన్ని సంపాదించుకోగలరు. తాము ప్రేమిస్తున్న వ్యక్తి గురించి చెడుగా చెప్పకుండా పరిస్థితులు అర్థమయ్యేలా మాత్రమే చెప్పాలి. వాళ్లంతట వాళ్లే తెలుసుకున్నప్పుడు దాన్నుంచి బయటకు రాగలరు.

**ఒత్తిడి చేయొద్దు..** అమ్మాయి ప్రేమించిన వ్యక్తి మంచివాడు కాకపోతే విడిపొమ్మని నేరుగా చెప్పకండి. బెదిరింపులు అసలే వద్దు. వారంతట వారే ఆ నిర్ణయం తీసుకోడానికి సిద్ధమైతేనే వాళ్లు దృఢంగా తయారువుతారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితి ఎదురైనా సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

- శుభ్రం చేయడానికి వాడే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. పూల్ సరఫరా చేసే కంపెనీల సూచనలు పాటిస్తే మంచిది.
- పిల్లలు పూల్‌లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.
- స్విమ్మింగ్ సీజన్‌కు ముందు పూల్‌ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్‌లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.
- ఒకవేళ నీరు మురికిగా ఉంటే. ఆ నీటిని పారబోసి, పూల్‌ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి. ❑

# కైకేయి

'గాలీవానావస్తే కథే లేదు' అన్నట్లుగా దశరథ మహారాజు మూడవ భార్య కైక లేకపోతే రామాయణ మహాకావ్యం ఉండదు. ఆమె తండ్రి అశ్వపతి, సోదరుడు యధాజిత్. స్వతహాగా పుత్రకామేష్టి యాగ ఫలితంగా దశరథుడి పుత్రులుగా పుట్టిన రామలక్ష్మణ భారత శత్రుఘ్నులలో జ్యేష్ఠుడైన రాముడిని తన, తనయుడిగా ఆదరించి, లాలనతోప్రేమించి ముద్దు మురిపాలతో మురిసిన స్త్రీ మూర్తి కైకేయి. ఆమెకు స్వంతకుమారుడైన భారతుడి కన్నా శ్రీరామనుడంటే ప్రాణం. భర్త దశరథుడితో యుద్ధానికి వెళ్లి ఆయనను ఆపదలో రక్షించి, మెప్పు పొంది రెండు వరాలను స్వీకరించి, వెంటనే అవి ఆశతో కోరక సమయం వచ్చినపుడే, అడుగుతానని చెప్పిన మహాసాధ్వి ధీరవనిత కైకేయి. ఆమె వ్యక్తిత్వం అల్పమైనదిగా, చెప్పుడు మాటలకు లోగేలా ఉండకపోయినా కేవలం రామాయణ గాధకు మూల కారణంగా రావణ వధించగా శ్రీరాముడి శౌర్యపరాక్రమాలు ధర్మనిరతిని లోకానికి చాటేలా ఆమె రామపట్టాభిషేక వేళలో వరాలను గుర్తుచేసిన దాసి మంధరమాట విని, పట్టాభిషేకం ఆపి వేసింది. వరాలలో మొదటగా రాముడు అడవులకు వెళ్ళాలని, రెండవది తన కుమారుడైన భరతుడికి రాజ్యం అప్పగించాలని భర్త దశరథుడిని కోరింది. ఆ సమయంలో భరతుడు అయోధ్యలోలేదు. కౌసల్యకు దాస్యం చేయాల్సి వస్తుందనే భయం, కైకకు లేదు. ఈ ఘట్టంలో మంధర మాట నిమిత్తం మాత్రమే. విషయం విని దశరథుడు మరణించగా తిరిగి వచ్చిన భరతుడు రాముడి వనవాసం తనకు పట్టాభిషేకం జరగాలనే తల్లికోరికలను తెలుసుకుని ఆమెను నిందించి చివరకు చంపడానికి కూడా వెనుదీయడు. ఇది పాదుకా పట్టాభిషేకం రామాయణంలో భరతుడి సోదర ప్రేమకు ప్రతికగా పరిణమించడానికి కారణం కైకేయి అలాగే పుత్ర కామేష్టి యాగంలో అగ్నిదేవుడిచ్చిన పాయసం దశరథుడు ముగ్గురుభార్యలలో పెద్ద భార్య కౌసల్యకు మూడవ భార్య కైకేయికి చెరిసగం ఇవ్వగా రెండవ భార్య అయిన సుమిత్రకు వారిరువురు రెండు భాగాలుపంచడం సవతుల మధ్య ఉండే సఖ్యతను తెలియచేస్తే అందులో ఒకరు కైకేయి. అక్క చెల్లెళ్లలా మసలుకోనడం ఈ ముగ్గురు సవతులకే సాధ్యంలా, రామాయణం ఉంటుంది. ఇక రామలక్ష్మణ సీతల వనవాసకాలంలో జరిగిన వివిధ అంశాలు, గుహడి అమాయకభక్తి భరతుడు లక్ష్మణుల త్యాగ నిరతి, ఆంజనేయుడు, సుగ్రీవుల పరిచయ స్నేహాలు, తదుపరి సూర్పణఖ దురాగతంతో రామణుడిచే, సీతాపరహరణం, సముద్రసేతు నిర్మాణంతో లంకలోని రావణ సంహారం, ఉడుత సాయం, విభీషణుడి రామభక్తి ఈ సంఘటనలతో సీతాదేవి అగ్నిప్రవేశంతో ఆమె పాతివ్రత్య మహత్యం శ్రీరాముడు ఏకపత్నీ వ్రతుడిగా తండ్రి మాట జవదాటని పుత్రుడిగా కైకేయి కోరికను శిరసావహించి, అత్యంత కఠినతరమైన కష్టాల జీవితం చివరకు అయోధ్య చేరి, ధర్మదీక్షతో పరిపాలనను ప్రజల అభీష్టాలను గౌరవించే రాజాధిరాజుగా లవకుశల తండ్రిగా, రామాయణగాథ ఆదర్శవంతంగా ముగియడంలో కైకేయి పాత్ర ప్రాధాన్యత చెప్పతరంకానిది. అత్యంత ప్రేమకు పాత్రంగా రామాయణం ఉండి, ఏటేటా సీతారామ కల్యాణం ప్రజావళి ఆనందంగా జరుపుకోవడంలో ఎంతో పుణ్యం ఉంటుంది. కైక, కమనీయ కావ్యం ఆమె కోరినవరాలలోనే రామాయణం రచన ఇమిడి ఉంది. సవతికొడుకు రాముడి ఘనతను చాటిన మహిళగా కైక అత్యుత్తమమైన మహారాణి రామాయణ రారాణి.

-యం.వి. రమణకుమారి

ఆధ్యాత్మికం




# అర్జున్ తక్కువేం కాదు..

### ట్రెంట్ బౌల్ట్ వంటి బౌలర్

**న్యూఢిల్లీ:** ఈ ఐపిఎల్‌లో అందరూ ప్రత్యేకంగా ఫోకస్ పెడుతున్న ప్లేయర్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. చాలా కాలంగా ముంబై ఇండియన్స్ క్యాంప్‌లో ఉన్న అతను ఇటీవలే ఐపిఎల్ అరంగేట్రం చేశాడు. తొలిరెండు మ్యాచుల్లో ఫర్వాలేదనిపించిన అతను మూడో మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చాడు. అయినా అతన్ని తర్వాతి మ్యాచ్‌లో ఆడించడంపై కొందరు ట్రోలింగ్ చేస్తున్నారు. ఈ విమర్శలపై మాజీ దిగ్గజం, ప్రముఖ కామెంటేటర్ సైమన్ డౌల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్జున్ టెండూల్కర్ వంటి కుర్రాళ్లు ఒక్క చెత్త ప్రదర్శన చేశారని పక్కన పెట్టేయడం కరెక్ట్ కాదు. అతను చక్కగా బౌలింగ్ చేశాడు. ప్రస్తుతానికైతే అర్జున్ డెత్ బౌలర్ కాదు. ఈ విషయం రోహిత్‌కు కూడా తెలుసునని అనుకుంటున్నా. చివరి నాలుగైదు ఓవర్లలో అర్జున్ బౌలింగ్ చేయకపోవడమే మంచిది అని సూచించాడు. కానీ రోహిత్ ఈ విషయంలో బోల్డ్ నిర్ణయం తీసుకున్నాడని, అర్జున్ చేత డెత్ ఓవర్ వేయించాడని డౌల్ చెప్పాడు. ఈ ప్రయోగం బెడిసి కొట్టిందన్నాడు. ఈ క్రమంలోనే అర్జున్ బౌలింగ్‌ను కూడా మెచ్చుకున్న అతను అర్జున్ బౌలింగ్ చూస్తే ఒక విధంగా ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్ బౌలింగ్‌లా ఉందన్నాడు. వీళ్లిద్దరూ కూడా పవర్‌ప్లేలో రెండు ఓవర్లు వేసే బౌలర్లే కావడం గమనార్హం. అదే సమయంలో డెత్ ఓవర్లు వేసే అనుభవం కూడా అర్జున్‌కు లేదన్నాడు. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌లా పవర్‌ప్లేలో అద్భుతంగా బౌలింగ్ వేసే రకం అర్జున్ అని అనుకుంటున్నా. కొంచెం స్వింగ్ లభిస్తున్నా వీళ్లు రెండు, మూడు ఓవర్లు వెంట వెంటనే వేసేస్తారు. ఆ తర్వాత దాని గురించి మనం మర్చిపోతాం. అర్జున్ కూడా అంతే. ప్రస్తుతానికైతే డెత్ ఓవర్లు వేసే అనుభవం అతనికి ఏ మాత్రం లేదు అని డౌల్ అభిప్రాయపడ్డాడు.



## డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికవడంపై రహానే హర్షం

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఐపిఎల్‌లో అందర్నీ ఆశ్చర్యపరుస్తున్న ఆటగాడు ఎవరు? అంటే చటుక్కున గుర్తొచ్చే పేరు అంజిక్య రహానే. టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్‌గా పేరొందిన అతను ఈ ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున చెలరేగుతున్నాడు. ధనాధన్ బ్యాటింగ్‌తో బ్యాటింగ్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. అసలు రహానే ఇలా ఆడగలడా? అనుకున్న వారందరికీ దిమ్మతిరిగే షాకిచ్చాడు. కేవలం ఐపిఎల్‌లోనే కాదు. దేశవాళీల్లో కూడా రహానే మంచి ఫామ్ కనబరిచాడు. డొమెస్టిక్ సర్క్యూట్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాయంతో 634 పరుగులు చేశాడు. అతని సగటు కూడా 57.63గా ఉండటం గమనార్హం. దీనికతోడు ప్రస్తుతం ఐపిఎల్‌లో అతని ఫామ్ చూసిన సెలెక్టర్లు మరో ఆలోచన లేకుండా శ్రేయాస్ అయ్యర్ స్థానంలో రహానేను సెలెక్ట్ చేశారు. ధోనీ కెప్టెన్సీలో రహానే అద్భుతంగా ఆడుతున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో 52.25 సగటుతో 209 పరుగులు చేశాడు. వీటిలో 2 కీలకమైన హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా రహానే స్ట్రైక్‌రేట్ 199.04గా ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో రహానేకు చోటు దక్కింది. దీనిపై స్పందించిన రహానే సంతోషం వ్యక్తం చేశాడు. కొంతకాలంగా సరైన ఫామ్‌లో లేకపోవడంతో టీమిండియాలో కూడా అతను చోటు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తన పరిస్థితి గురించి పోస్ట్ పెట్టిన రహానే చాలా ఏళ్లపాటు స్పాట్‌లైట్‌లో ఉన్న అటగాడిగా నాపై ఉండే అంచనాలో ఎంత భారంగా ఉంటాయో తెలుసు. అయితే ఈ ఒత్తిడిని పట్టించుకోకుండా ఏం చెయ్యగలనో, వేటిని కంట్రోల్ చేయగలనో వాటిపై ఫోకస్ పెట్టడం నేర్చుకున్నా. తమ ఫీల్డ్‌లో రాణించాలని అనుకుంటున్న వాళ్లందరికీ నేను ఇచ్చే సలహా కూడా అదే అని చెప్పుకొచ్చాడు. కాబట్టి అందరూ తమతమ నైపుణ్యాలను బలంగా నమ్మాలని, అప్పుడే ఫలితాలుకూడా ఆశించినట్లే వస్తాయని చెప్పాడు. అయితే ఇలా అనుకున్న ఫలితం వచ్చే వరకు కష్టపడటం ఆపకూడదన్నాడు. ఆ ఫలితం వచ్చే వరకు అటువైపు మన ప్రయాణాన్ని ఆపకూడదు. మరింత మెరుగయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉండాలి అని రహానే పేర్కొన్నాడు. ఈ పోస్టు చూసిన వాళ్లంతా రహానేకు కంగ్రాట్స్ చెప్తున్నారు.

## ఓ చిన్నారి ప్రదర్శించిన ప్లకార్డ్

### సోషల్ మీడియాలో వైరల్!




**న్యూఢిల్లీ:** సోషల్ మీడియా అంటేనే క్రేజీ. ఎప్పుడు ఏదీ వైరల్ అవుతుందో చెప్పలేం. తాజాగా ఓ చిన్నారి మాత్రం ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో సరదాగా కామెంట్ల వర్షం కురిసింది. ఇంతకీ ఏంటా సంఘటన అంటారా? బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్‌సిబి, కెకెఆర్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ పోరులో విరాట్ నాయకత్వంలోని బెంగళూరు 21 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆ సంగతి పక్కన పెడితే ఓ చిన్నారి పట్టుకున్న ప్లకార్డు మాత్రం సోషల్ మీడియాలో నవ్వులు పూయించింది. ఆర్‌సిబి ఐపిఎల్ విజేతగా నిలిచేవరకు స్కూల్‌లో చేరేది లేదు అని ప్లకార్డు పట్టుకుని మ్యాచ్‌ను చూసేందుకు వచ్చింది. దీంతో మైదానంలో కెమెరాలు ఆమె వైపు తిరగడంతో ఒక్కసారిగా వైరల్‌గా మారింది. తొలి సీజన్2008లో ప్రారంభం కాగా ఇప్పటి వరకు జరిగిన 15 ఎడిషన్లలో ఒక్కసారి కూడానూ టైటిల్ విజేతగా నిలవలేకపోయింది. దీంతో నెటిజన్లు సరదా కామెంట్ల వర్షం కురిపించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్‌తో పాటు పంజాబ్ కింగ్స్ అభిమాని కలిసి చాయ్ బండి పెట్టుకోవాలి అన్నట్లుగా ఓ యూజర్ సరదా వీడియోను పోస్టు చేశాడు. డియర్ ఆర్‌సిబి, కనీసం ఈ చిన్నారి కోసమైనా ఐపిఎల్ టైటిల్‌ను గెలవండి అని మరొక యూజర్ కామెంట్ చేశాడు. బడికి డుమ్మా కొట్టడానికి ఇది భలే మంచి కారణం, నీ మంచి జీవితాన్ని నాశనం చేసుకోకు. ఇప్పటికి ఆ చిన్నారికి ఐపిఎల్ అంటే ఏంటో తెలియనుకుంటా, స్కూల్‌కు వెళ్లకుండా ఉండేందుకు సూపర్ అయిడియా అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## సిక్సర్ల దూబె శివమెత్తుతాడా?




**ముంబయి:** ఆరడుగుల ఆజానుబాహుడు. సినిమాల్లోకి వెళ్లాల్సిన కుర్రాడు క్రికెట్ వైపు వచ్చాడా అన్నట్లుగా ఉంటాడు. మొన్న కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి ఔరా అనిపించాడు. ఇప్పటికే అర్థమైందిగా అతడే చెన్నైసూపర్‌కింగ్స్ టాలెంటెడ్ బ్యాటర్ శివమ్ దూబె. ఇవాళ రాజస్థాన్‌తో చెన్నై మరో మ్యాచ్ ఆడనుంది. నేటి మ్యాచ్‌లోనూ శివమ్ దూబె శివమెత్తి ఆడతాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ముంబయిలోని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడు శివమ్. తల్లిదండ్రులు రాజేశ్ దూబె, మాధురి దూబె. శివమ్ దూబె 1993లో జన్మించాడు. డెయిరీ వ్యాపారం చేసే రాజేశ్ దూబె నష్టాలు రావడంతో జీన్స్ వాషింగ్ బిజినెస్ ప్రారంభించారు. కొంతకాలానికి కుమారుడి క్రికెట్ కెరీర్ కోసం ఆ వ్యాపారాన్ని ఇతరులకు లీజుకు ఇచ్చేశాడు. నాలుగేళ్ల వయసులోనే దూబెను చంద్రకాంత్ పండిత్ క్రికెట్ అకాడమీలో చేర్పించాడు. క్రికెటర్‌గా మారాలని 13 యేళ్ల వయసులోనే భావించినప్పటికీ ఆర్థిక పరిస్థితులు, ఫిటెనెస్ కారణంగా దూబె వెనకడుగు వేశాడు. చిన్నప్పుడు బాగా లావుగా ఉండేవాడని అతడి కోచ్ చెప్పాడు.

ఫిట్‌నెస్ సమస్య నుంచి బయటపడి మరీ తన 19వ ఏట ముంబయి అండర్ 23 జట్టుకు ఎంపికయ్యాడు. ఆ సమయంలో బంధువులు రమేష్, రాజీవ్ మద్దతుగా నిలిచారు. ఐపిఎల్ తనకి అవకాశాలను చేరువ చేసింది. 2018లో ఆర్‌సిబి రూ.5 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. దీంతో అప్పటి వరకు ఉన్న ఆర్థిక కష్టాలు తీరిపోయాయి. తర్వాత సీజన్లలో పెద్దగా ప్రభావం చూపకపోయినా ఐపిఎల్ మెగా వేలంలో సిఎస్‌కె రూ.4 కోట్లకు దూబెను సొంతం చేసుకుంది. అంజుమ్‌ఖాన్‌తో శివమ్ దూబెకి వివాహమైంది. గతేడాది అంజుమ్ పండంటి బాబుకు జన్మనిచ్చారు. టీమిండియా ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రిటైర్‌మెంట్ ప్రకటించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి శివమ్ అడుగు పెట్టాడు. అతడు లిస్ట్ ఎ క్రికెట్‌లో 47 సిక్స్‌లు, 46 ఫోర్‌లు బాదాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 39 సిక్స్‌లు, 99 ఫోర్లు కొట్టాడు. దీంతో డొమెస్టిక్ క్రికెట్‌లో సిక్సర్ల దూబెగా పేరొందిన శివమ్ యువీ స్థానాన్ని రీప్లేస్ చేస్తాడని అంతా భావించారు. ఆల్‌రౌండర్ కావడంతో ఆ నమ్మకాలు బాగా పెరిగాయి. అయితే 2019లో అరంగేట్రం చేసిన దూబె కేవలం ఒక్క వన్డే ఆడి 9 పరుగులు చేశాడు. 13 అంతర్జాతీయ టి20లు ఆడి 105 పరుగులను మాత్రమే చేశాడు.

మళ్లీ మూడేళ్ల నుంచి అంతర్జాతీయ జట్టులోకి రాలేకపోయాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో శివమ్ ఇప్పటి వరకు 4 ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించాడు. ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ప్రాతినిథ్యం వహించగా ఇప్పుడు చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ఆడుగుతున్నాడు. ఐపిఎల్‌లో అతడు మంచి గణాంకాలనే నమోదు చేశాడు. భారీ సిక్సర్లు బాదే దూబె సిఎస్‌కె తరఫున తన అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదుచేశాడు. గతేడాది ఆర్‌సిబితో జరిగినమ్యాచ్‌లో ఏకంగా 8సిక్స్‌లు, 5ఫోర్లతో 46 బంతుల్లోనే 95 పరుగులు చేశాడు. తొలుత 30 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన దూబె తర్వాత 45 పరుగులను కేవలం 16బంతుల్లోనే రాబట్టాడంటే ఆ దూకుడుని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 42 మ్యాచుల్లో 872 పరుగులుసాధించాడు. ఇందులో అయిదు అర్థశతకాలు ఉన్నాయి. దూబె తన ఐపిఎల్ కెరీర్‌లో 53 సిక్స్‌లు, 54 ఫోర్లు బాదడం విశేషం.

## ఐర్లాండ్‌పై శ్రీలంక పరుగుల సునామీ



**కొలంబో:** ఐర్లాండ్‌తో సొంత గడ్డపై జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక బ్యాటింగ్ సునామీ సృష్టించింది. గాలేలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులకు ఆలౌట్ అయింది. అందుకు బదులుగా శ్రీలంక విశ్వరూపం ప్రదర్శించింది. తన తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్లకు 704 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. లంకేయులు కేవలం 151 ఓవర్లలోనే ఈ స్కోరు కొట్టారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఇద్దరు డబుల్ సెంచరీ బాదగా, మరో ఇద్దరు సెంచరీలు నమోదు చేశారు. ఓపెనర్ నిషాన్ మధుష్క 205, వన్ డౌన్ బ్యాట్స్ మన్ కుశాల్ మెండిస్ 245 పరుగులు చేశారు. మరో ఓపెనర్, కెప్టెన్ దిముత్ కరుణరత్నే 115 పరుగులు చేయగా, సీనియర్ ఆల్ రౌండర్ ఏంజెలో మాథ్యూస్ 100 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. పెద్దగా టెస్టు మ్యాచ్ అనుభవంలేని ఐర్లాండ్ ఆటగాళ్లు ఓ వైపు లంక ఆటగాళ్ల విజృంభణ, మరోవైపు విపరీతమైన వేడిమి వాతావరణంలో ఉక్కిరిబిక్కిరయ్యారు. పసలేని ఐర్లాండ్ బౌలింగ్‌ను లంక బ్యాటర్లు ఓ ఆట ఆడుకున్నారు. ముఖ్యంగా కుశాల్ మెండిస్ ఒక్కడే 18 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. నిషాన్ మధుష్క 22 ఫోర్లు, 1 సిక్స్, కరుణరత్నే 15 ఫోర్లు, ఏంజెలో మాథ్యూస్ 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో హడలెత్తించారు. కాగా, ఓ టెస్టులో టాప్ 4 బ్యాట్స్‌మెన్ సెంచరీలు బాదడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. 2007లో ఈ రికార్డును టీమిండియా నమోదు చేసింది. బంగ్లాదేశ్‌తో ఆడుతూ దినేశ్ కార్తీక్, వసీమ్ జాఫర్, రాహుల్ ద్రావిడ్, సచిన్ టెండూల్కర్ సెంచరీలు సాధించారు. ఆ తర్వాత 2019లో ఇదే ఘనతను పాకిస్థాన్ సాధించింది. శ్రీలంకపై ఆడుతూ పాక్ బ్యాటర్లు షాన్ మసూద్, అబిద్ అలీ, అజహర్ అలీ, బాబర్ అజాబ్ సెంచరీలు నమోదు చేశారు. ఇప్పుడు ఈ జాబితాలో శ్రీలంక కూడా చేరింది. ఇక, 212 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఐర్లాండ్ 38 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఆ జట్టు ఇంకా 174 పరుగులు వెనుకబడి ఉంది. చేతిలో 8 వికెట్లున్నాయి. రేపు ఆటకు చివరి రోజు కాగా, లంక స్పిన్నర్లను తట్టుకుని ఐర్లాండ్ బ్యాటర్లు నిలిచేది సందేహమే. కాగా, ఈ రెండు టెస్టుల సిరీస్‌లో తొలి టెస్టును శ్రీలంక నెగ్గింది.

## మూడు కంపెనీలకు వినోద్ అదానీ రాజీనామా!



**వాషింగ్టన్, ఏప్రిల్ 27:** హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత అదానీ ఎవ్వరూ ఊహించని నిర్ణయాలు తీసుకుంటున్నారు. వేగంగా వ్యాపార విస్తరణ డీల్స్ చేసుకుంటూ పోయిన అదానీ దూకుడు తగ్గించారు. కొన్ని పవర్ డీల్స్ బిడ్డింగ్ నుంచి తప్పుకున్నారు. అలాగే తనను నమ్మిన ఇన్వెస్టర్లలో భయాలను తొలగించేందుకు అనేక కోట్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించడం ప్రారంభించారు. అదానీ గ్రూప్ కంపెనీలకు ఉన్న రెండు బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పును ఇప్పటికే చెల్లించారు. అలాగే విదేశీ పెట్టుబడులను భారీగా సమకూర్చుకున్నారు. ఇన్వెస్టర్లకు ఎలాంటి ధోకా లేదని హామీనిస్తున్నారు. ఈ తరుణంలో ఆయన సోదరుడు వినోద్ అదానీ కీలక పాత్ర ఉందని, దాని వల్లే అవినీతి జరిగిందంటూ అనేక ఆరోపణలు వచ్చాయి. ఆఫ్ షోర్ సూట్ కేస్ కంపెనీలను వినియోగించి డబ్బు రీరూట్ చేశారంటూ అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయన ఆస్ట్రేలియా బొగ్గు గనుల కంపెనీలైన కార్మైఖేల్ రైల్ అండ్ పోర్ట్ సింగపూర్, కార్మైఖేల్ రైల్ సింగపూర్, అబాట్ పాయింట్ టెర్మినల్‌కు రాజీనామా చేశారు. అయితే సింగపూర్‌కు చెందిన అబాట్ పాయింట్ పోర్ట్ హోల్డింగ్స్ బోర్డులో కొనసాగుతున్నారు. గౌతమ్ అదానీ తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే క్రమంలోనే వినోద్ అదానీని పక్కకు తప్పించారని చాలామంది భావిస్తున్నారు. అదానీ గ్రూప్‌ను పర్యవేక్షించడంలో రెగ్యులేటర్ల వైఫల్యంపై విచారణకు కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించిన కొద్ది రోజుల ముందు రాజీనామాలు జరగడం అనేక అనుమానాలను కలిగిస్తోంది. అయితే వినోద్ అదానీ అకస్మాత్తుగా ఎందుకు రాజీనామా చేశారనే విషయంపై అదానీ గ్రూప్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

## పన్ను చెల్లింపుదారులకు సుప్రీంలో ఊరట..




**ముంబై, ఏప్రిల్ 27:** ఆదాయపు పన్ను అధికారులు సాధారణంగా పన్ను ఎగవేతలను అడ్డుకునేందుకు వారికి ఉన్న కొన్ని సమాచారాలతో రైడ్ చేస్తుంటారు. దీనిలో టాక్స్ పేయర్‌కు చెందిన ప్రాంతాలను రైడ్ చేసినప్పుడు ఏవైనా టాక్స్ చెల్లించని ఆదాయాలను గుర్తిస్తే జరిమానా విధిస్తుంటారు అధికారులు. అయితే కొన్ని సార్లు అధికారుల అత్యుత్సాహం, దూకుడు చర్యల వల్ల కొంత మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో అధికారులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 153ఎ కింద సోదాలు నిర్వహించినప్పుడు నిర్దిష్టమైన సాక్ష్యాలు లభ్యం కానప్పుడు వ్యక్తులు చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని పెంచడం కుదరదని సుప్రీం కోర్టు తాజాగా వెల్లడించింది. ఒకవేళ పన్ను అధికారులు తర్వాత సాక్ష్యాలను గుర్తించినట్లయితే కేసును తిరిగి తెరవవచ్చని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఒక విధంగా ఇది పన్ను చెల్లింపుదారులకు గొప్ప ఊరటని చెప్పుకోవచ్చు. అధికారుల నుంచి అనవసరమైన వేధింపులు వంటివి దీని వల్ల తగ్గుతాయని చాలా మంది భావిస్తున్నారు. అలాగే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్-153ఎ ప్రకారం, అసెస్‌మెంట్ పూర్తయిన కేసులను ఆదాయ పన్ను విభాగం తిరిగి తెరవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రైడ్ చేసినప్పుడు ఏవైనా కచ్చితమైన, బలమైన సాక్ష్యాలు లభించినప్పుడు మాత్రమే రీ-అసెస్‌మెంట్ కోసం పన్ను చెల్లింపుదారునికి ఆదేశాలు ఇవ్వవచ్చని కోర్టు వెల్లడించింది. ఇదే సమయంలో అత్యున్నత ధర్మాసనం గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. అయితే ఆదాయపు పన్ను చట్టంలోని 147, 148 సెక్షన్ల ప్రకారం పన్ను ఎగవేసినట్లు గుర్తిస్తే కేసులను తిరిగి తెరవవచ్చు.

## రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై హిందుజా గ్రూప్ బిడ్!

**ముంబై, ఏప్రిల్ 27:** అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ ఆస్తులపై రెండో రౌండ్ వేలంలో హిందుజా గ్రూప్ సంస్థ అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. కంపెనీని స్వాధీనం చేసుకునేందుకు జరిగిన వేలంలో హిందుజా గ్రూప్ రూ.9,650 కోట్లను ఆఫర్ చేసింది. ఇప్పటికీ రూ.13వేల కోట్ల లిక్విడేషన్ విలువ కంటే ఇది చాలా తక్కువ. గతేడాది డిసెంబర్‌లో జరిగిన తొలి రౌండ్ వేలంలో రూ.8,640 కోట్లతో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అధిక బిడ్ వేసిన విషయం విదితమే. అయితే రెండో రౌండ్ వేలంలో టొరెంట్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఒక్‌ట్రీ సంస్థలు పాల్గొనలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై హిందుజా గ్రూప్ ఇంకా స్పందించాల్సి ఉంది. కమిటీ ఆఫ్ క్రెడిటర్స్(సిఒసి) మొదటి రౌండ్‌కు కనీస బిడ్ మొత్తాన్ని రూ.9,500 కోట్లు, రెండో రౌండ్‌కు రూ.10వేల కోట్లు, తదుపరి రౌండ్‌లకు అదనంగా రూ.250 కోట్లు కేటాయించింది. అన్ని బిడ్‌లకు కనీసం రూ.8వేల కోట్ల ముందస్తు నగదు చెల్లింపు ఉండాలని కూడా సిఒసి షరతు విధించింది. రిలయన్స్ కేపిటల్ ఆస్తుల విక్రయం ద్వారా గరిష్ట మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆర్థిక సంస్థలు పొడిగించిన గడువు మేరకు సుప్రీంకోర్టు అనుమతి తర్వాత రెండో రౌండ్ వేలం జరిగింది.

## హెచ్‌యుఎల్ నికర లాభం రూ.2,601 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** ప్రముఖ ఎఫ్ఎంసిజి దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసిక ఫలితాలను గురువారం విడుదల చేసింది. మార్చితో ముగిసినత్రైమాసికంలో రూ.2,601 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.2,307 కోట్లుగా ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే నికర లాభంలో 12.74 శాతం వృద్ధి చెందినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం 10.83శాతంవృద్ధి చెందింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.13,468 కోట్ల ఆదాయం ప్రకటించగా, ఈ యేడాదిలో అమ్మకాల ద్వారా కంపెనీకి రూ.14,926 కోట్లు వచ్చిందని కంపెనీ తెలిపింది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. మొత్తం ఖర్చులు కూడా రూ.10,782 కోట్ల నుంచి రూ.11,961 కోట్లకు పెరిగినట్లు కంపెనీ పేర్కొంది. ఇక మొత్తం ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 15.49 శాతం వృద్ధితో రూ.59,443 కోట్లకు చేరిందని హెచ్‌యుఎల్ తెలిపింది.




## ఎయిరిండియాలో వెయ్యికిపైగా పైలట్ల నియామకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా భారీగా పైలట్లను నియమించుకోనుంది. కెప్టెన్లు, ట్రైనర్లు కలుపుకొని మొత్తం వెయ్యి మందికిపైగా పైలట్లను నియమించుకోనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువరించింది. ఎయిరిండియా తన విమానాల సంఖ్యను, నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించాలన్న నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. అప్పుల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను టాటా గ్రూప్ గతేడాది కొనుగోలు చేసిన విషయం విదితమే. సంస్థను లాభాల్లోకి తీసుకురావడంతో పాటు నెట్‌వర్క్‌ను విస్తరించాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇటీవల పెద్ద సంఖ్యలో విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టింది. ఎయిర్‌బస్ నుంచి 250, బోయింగ్ నుంచి 220 విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. మరికొన్నేళ్లలో ఈ విమానాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పైలట్ల నియామకానికి ఎయిరిండియా సిద్ధమైంది. భవిష్యత్తులో 500 విమానాలు అందుబాటులోకి రానున్నాయని, ఎ320, బి 777, బి787, బి737 విమానాల కోసం కెప్టెన్లు, ఫస్ట్ ఆఫీసర్లు నియమించుకోనున్నామని ఎయిరిండియా తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు పైలట్లకు సంబంధించి వేతన విధానాన్ని, సర్వీసు కండీషన్లను మారుస్తూ ఇటీవల ఎయిరిండియా తీసుకున్న నిర్ణయంపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వస్తోంది. పైలట్లతో పాటు కేబిన్ సిబ్బందికి సంబంధించి వేతన విధానంలో ఏప్రిల్ 17న ఎయిరిండియా మార్పులు చేసింది. ఈ నిర్ణయాన్ని ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (ఐసిపిఎ), ఇండియన్ పైలట్స్ గిల్డ్ (ఐపిజి) సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లోనే ముగిసాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు, ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలు కొనుగోళ్ల సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. ఉదయం మార్కెట్లు మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, బజాజ్ జంట షేర్లు, ఐటిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 348.80 పాయింట్లు పెరిగి 60,649.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 101.45 పాయింట్ల మేర పెరిగి 17,915 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. రేమండ్‌కు చెందిన కన్జ్యూమర్ కేర్ వ్యాపారాన్ని గోద్రెజ్ కన్జ్యూమర్ కొను గోలు చేసింది. రూ.2,825 కోట్లకు ఈ డీల్ కుదిరింది. పార్క్ అవెన్యూ, కామసూత్ర పేరిట డియోడ్రెంట్లను, సెక్స్యువల్ వెల్‌నెస్ ఉత్పత్తులను దేశీయంగా విక్రయిస్తోంది.



# వాణిజ్యం

## అభివృద్ధికి మాకు సమయం కావాలి: టాటాసన్స్ చైర్మన్

**ముంబై, ఏప్రిల్ 27:** భారతదేశ విమానయాన చరిత్రలో ఎయిరిండియా పాత్ర చాలా కీలకమైనది. మొదటగా దీనిని టాటాలు ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత భారత ప్రభుత్వం చేతికి వచ్చింది. వరుస నష్టాలతో దానిని నడపలేమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడంతో రతన్ టాటా తన మహారాజను తిరిగి కొనుగోలు చేశారు. టాటాల చేతికి ఎయిరిండియా పగ్గాలు వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. కస్టమర్లు మెచ్చే ప్రపంచ స్థాయి సేవలను అందించేందుకు టాటా గ్రూప్ కార్యాచరణ చేపట్టింది. దీనికి తోడు వందల సంఖ్యలో కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్



చంద్రశేఖరన్ ఎయిరిండియాపై మాట్లాడుతూ, ప్రపంచాన్ని తలపించే ఉత్పత్తిని అభివృద్ధి చేయడానికి మాకు సమయం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం కంపెనీలో మానవ వనరుల పరివర్తన, సాంకేతిక పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయని చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇంజినీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఫ్లీట్ మార్పులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్‌లైన్‌లో పని చేయాలనుకుంటున్న వారు లేదా తమ విమాన ప్రయాణ అనుభవాన్ని పంచుకోవాలనుకునే వ్యక్తుల నుంచి ఇ-మెయిల్, వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు వస్తున్నాయని ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో వెల్లడించారు. ఒక బిలియన్ ప్రజలు ఎయిరిండియా విజయవంతం కావాలని కోరుకుంటున్నారని కూడా చంద్రశేఖరన్ వెల్లడించారు. ప్రపంచంలోని ఏ గమ్యస్థానానికి అయినా విమానాలను నడపగల సామర్థ్యం ఎయిరిండియాకు ఉందని అన్నారు. అయితే ప్రస్తుతం సంస్థ మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు, లాంజ్‌ల కొరతను చూస్తోందని, దీని పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ కొంత సమయం పడుతోందని ఆయన వెల్లడించారు. త్వరలోనే ప్రజలు కోరుకుంటున్న కొత్త ఎయిరిండియా ఆవిష్కృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.